


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1


చితక్కొట్టిన కోహ్లీ, పడిక్కల్ -గుజరాత్‌కు తప్పని ఓటమి




సంపుటి : 14 సంచిక : 117 తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 27-04-2026 పేజీలు :12 వెల :03/-


## అంతర్జాతీయ టెక్ మ్యాప్‌లో విశాఖకు చోటు

అమరావతి, ఏప్రిల్ 26: విశాఖపట్నంలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు కానుంది. ఈ నేపథ్యంలో ఈ తూర్పు కోస్తా తీర నగరానికి విశ్వఖ్యాతి లభించినట్లు అయింది. అంతర్జాతీయ టెక్ మ్యాప్‌లో విశాఖపట్నం చోటు సంపాదించింది. విశాఖలో ఏర్పాటు కానున్న గూగుల్ ఏఐ డేటా సెంటర్ శంకుస్థాపనకు ముహూర్తం ఖరారైంది. ఏప్రిల్ 28వ తేదీన ఈ డేటా సెంటర్‌కు సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేయనున్నారు. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో ఒక గిగా వాట్ సామర్థ్యంతో ఈ గూగుల్ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నారు.విశాఖలో వివిధ సంస్థలు ఏర్పాటు చేసేందుకు ప్రపంచంలోని పలు దేశాలకు చెందిన టెక్ సంస్థలు ఆసక్తి చూపిస్తున్నాయి. గతేడాది నవంబర్‌లో విశాఖ వేదికగా జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సు ద్వారా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వెల్లువెత్తిన విషయం విదితమే. అలాగే ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యువతకు



రాష్ట్రంలోనే ఉద్యోగాలు కల్పించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం ఉంది. అందుకోసం ఆ దిశగా అడుగులు వేస్తోంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పలు పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం వ్యూహాత్మకంగా చర్యలు చేపడుతోంది.

## పెట్రోల్, డీజిల్ సరఫరా పెంచాలి: సీఎం ఆదేశం



రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ సరఫరా సోమవారం లోపు పెంచాలని ఉన్నతాధి కారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ప్రజలు ఇబ్బంది పడకుండా వెంటనే చర్యలు చేపట్టాలని వారికి స్పష్టం చేశారు. సాధారణ పరిస్థితులు రావాలని ఉన్నతాధి కారులకు సీఎం చంద్రబాబు సూచించారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత తీవ్రంగా ఉందని, జిల్లాలో భారీ సంఖ్యలో పెట్రోల్ బంకులు మూత పడ్డాయంటూ వార్తా కథనాలు వెలువడ్డాయి.

## పలాసలో వైసీపీకి షాక్ -టీడీపీలోకి 300 కుటుంబాలు

శ్రీకాకుళం, ఏప్రిల్ 26: శ్రీకాకుళం జిల్లాలోని పలాస నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. వైసీపీ చెందిన 300 కుటంబాలు టీడీపీలో చేరాయి. మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ నియోజకవర్గంలో ఇటీవల కాలంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. తాజాగా, అప్పలరాజు సొంత గ్రామం నుంచే భారీగా వలసలు ప్రారంభమవ్వడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మాజీ మంత్రి అప్పలరాజు అనుసరిస్తున్న తీరుపై పలాస వైసీపీ క్యాడర్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. సమన్వయం చేసుకోవడంలో ఆయన విఫలమయ్యారని, ఆయన వైఖరితో విసిగిపోయి పార్టీని వీడుతున్నామని కార్యకర్తలు పేర్కొంటున్నారు.అప్పలరాజు సొంత గ్రామానికి చెందిన సుమారు 300 కుటుంబాలు ఒకేసారి వైసీపీకి గుడ్-బై చెప్పి తెలుగుదేశం పార్టీలో చేరాయి. టీడీపీలో చేరిన కార్యకర్తలకు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష సాదర స్వాగతం పలికారు.



## ప్రభుత్వ బడిలో చేర్పించండి

– ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అందుతున్న విద్యను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఉపాధ్యాయులు వినూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అందుతున్న విద్యను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఉపాధ్యాయులు వినూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టారు. 'బడి బాట' కార్యక్రమంలో భాగంగా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరుతున్నారు.



## ఈతకు వేళైంది

వేసవి కాలం వచ్చిందంటే పిల్లలు సరదాగా నీటి కుంటలు, కాలువలు, బావులకు ఈతకు వెళ్తుంటారు. గురువారం బడులకు సెలవులు ప్రకటించడంతో ఇంటి దగ్గర పుస్తకాల సంచులు పారవేసి గోనెగండ్ల గంజహళ్లి రోడ్డులోని ఎల్లెల్సీకాలువకు ఈతకు వెళ్తున్నారు. మనకు సమయం బాగున్నంతవరకు అంతా బాగానే ఉంటుంది. సమయం మనది కానప్పుడే చెడు జరుగుతుంది. గాజులదిన్నెప్రాజెక్టు గుంతలు, బావులు, కుంటలు, చెరువుల్లో ఈత కు వెళ్లే ముందు పిల్లల పట్ల వారి తల్లిదండ్రులు ఒకటికి రెండుసార్లు ఆలోచించాల్సిన అవసరం ఉంది.



## బొబ్బిలికి సిరిమానోత్సవ శోభ

బొబ్బిలి పట్టణ పరిధిలోని గొల్లపల్లి దాడిత ల్లి-పాతబొబ్బిలి సరేపోలమ్మ జంట సిరిమా నోత్సవాల సందడి ఆదివారం ప్రారంభమైంది. ఘనంగా దేశమ్మతల్లి ఉత్సవాలు. బొబ్బిలి పట్టణ పరిధిలోని గొల్లపల్లి దాడితల్లి-పాతబొబ్బిలి సరేపోలమ్మ జంట సిరిమా నోత్సవాల సందడి ఆదివారం ప్రారంభమైంది. తొలిరోజు దేశమ్మతల్లి ఉత్సవాలను నిర్వహించారు. పాతబొబ్బిలి దేశమ్మ, సరేపోలమ్మ ఆల యాలతో పాటు గొల్లపల్లి దాడితల్లి, ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోగల ఆలయాలు రోజంతా భక్తులతో కిటకిట లాడాయి. ఇందిరమ్మ కాలనీలో దేశమ్మతల్లి వారోత్సవా లను ఘనంగా నిర్వహించారు.



## అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌పై కాల్పులు

**- స్పందించిన ప్రధాని మోదీ**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌పై హోటల్‌లో జరిగిన కాల్పుల ఘటనపై దేశ ప్రధాని మోదీ స్పందించారు. హోటల్‌లో జరిగిన కాల్పుల ఘటనపై మోదీ స్పందించారు. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదన్నారు. హింసను ప్రతి ఒక్కరు నిస్సందేహంగా ఖండించాలన్నారు. ఈ ఘటనలో ట్రంప్, మెలానియా, జేడీ వాన్స్ క్షేమంగా ఉండటంతో ఊరట చెందామన్నారు. ట్రంప్‌పై హత్యాయత్నం కలకలం రేపింది.వాషింగ్టన్ హిల్టన్ హోటల్‌లో నిర్వహించిన వైట్ హౌస్ కరస్పాండెంట్స్ డిన్నర్‌లో దుండగుడు కాల్పులు జరిపాడు.


## ఇరాన్‌తో చర్చల్లేవు –ట్రంప్ నిర్ణయం

అమెరికా, ఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించి శాంతిని నెలకొల్పడానికి పాకిస్తాన్ వేదికగా జరుగుతున్న రెండో విడత ప్రయత్నాలు కూడా విఫలమయ్యాయి. ఇస్లామాబాద్ లో రెండు దేశాల ప్రతినిధులను ఒకే తాటిపైకి తీసుకురావాలని పాకిస్తాన్ ప్రధానమంత్రి షాబాజ్ షరీఫ్ చేసిన ప్రయత్నాలు ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. అమెరికా, ఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించి శాంతిని నెలకొల్పడానికి పాకిస్తాన్ వేదికగా జరుగుతున్న రెండో విడత ప్రయత్నాలు కూడా విఫలమయ్యాయి.



## 'వాడుకోవడం చంపేయడం' జగన్ నైజం -మండిపల్లి ఫైర్

'యూజ్ అండ్ కిల్'.. ఇదే వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్ పొలిటికల్ పిక్చర్ అని ఏపీ రవాణశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మండిపడ్డారు. అధికారం కోల్పోయి రెండేళ్లు గడుస్తున్నా జగన్ పార్టీ పద్ధతి మార్చుకోలేదని విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు కమాండ్ కంట్రోల్ నడుపుతూ రాష్ట్రంలో అరాచకాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. 'యూజ్ అండ్ కిల్'. జగన్ పొలిటికల్ పిక్చర్ అని ఏపీ రవాణశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మండిపడ్డారు.కడపలో ఇటీవల జరిగిన పెద్ద దస్తగిరి హత్య వెనుక జగన్ ఉన్నారని, ఆయన కనుసన్నల్లోనే ఈ ఘాతుకం జరిగిందని మండిపల్లి సంచలన ఆరోపణలు చేశారు.



## జగన్ ఉద్యోగుల పాలిట రాక్షసుడు –అశోక్ బాబు

ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించినందుకు జగన్ ప్రభుత్వం హయాంలోనే వెంకట్రామిరెడ్డి సస్పెండ్ అయ్యారని ఏపీ టీడీపీ ప్రధాన కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. చంద్రబాబు తప్పు చేశారంటూ జగన్ రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.



## నాదెండ్ల భాస్కరరావు మృతి -పవన్ సంతాపం

ఉమ్మడి రాష్ట్ర మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావు మృతి పట్ల ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న భాస్కర్ రావు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ హైదరాబాద్‌లో మృతి చెందారు.



## కాంగ్రెస్ కబ్జాలకు హైడ్రా రక్షణ

పేదల సొంతిటి కలలను రాత్రికి రాత్రికి కూల్చివేసిన హైడ్రా బుల్డోజర్లు, కాంగ్రెస్ నేతల అక్రమ నిర్మాణాలకు కాపలా కాస్తున్నాయి. బ్యాంకు లోన్లతో సామాన్యులు కట్టుకున్న ఇండ్లను నేలమట్టం చేయడంలో చూసి అత్యుత్సాహం, అధికార పార్టీ నేతల కబ్జాలను అడ్డుకోవడానికి వెనుకడుగు వేస్తోంది. బోడుప్పల్ ప్రాంతంలో కాంగ్రెస్ నేత తోటకూర జంగయ్య యాదవ్, ఆయన అనుచరులతో చేస్తున్న భూ దౌర్జన్యాలపై వికాస్ నగర్ కాలనీ బాధితులు వెల్లడించారు.



# దొర్నిపాడు తిరుణాల ప్రదేశాలను పరిశీలించిన సీఐ వెంకటరమణ



దొర్నిపాడు ఏప్రిల్ 26 పల్లె వెలుగు న్యూస్

మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలో 13 సంవత్సరాల తర్వాత జరిగే గణాధి చౌడేశ్వరి దేవి, అంకాలమ్మ ,గంగాభవాని దేవిల,తిరుణాల ఉత్సవాలకు సంబంధించినప్రదేశాలను ఎస్సై శ్రీకాంత్ సీఐ కి చూపిస్తూ వివరించారు ,సీఐ వెంకటరమణ ఆదివారం ప్రదేశాలను పరిశీలిస్తూ తిరునాళ్లకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలవకుండా అడ్డమున్నవాటిని తొలగించాలని ఎస్సై శ్రీకాంత్ కు సూచించారు, గ్రామంలోని ప్రతి వీధి వీధిని తిరుగుతూ పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మే 5, 6, 7 తేదీల్లో జరిగే అమ్మవార్ల జ్యోతి , గండా దీప ఉత్సవ కార్యక్రమాలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు, తిరుణాల సందర్భంగా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు, ఘర్షణలు అల్లర్లకు పాల్పడిన చేసిన ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు అలాంటి వారిపై కేసు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు పోలీస్ శాఖకు సహకరించి ప్రశాంతంగా కార్యక్రమాలు జరుపుకోవాలని కోరారు.

# బూత్ స్థాయిలో 'మన్ కీ బాత్' వీక్షించిన బీజేపీ శ్రేణులు





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని ఆదివారం కర్నూలు జిల్లా కల్లూరు అర్బన్-2 పరిధిలోని 194వ బూత్ నందు ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ కల్లూరు అర్బన్-2 ప్రధాన కార్యదర్శి ఉలిందకొండ రవి ఆధ్వర్యంలో బూత్ సభ్యులందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఉలిందకొండ రవి మాట్లాడుతూ, ప్రధాని మోదీ తన ప్రసంగం ద్వారా దేశంలో జరుగుతున్న సామాజిక మార్పులను, స్థానిక ప్రతిభను ప్రోత్సహిస్తున్న తీరు అభినందనీయమని కొనియాడారు. సామాన్యుల విజయగాథలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో 'మన్ కీ బాత్' కీలక పాత్ర పోషిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ సభ్యులు, స్థానిక బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆకలితో అలమటిస్తున్న టాప్-10 దేశాల్లో పాకిస్థాన్



దాయాది పాకిస్థాన్ తీవ్ర ఆహార సంక్షోభంలో కూరుకుపోయింది. ప్రపంచంలో అత్యంత తీవ్రమైన ఆహార కొరతను ఎదుర్కొంటున్న దేశాల జాబితాలో టాప్-10లో పాకిస్థాన్ కూడా ఉందని ఐక్యరాజ్యసమితి మద్దతుతో విడుదలైన ఓ నివేదిక స్పష్టంచేసింది. దాయాది పాకిస్థాన్ తీవ్ర ఆహార సంక్షోభంలో కూరుకుపోయింది. ప్రపంచంలో అత్యంత తీవ్రమైన ఆహార కొరతను ఎదుర్కొంటున్న దేశాల జాబితాలో టాప్-10లో పాకిస్థాన్ కూడా ఉందని ఐక్యరాజ్యసమితి మద్దతుతో విడుదలైన ఓ నివేదిక స్పష్టంచేసింది. '2026 గ్లోబల్ రిపోర్ట్ ఆన్ ఫుడ్ క్రైసిస్' పేరుతో విడుదలైన ఈ నివేదిక ప్రకారం.. పాకిస్థాన్‌లో సుమారు 1.1 కోట్ల మంది ప్రజలు తీవ్రమైన ఆహార కొరతతో బాధపడుతున్నారు. పాకిస్థాన్‌లో ఈ దుస్థితికి తీవ్రమైన వాతావరణ పరిస్థితులే ప్రధాన కారణమని ఆ నివేదిక తెలిపింది. ముఖ్యంగా 2025లో సంభవించిన భారీ వర్షాలు, ఆకస్మిక వరదలవల్ల 60 లక్షల మందికిపైగా ప్రజలు ప్రభావితమయ్యారని, పంట పొలాలు, మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని నివేదిక పేర్కొన్నది.

# వైభవంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి 333వ ఆరాధన మహోత్సవం





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

నగరంలోని ఉద్యోగ నగర్ వాటర్ ట్యాంక్ సమీపంలో వెలసిన శ్రీశ్రీశ్రీ విశ్వేశ్వర సహిత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీశ్రీశ్రీ మధ్విరాజ్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 333వ ఆరాధన మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మణాచారి, వెంకటరమణాచారి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ముఖ్య అతిథిగా కమ్మరి పార్వతమ్మ.. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. పాల్గొన్న ప్రముఖులు ఈ వేడుకలో అఖిల భారత విశ్వకర్మ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మశ్రీ దేవపూజ ధనుంజయ ఆచారి పాల్గొని స్వామి వారి విశిష్టతను కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న ఇతర సభ్యులు: ఆలయ కమిటీ సభ్యులు విశ్వబ్రాహ్మణ సంఘీయులు భక్తులు మరియు బంధుమిత్రులు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ప్రతి ఏటా బ్రహ్మంగారి ఆరాధన మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని, స్వామి వారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

# జాతీయ స్థాయి ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే ఛాలెంజ్ శాంతిరామ్ విద్యార్థులు ఘన విజయం

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 26 (పల్లె వెలుగు ):



లెండిఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ: విజయనగరం వారి ఇంగ్లీష్ విభాగం ఆధ్వర్యంలో, ఏప్రిల్ 25, 25, 2026 తేదీలలో ఆన్‌లైన్ విధానంలో జరిగిన "ది ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే సెలబ్రేషన్స్ కమ్ ఛాలెంజ్ 2026" పోటీలలో శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల నుండి 25 మంది విద్యార్థులు చురుకుగా పాల్గొని ప్రశంసనీయమైన ఉనికిని చాటుకున్నారు.రెండు రోజుల కార్యక్రమంలో వివిధ సంస్థలకు చెందిన సుమారు 300 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇది విద్యార్థుల భాషా ప్రతిభ, సృజనాత్మకత మరియు భావప్రసార నైపుణ్యాలను ప్రదర్శించడానికి ఒక ఉజ్వల వేదికగా నిలిచింది.ఈ కార్యక్రమంలో 'మైక్ & మైండ్: ఎక్స్‌ప్రెస్ టు ఇంప్రెస్', 'స్నాప్ స్పీక్: ఫ్రమ్ మీమ్ టు మీనింగ్', 'బ్రెయిన్‌బజ్: వర్డ్స్ & గ్రామర్ క్విజ్' వంటి అనేక రకాల పోటీలు జరిగాయి.విద్యార్థుల భావప్రకటనా సామర్థ్యాలను, విమర్శనాత్మక ఆలోచనా విధానాన్ని మరియు ఆంగ్ల భాషను సమర్థవంతంగా ఉపయోగించడంలో వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఈ పోటీలను రూపొందించారు.వీరిలో, శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఫైనలిస్ట్ దశకు చేరుకుని, సంస్థకు కీర్తిని తెచ్చిపెట్టారు. ముఖ్యంగా, ఐఐఎంఎల్ మొదటి సంవత్సరం విద్యార్థిని సాదియా షేక్, మైక్ & మైండ్ పోటీలో తన అద్భుతమైన ప్రదర్శన మరియు ఆకట్టుకునే ఉచ్చారణ నైపుణ్యాలకు గాను, ఒక ఆకర్షణీయమైన నగదు బహుమతిని గెలుచుకుని ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది.దీంతో పాటు, ఐఐఐ ఈసిఈ విద్యార్థిని బి. సునంద రెడ్డి తన అసాధారణమైన భావప్రసార మరియు ప్రజెంటేషన్ సామర్థ్యాలను ప్రదర్శించి, టాప్ 3 ఫైనలిస్టులలో స్థానం సంపాదించింది. విద్యార్థిని ధరణి కూడా అద్భుతంగా రాణించి, తన సృజనాత్మకత మరియు శీఘ్ర ఆలోచనా విధానాన్ని ప్రదర్శిస్తూ, స్నాప్ స్పీక్ పోటీలో టాప్ 3 ఫైనలిస్టులలో స్థానం సంపాదించింది.ప్రిన్సిపాల్ డా. ఎం. వి. సుబ్రమణ్యం, విద్యార్థులను వారి అద్భుతమైన విజయాలకు అభినందించి, వారి అంకితభావం మరియు కృషిని ప్రశంసించారు. విద్యార్థులలో భావప్రసార నైపుణ్యాలను పెంపొందించడంలో మరియు వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచడంలో 'ది ఇంగ్లీష్ క్లబ్' గణనీయమైన పాత్ర పోషించిందని ఆయన నొక్కి చెప్పారు.కోఆర్డినేటర్ లావణ్య పరుచూరి మరియు ఇంగ్లీష్ విభాగాధిపతి ఎ. జి. వెంకటేశ్వర్లు కూడా విద్యార్థుల కృషిని, విజయాలను అభినందించారు. వారు పాల్గొన్నవారి చురుకైన భాగస్వామ్యాన్ని ప్రశంసించి, విద్యా మరియు సహ పాఠ్య కార్యకలాపాలలో రాణించడానికి నిరంతరం కృషి చేయాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమం ఆంగ్ల భాష యొక్క శక్తిని చాటి చెప్పడమే కాకుండా, విద్యార్థులను ఒక విస్తృత వేదికపై ఆత్మవిశ్వాసంతో సంభాషించడానికి, సృష్టించడానికి మరియు పోటీ పడటానికి ప్రేరేపించింది.

# ఆదోని జిల్లా చేయకపోతే రానున్న రోజుల్లో పాలక ప్రతి పక్షాలకు పతనం తప్పదు





162వ రోజుకు చేరిన ఆదోని జిల్లా సాధన రిలే నిరాహార దీక్ష.

ఆదోని (పల్లె వెలుగు):

ఆదోని జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష, ఆదివారం 162 వ రోజుకు చేరుకోవడం జరిగింది దీక్షలో సుభాష్ చంద్రబోస్, రామకృష్ణ, రామాంజనేయులు, మల్లయ్య, యంకోబ, కూర్చోవడం జరిగింది, ఆదోని జిల్లా సాధన యాక్షన్ కమిటీ నాయకులు పగడాల కోదండ, బండారి హనుమంతు, వైఫై నాగరాజు మాట్లాడుతూ పశ్చిమ ప్రాంత 5 నియోజకవర్గాలైన ఆదోని ఆలూరు పత్తికొండ ఎమ్మిగనూరు మంత్రాలయం ఈ ప్రాంత ప్రజల వలసలు నివారించాలని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రావాలన్నా చేతి వృత్తి గలవారికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కావాలన్నా ప్రభుత్వ పరిపాలన సౌలభ్యం అందుబాటులో ఉండాలన్న నూతన పరిశ్రమలు రావాలన్న విద్య వైద్యం అందుబాటులో ఉండాలన్న ఆదోని జిల్లా జేఏసీ చేపట్టిన సుదీర్ఘ మైన జిల్లా పోరాటంలో ప్రజలు మేధావులు రాజకీయ పార్టీలకతీతంగా ప్రజాసంఘాలు విద్యార్థి యువజన మహిళ కులమతాలకు అతీతంగా ఉద్యమ విజయవంతానికై కదులుదాం రండి మేము సైతం అంటూ ఒక్కరోజు ఉద్యమాల్లో పాల్గొందాం జిల్లాని సాధించుకుందాం అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులు ఎమ్మార్పీఎస్ పట్టణ ఇంచార్జ్ గుమ్మల బాలస్వామి, ఎమ్మార్పీఎస్ మాజీ పట్టణ అధ్యక్షులు మాదాసు జగన్, జై భీమ్ సాయిరాం, ఎం ఈ ఎఫ్ పట్టణ ఇంచార్జ్ ఎం ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ పట్టణ కో కన్వీనర్ జివిస్ దత్తు, తదితరులు పాల్గొన్నారు.

# 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'

**ఎండల తీవ్రత దృష్ట్యా సమయం మార్పు: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



జిల్లాలో సోమవారం నిర్వహించే 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' సమయ వేళల్లో మార్పు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఒక ప్రకటనలో తెలిపారు. సాధారణంగా ప్రారంభమయ్యే సమయం కంటే ముందుగానే, అంటే ఉదయం 9:30 గంటలకే ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది. ముఖ్య అంశాలు: కారణం: ప్రస్తుతం జిల్లాలో నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతలు, ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజల సౌకర్యార్థం ఈ నిర్ణయం తీసుకున్నారు. అమలు: జిల్లా కేంద్రంతో పాటు డివిజన్ మరియు మండల స్థాయిల్లో కూడా ఉదయం 9:30 గంటలకే వినతుల స్వీకరణ ప్రారంభమవుతుంది. అధికారులకు ఆదేశాలు: నిర్ణీత సమయానికి అందుబాటులో ఉండి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ప్రజలు ఈ సమయ మార్పును గమనించి, ఎండ తీవ్రత పెరగకముందే తమ సమస్యలపై వినతి పత్రాలను సమర్పించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# సెన్సస్ అవగాహన కోసం ఘనంగా 5కే రన్





**స్వీయ గణనకు ప్రజలు ముందుకు రావాలి.**

**ఏప్రిల్ 30లోపు స్వీయ గణన పూర్తి చేయాలి.**

**"సెన్సస్ ప్రతి పౌరుని బాధ్యత".**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

"సెన్సస్ ప్రతి పౌరుని బాధ్యత" అనే సందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా చేరవేయడమే సెన్సస్ 5కే రన్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి పేర్కొన్నారు. సెన్సస్ ఔట్‌రీచ్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం నంద్యాల పట్టణంలో టెక్కే మార్కెట్ యార్డ్ వద్ద 5 కిలోమీటర్ల రన్‌ను కలెక్టర్ ప్రారంభించారు. టెక్కే మార్కెట్ యార్డ్ నుండి గాంధీ చౌక్ వరకు సాగిన ఈ రన్‌లో జిల్లా అధికారులు, యువత, విద్యార్థులు, మహిళలు, వివిధ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సాహంగా పరుగులు తీశారు.(ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "సెన్సస్ ప్రతి పౌరుని బాధ్యత" అని స్వీయ గణనకు ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా చేరవేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. జనగణన ద్వారా దేశంలోని సామాజిక, ఆర్థిక పరిస్థితులపై సమగ్ర అవగాహన ఏర్పడి, సరైన ప్రభుత్వ విధానాల రూపకల్పనకు ఇది బలమైన పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా "జనగణన 2027" కార్యక్రమంలో భాగంగా చేపట్టిన స్వీయ గణన ప్రక్రియపై ప్రజలు అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ కోరారు. ఏప్రిల్ 16 నుండి ఏప్రిల్ 30 వరకు ప్రజలు తమ కుటుంబ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఇందుకు ౦ఎ.ఎవఅంబం.స్త్రశీజ.ఱఅ పోర్టల్‌ను వినియోగించి ఇంటి వివరాలు, భౌగోళిక స్థానం (జియో–లొకేషన్) నమోదు చేయాలని సూచించారు. ఈ ప్రక్రియలో ఎటువంటి పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని, కేవలం సరైన సమాచారం అందించడం ద్వారా నమోదు పూర్తవుతుందని వివరించారు. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసిన తర్వాత ఒక ప్రత్యేకమైన ఎస్ సి ఐ డి జెనరేట్ అవుతుందని, అనంతరం ఎన్యుమరేటర్ ఇంటికి వచ్చినప్పుడు ఆ ఐడిని చూపితే సరిపోతుందని తెలిపారు. నంద్యాల జిల్లాలో సుమారు 6 లక్షల కుటుంబాలు ఉన్నాయని, అందరూ గడువులోగా స్వీయ గణన పూర్తి చేసి ప్రభుత్వానికి సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలంటే ఖచ్చితమైన సమాచారాన్ని అందించడం అత్యంత అవసరమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొని ప్రజల్లో చైతన్యం కల్పించారు. మొత్తం కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించారు.

# గోస్పాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని దిబగుంట్ల గ్రామం నందు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహణ





**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

ఆపరేషన్ వజ్రపహార్ లో భాగంగా మాదకద్రవ్యాల నియంత్రణకు మరియు ప్రజల భద్రత, రక్షణ ధ్యేయంగా కార్డన్ సెర్చ్ నిర్వహణ. అనుమానాస్పద ప్రదేశాల తనిఖీలు, సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలకు జరిమాన.. నేరస్థుల కదలికలపై నిరంతరం నిఘా... చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవు..( గోస్పాడు సబ్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి .నంద్యాల జిల్లా వ్యాప్తంగా నేరాలను ముందస్తుగా అరికట్టి, ప్రజల్లో భద్రతా వాతావరణాన్ని బలపరచాలని,ప్రతి ప్రాంతంలో పోలీసుల సాన్నిధ్యం స్పష్టంగా కనిపించేలా మరియు మాదకద్రవ్యాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి ఎం జావళి ఐపీఎస్ సూచనలతో నేటి ఉదయం తెల్లవారుజామున గోస్పాడు సబ్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి తమ సిబ్బంది సహాయంతో దీబగుంట్ల గ్రామం నందు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు అనుమానాస్పద ప్రదేశాలు తనిఖీలు నిర్వహించడంతో పాటు రౌడీ షీటర్లు, నేర చరిత్ర గల వారి ఇళ్లలో సోదాలు నిర్వహించడం జరిగింది. అంతేకాక మాదకద్రవ్యాలు రవాణా మరియు విక్రయం, వినియోగించిన చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగింది. గ్రామస్తులతో సమావేశం నిర్వహించి సైబర్ భద్రత, రోడ్డు ప్రమాదాల,సి సి కెమెరాలు ఏర్పాటు, బాల్యవివాహాలు, కొత్త చట్టాలు మొదలగు వాటిపై అవగాహన కల్పించడంతోపాటు గ్రామాలలో ఏదైనా సమస్య ఉంటే ముందుగా పోలీసు వారి దృష్టికి తీసుకొని రావాలని చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొంటే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు లేదా వాహనాలను గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచబడతాయని భరోసా ఇచ్చారు.

# ఈ నెల 27న ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**వేసవి దృష్ట్యా సమయ మార్పు - ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**




జిల్లా వ్యాప్తంగా ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు ఈ నెల 27వ తేదీ (సోమవారం)న ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాలు మరియు మున్సిపల్ కార్యాలయాల్లో ఒకేసారి నిర్వహించబడుతుందన్నారు. వేసవి ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని కార్యక్రమాన్ని ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా సమర్పించడమే కాకుండా, ఎవవనెశీఘఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్లైన్‌లో కూడా నమోదు చేసుకునే సౌకర్యం కల్పించబడిందన్నారు. అర్జీల పరిష్కార స్థితిని అదే వెబ్‌సైట్‌లో లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు ముందుగా తమకు సంబంధించిన మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయాల్లో అధికారులకు వినతిపత్రాలు సమర్పించాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలనే జిల్లా స్థాయి వేదికకు తీసుకురావాలని సూచించారు. జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి సంబంధిత శాఖల అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నూతన మండల విద్యాధికారులను సన్మానించిన పార్ట్ టైమ్ ఇన్స్ట్రక్టర్లు





**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని మండలం ఇటీవల నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన మండల విద్యాధికారి 1 ఇంద్రవతిని గవర్నమెంట్ బాలికల ఉన్నత పాఠశాల నందు, మండల విద్యాధికారి 2 రంగన్న ను మండల విద్యాధికారి కార్యాలయం నందు ఆదోని మండల సమగ్రశిక్ష పార్ట్ టైమ్ ఇంస్ట్రక్టర్ ఫెడరేషన్ 588/2013 యూనియన్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలసి శాలువ, దండలతో ఇరువురిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి 2 రంగన్న మాట్లాడుతూ పిఆర్టీస్ కు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం రాష్ట్ర కమిటీ సభ్యులు యన్.కీర నాయకులు విజయమోహన్, సత్యనారాయణ, బాలు, వరప్రసాద్, శ్యామల, ఇందిర, సాజిదాసుష్మ, బసప్ప మండల విద్యాధికారులిరువురికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు





**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 26:**

బండి ఆత్మకూరులో ఆదివారం రాత్రి వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హిందూమతంలో ఆర్యవైశ్య సమాజం భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ. ఆర్యవైశ్యులు వాసవి మాతను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఆర్య వైశ్యులు వాసవి మాతను ప్రత్యేకంగా అలంకరించారు. ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన వాసవి మాత 102 జంటలతో కలిసి అహింసా మార్గంలో ఆత్మార్పణ చేసుకున్న స్మారక దినోత్సవం నిర్వహించారు. వాసవి మాత ఆత్మార్పణ, స్త్రీ ఆత్మగౌరవానికి అహింసకు ప్రతీకగా నిలుస్తుందని ఆర్యవైశ్యులు నమ్ముతారు. ఈ సందర్భంగా బండి ఆత్మకూరులో వాసవి మాత ప్రెస్ క్లబ్ అధ్యక్షురాలు గుండా లక్ష్మీదేవి ఆధ్వర్యంలో భీమిశెట్టి భార్గవి నిర్మలాదేవి గుండా సునీత ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అష్టోత్రవం, కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేసి వాసవి మాత పట్ల తమ భక్తీని చాటుకున్నారు.

## ప్యాపిలి మండలంలో కోడి పందేలపై పోలీసుల పంజా: ఐదుగురు అరెస్ట్



**పల్లె వెలుగు -ప్యాపీలి**

ప్యాపిలి మండలం పోతుదొడ్డి గ్రామ సమీపంలో సాగుతున్న కోడి పందేల స్థావరాలపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు భారీగా వాహనాలను, పందెం సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం ఎస్సై నాగార్జున విలేకరులకు తెలిపిన వివరాల ప్రకారం పోతుదొడ్డి గ్రామ పరిసరాల్లో కోడి పందేలు జరుగుతున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్సై తన సిబ్బందితో కలిసి పందెం స్థావరంపై ఆకస్మికంగా దాడి చేశారు. పోలీసులను చూడగానే పందెం రాయుళ్లు చెల్లాచెదురుగా పరుగులు తీశారు. ఈ దాడుల్లో పందేలు నిర్వహిస్తున్నట్లు నిర్ధారణ కావడంతో పోలీసులు ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో: పెనుగొండ రవికుమార్ (32) మునుగుల రామాంజనేయులు (38) నాగప్ప మఠాకుల రామకృష్ణ (30) మరొకరు ఉన్నారు. ఘటనా స్థలం నుండి పోలీసులు 08 మోటార్ బైక్‌లు 04 కోడి కత్తులు 03 పందెం కోళ్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల రాకను గమనించి సుమారు ఐదు గ్రామాలతో పాటు డోన్ పట్టణానికి చెందిన పలువురు నిందితులు అక్కడి నుండి తప్పించుకున్నారు. పోతుదొడ్డి, కలచట్ల, మెట్టుపల్లి, గోసనపల్లి, లక్ష్మిపల్లి గ్రామాలకు చెందిన సురేశ్, రవి, నాగరాజు, రాములతో పాటు డోన్ పట్టణానికి చెందిన యెరుకలి నాగరాజు పరారీలో ఉన్నట్లు ఎస్సై తెలిపారు. పరారీలో ఉన్న వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశామని, జూదక్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## కలసపాడులో ఎస్పీజీ చర్చిలో బిషప్ సంతోష్ ప్రసన్నరావుకు ఘన స్వాగతం



**కలసపాడు, ఏప్రిల్ 26 : (పల్లె వెలుగు)**

కలసపాడు మండలంలోని సగిలేరు నది ఒడ్డున ఉన్న ఎస్పీజీ పరిశుద్ధ పేతురు, పరిశుద్ధ పౌలు చర్చిని ఆదివారం కామనూరి సంతోష్ ప్రసన్నరావు గారు సందర్శించారు. ఈ సందర్భంగా డీనరీ చైర్మన్ బండి శామ్యూల్ ఆధ్వర్యంలో చర్చి కమిటీ సభ్యులు బిషప్‌కు ఘన స్వాగతం పలికారు. సిఎస్ఐ నంద్యాల డయాసిస్ తరపున బిషప్ సంతోష్, ఆయన సతీమణి బ్యూల సంతోష్, వైస్ ప్రెసిడెంట్ మేకల రాజేంద్ర గార్లు ఇటీవల పది రోజుల పాటు ఇంగ్లాండ్ దేశాన్ని పర్యటించి వచ్చారు. ఆధ్యాత్మిక యాత్రను విజయవంతంగా ముగించుకొని డయాసిస్ సెక్రటరీ బైళ్ళ ప్రభుదాస్ గారితో కలిసి కలసపాడు చర్చికి చేరుకున్నారు. ఈ సందర్భంగా దేవునికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం బిషప్ సంతోష్ మాట్లాడుతూ ఇంగ్లాండ్‌లోని చారిత్రక చర్చిల నిర్మాణాలు, వాటి విశిష్టత గురించి వివరించారు. అక్కడ నివసిస్తున్న తెలుగు వారి ఆతిథ్యం ఎంతో హృదయపూర్వకంగా ఉందని తెలిపారు. అలాగే "నంద్యాల డయాసిస్ ఆఫ్ హోలీల్యాండ్"గా ప్రసిద్ధి చెందిన కలసపాడు ఎస్పీజీ చర్చికి త్వరలోనే మరిన్ని సదుపాయాలు కల్పిస్తామని బిషప్ హామీ ఇచ్చారు. తదనంతరం చర్చి కమిటీ సభ్యులు బిషప్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగమల ఆశిష్ గాబ్రియేల్, అక్కిదాసరి జాన్సన్ విజయ్ కుమార్, బత్తుల కిషోర్ వినయదాస్, పెద్దిటీ సైమన్ సత్యబాబు, పల్లవోలు కమలాకర్, పబ్బతి ప్రసన్న కుమార్, కలసపాటి రత్నరాజు, బత్తుల దేవిడ్, నాగదాసరి రవి క్రీస్తుదారి, కారు జె ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలోని రౌడీ షీటర్లకు, నేర చరిత్ర కలిగిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించిన పోలీసు అధికారులు





**నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలి..**

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి..**

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు జిల్లాలో నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు.అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

## గ్రామ స్థాయిలో సంఘాన్ని బలోపేతం చేద్దాం





**రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప.**

**ఆదోని (పల్లె వెలుగు):**

తిరుపతి జిల్లా కురుబ-కురుమ-కురువ సంఘం కమిటీతో సమావేశమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవితమ్మ రాష్ట్రంలో ప్రతి జిల్లాలో కమిటీలు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప ఆదేశించినారు, సవితమ్మక్క ఆదేశాల మేరకు చైర్మన్ 10 రోజులకు ఒక్కో జిల్లా కమిటీలు నిర్వహించడం జరుగుతుంది. ఈరోజు తిరుపతి జిల్లాకు విచ్చేసి తిరుపతి కురుబ కురుమ కురువ జిల్లా కమిటీతో చర్చించడం జరిగినది, ప్రతి జిల్లాలో కమిటీలు ఏర్పాటు చేసుకుంటూ పోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ కురుమ సంఘ అధ్యక్షుడు ఎస్.కె మల్లికార్జున చెప్పడం జరిగింది, పదవులు ఆశించితే రావు సంఘంలో నిస్వార్థంగా పనిచేస్తే ప్రతి ఒక్కరికి గుర్తింపు వస్తుంది అని తెలిపినారు, మన కులం కోసం మన సమాజం కోసం ప్రజాసేవలో ప్రజల మధ్యన ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కారం చేసే విధంగా తోడుండాలని సూచించినారు, కూటమి ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరం అవుతుంది మన గౌరవనీయులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు యువగళం యువనేత మన నారా లోకేష్ కురుబలకు ఎల్లప్పుడూ తోడుంటామని కళ్యాణదుర్గ కనకదాస విగ్రహ ప్రతిష్టాపనకు వచ్చినప్పుడు తెలిపినారు, అంతే కాదు కురుబలు నీతివంతులు నిజాయితీపరులు అని కొనియాడారు, అలాగే త్వరలోనే స్థానిక ఎలక్షన్ వస్తున్నాయి మన కురవలు పోటీ చేయాలని సూచనలు ఇచ్చారు ఈ సమావేశానికి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ భలే రెడ్డి ప్రసాద్ కార్యదర్శి కాంతారావు ప్రచార కార్యదర్శి శ్రీనివాసులు జిల్లా అధ్యక్షులు రెడ్డప్ప మరియు సంఘ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## మహిళల సంరక్షణ కొరకు శక్తి టీమ్లు







**నంద్యాల బ్యూరో. ఏప్రిల్ 25 (పల్లె వెలుగు ):**

నంద్యాల జిల్లా హెడ్ క్వార్టర్ నందు ఎన్జీవోస్ కాలనీ లోని దీ నంద్యాల బ్యాంక్ కోచింగ్ సెంటర్ నందు కోచింగ్ కి వచ్చినటువంటి విద్యార్థినిలు మరియు విద్యార్థులకు నంద్యాల జిల్లా అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ మంద జావలిఐపీఎస్ మరియు నంద్యాల మహిళా పోలీస్ స్టేషన్ సీఐ జయరాములు,నంద్యాల రెండో పట్టణ సిఐ అశ్రామ్ భాష నంద్యాల రెండో పట్టణ ఎస్ఐ మరియు మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు సబ్ డివిజనల్ శక్తి టీం సభ్యులు పాల్గొనడం జరిగినది.నేటి సమాజంలో మహిళలకు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఇస్తున్నటువంటి ప్రాధాన్యత గురించి వారికి వివరిస్తూ మహిళల సంరక్షణ కొరకు శక్తి టీమ్లను ఏర్పాటు చేయడం మరియు మహిళలకు తమ సంబంధించిన ఫోన్లలో శక్తి యాప్ లను ఏర్పాటు చేయడం ఏదైనా సమస్య వచ్చినప్పుడు పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ వన్ వన్ టూ సైబర్ నేరాలు జరిగినప్పుడు 1930 నేటి సమాజంలో ఆడపిల్లలు పుట్టిన మగ పిల్లలతో సమానంగా తల్లిదండ్రులు చూసుకుంటున్నారు కాబట్టి తల్లితండ్రుల ఆలోచనలకు తగ్గట్టు అమ్మాయిలు కూడా తయారు కావాలని అన్నారు.అనవసరమైన వీడియోకాలను ఫోన్లో ఎత్తకపోవడం మరియు మీకు సంబంధించిన ఫోటోలను ఏ ఒక్కరి కి సెండ్ చేయడం రేపొద్దున వచ్చే అనర్థాలకు మీరే కారణం అవుతారు.నేటి సమాజంలో ఆడపిల్లలు దేనిలో తక్కువ కాదు ఈరోజు కష్టపడి చదువుతే రేపొద్దున వచ్చే జీవితము చాలా మంచిగా ఉంటుందని,చదువు అనేది ఎంత కసిగా చదివితే రేపు పొద్దున మీ జీవితాలు అంతా సుఖంగా ఉంటాయని అనవసరమైన గలాటాలలో గాని మరియు యు టీచింగ్ లలో గాని మరియు ఏదైనా సమస్యల్లో గానీ ఉంటే ఉద్యోగాలు రావడం చాలా కష్టం ,ప్రతి ఒక్కరు మీ యొక్క సామర్థతను మీకు జీవితం సాఫల్యం మవుతుందని కృషి పట్టుదల మీలోని ఆవేశాలను ఎప్పుడైతే బయటపెట్టాలని అనుకుంటారో ఆ రోజు మీరు జీవితంలో ఒక మంచి వ్యక్తిగా ఒక మంచి కొడుకుగా ఒక మంచి భర్తగా ఒక మంచి తండ్రిగా జీవితంలో సక్సెస్ చూస్తారని అన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండటం మంచిదని,నేటి సమాజంలో ఏ ఒక్కరు ఎవరికీ నమ్మకూడదని అమ్మాయిలు ఏదైనా దూరప్రాంతాలకు పోటీ పరీక్షలకు వెళ్ళినప్పుడు ఆంధ్ర ప్రదేశ్ జిల్లా హెడ్ క్వార్టర్లలో సఖివన్ స్టాప్ సెంటర్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఏర్పాటు చేసిందని వాటిని ఉపయోగించుకొని మీరు రక్షణ పొందగలరని,అక్కడ ఏర్పాటు చేసినటువంటి అవేర్నెస్ ప్రోగ్రాం నందు అధికారులు పిల్లలకు అవేర్నెస్ ప్రోగ్రాం ద్వారా తెలపడం జరిగినది.

# ఘన వ్యర్థాల నిర్వహణ ప్రాజెక్టుల నిర్మాణం వేగవంతం





కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

కర్నూలు నగర శివార్లలోని గార్గేయపురం డంప్‌యార్డులో చేపడుతున్న బయోమైనింగ్ పనులు పూర్తి అయిన వెంటనే, సమగ్ర ఘన వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన ప్రాజెక్టుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులను ఆదేశించారు. ఆదివారం మున్సిపల్, ప్రజా ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి ఆయన గార్గేయపురం డంప్‌యార్డులో బయోమైనింగ్ పనులను పరిశీలించారు. గార్గేయపురంలో డంప్‌యార్డంలో 56 ఎకరాల్లో చేపడుతున్న బయోమైనింగ్ ప్రక్రియను వచ్చే నెలాఖరులోగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. అలాగే, 15 ఎకరాల్లో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్, 8 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ సాలిడ్ మేనేజ్మెంట్ ప్లాంట్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రాజెక్టుల ఏర్పాటుకు ఇంకా అవసరమైన అదనపు భూమిని గుర్తించి కేటాయించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్లో ఉన్న 3.5 లక్షల టన్నుల చెత్త శుద్ధీకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, పబ్లిక్ హెల్త్ ఎంఈ గుర్రప్ప యాదవ్, డీసీపీ వెంకటరమణ, డీఈఈ పవన్ కుమార్ రెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సర్వేయర్ మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకుల వద్ద వాహనదారుల బారులు





మహానంది, పల్లె వెలుగు

మహానంది మండలంలోని ఇంధన బంకుల్లో పెట్రోలు, డీజిల్ కోసం వినియోగదారులు బారులు తీరుతున్నారు. కొన్ని రోజులుగా పెట్రోల్, డీజిల్ కొరత కూడా ఇబ్బందులకు గురి చేస్తోంది. ఆదివారం మహానంది మండలం గాజుల పల్లెలో బంకు వద్ద పెద్ద ఎత్తున వాహనాల క్యూలు దర్శనమిస్తున్నాయి. బంకుల ప్రాంగణాలు కిక్కిరిసి కనిపిస్తున్నాయి. పెట్రోల్, డీజిల్ సెగ జిల్లా ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఇంధనం కొరత అంటూ వస్తున్న వార్తలతో వాహనదారులు పెట్రోల్ బంకులకు పరుగులు తీస్తున్నారు. ఓ వైపు జిల్లాలో ఎక్కడా పెట్రోల్ కొరత లేదని అధికారులు ప్రకటనలు గుప్పిస్తున్నారు. మరో వైపు ఎక్కడకు వెళ్లినా పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డులు కనిపిస్తున్నాయి. ప్రతి పెట్రోల్ బంకుల వద్ద టూ, త్రీ, ఫోర్ వీలర్స్ పెట్రోల్ డీజిల్ కోసం వాహనదారులు ఉదయం నుంచే పడిగాపులు కాస్తున్నారు. కొందరు వాహనదారులు ఇంధనం అయిపోతుందని ముందస్తుగా చిన్న చిన్న ట్యాంకులలో పెట్రోల్, డీజిల్‌ను నింపుకుంటున్నారు. స్టాక్ ఉన్న చోట గంటల తరబడి వాహనదారులు నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. మండలంలో



పెట్రోలు బంకుల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చేసుకోకుండా మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పర్యావరణవేత్తపై దాడిని ఖండించిన మంత్రి కొండా సురేఖ

- నిమ్స్‌లో పరామర్శించిన మంత్రి
- దుశ్చర్ల సత్యనారాయణకు మద్దతు
- దాడి ఘటనపై కఠిన చర్యల ఆదేశాలు

హైదరాబాద్, ఏప్రిల్ 26

ప్రముఖ పర్యావరణవేత్త, జలసాధన సమితి జాతీయ అధ్యక్షుడు దుశ్చర్ల సత్యనారాయణపై జరిగిన దాడి ఘటనపై మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న వ్యక్తిపై దాడి జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సత్యనారాయణను మంత్రి పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలు అడిగి తెలుసుకున్నారు. పూర్వీకుల నుంచి వచ్చిన 70 ఎకరాల భూమిలో వేలాది మొక్కలు నాటి కృత్రిమ అడవిని సృష్టించిన ఆయన సేవలను మంత్రి ప్రశంసించారు. పర్యావరణ సమతుల్యత కోసం ఆయన చేస్తున్న కృషి సమాజానికి ఆదర్శమని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రకృతిని కాపాడే వ్యక్తిపై దాడి జరగడం సమాజానికి చెడు సంకేతమని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. బాధ్యులను విడిచిపెట్టే ప్రసక్తే లేదని తెలిపారు. సత్యనారాయణ త్వరగా కోలుకుని మళ్లీ పర్యావరణ సేవలో ముందుకు రావాలని మంత్రి ఆకాంక్షించారు. పర్యావరణ పరిరక్షణలో సమాజం మొత్తం భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.పర్యావరణ సమతుల్యత



కోసం ఆయన చేస్తున్న కృషి సమాజానికి ఆదర్శమని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రకృతిని కాపాడే వ్యక్తిపై దాడి జరగడం సమాజానికి చెడు సంకేతమని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. బాధ్యులను విడిచిపెట్టే ప్రసక్తే లేదని తెలిపారు. సత్యనారాయణ త్వరగా కోలుకుని మళ్లీ పర్యావరణ సేవలో ముందుకు రావాలని మంత్రి ఆకాంక్షించారు. పర్యావరణ పరిరక్షణలో సమాజం మొత్తం భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.పర్యావరణ సమతుల్యత కోసం ఆయన చేస్తున్న కృషి సమాజానికి ఆదర్శమని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రకృతిని కాపాడే వ్యక్తిపై దాడి జరగడం సమాజానికి చెడు సంకేతమని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. బాధ్యులను విడిచిపెట్టే ప్రసక్తే లేదని తెలిపారు. సత్యనారాయణ త్వరగా కోలుకుని మళ్లీ పర్యావరణ సేవలో ముందుకు రావాలని మంత్రి ఆకాంక్షించారు. పర్యావరణ పరిరక్షణలో సమాజం మొత్తం భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.పర్యావరణ సమతుల్యత కోసం ఆయన చేస్తున్న కృషి సమాజానికి ఆదర్శమని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రకృతిని కాపాడే వ్యక్తిపై దాడి జరగడం సమాజానికి చెడు సంకేతమని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. బాధ్యులను విడిచిపెట్టే ప్రసక్తే లేదని తెలిపారు. సత్యనారాయణ త్వరగా కోలుకుని మళ్లీ పర్యావరణ సేవలో ముందుకు రావాలని మంత్రి ఆకాంక్షించారు. పర్యావరణ పరిరక్షణలో సమాజం మొత్తం భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.పర్యావరణ సమతుల్యత కోసం ఆయన చేస్తున్న కృషి సమాజానికి ఆదర్శమని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రకృతిని కాపాడే వ్యక్తిపై దాడి జరగడం సమాజానికి చెడు సంకేతమని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. బాధ్యులను విడిచిపెట్టే ప్రసక్తే లేదని తెలిపారు. సత్యనారాయణ త్వరగా కోలుకుని మళ్లీ పర్యావరణ సేవలో ముందుకు రావాలని మంత్రి ఆకాంక్షించారు. పర్యావరణ పరిరక్షణలో సమాజం మొత్తం భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.సత్యనారాయణ త్వరగా కోలుకుని మళ్లీ పర్యావరణ సేవలో ముందుకు రావాలని మంత్రి ఆకాంక్షించారు. సత్యనారాయణ త్వరగా కోలుకుని మళ్లీ పర్యావరణ సేవలో ముందుకు రావాలని మంత్రి ఆకాంక్షించారు.

# అనారోగ్యాన్ని జయించిన సీనియర్ నాయకుడు

వావిళ్ళ రమణయ్యను పరామర్శించిన పోతిరెడ్డి నాగార్జున రెడ్డి



కలసపాడు, ఏప్రిల్ 26 (పల్లె వెలుగు )

కలసపాడు మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన రాజకీయ సీనియర్ నాయకుడు వావిళ్ళ రమణయ్య ఇటీవల అనారోగ్యంతో అపోలో హాస్పిటల్లో చికిత్స పొందారు. చికిత్స అనంతరం పూర్తిగా కోలుకొని స్వగృహానికి చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి, దేశాయ్ డాక్టర్ మార్కా రెడ్డి చింతలపల్లిలోని వారి నివాసానికి వెళ్లి రమణయ్య ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రమణయ్య కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడి యోగక్షేమాలు తెలుసుకున్నారు. మాజీ మండలాధ్యక్షురాలు మీనా కుమారి, వారి కుమారుడు డాక్టర్‌తో చర్చించారు. ఈ సందర్భంగా రమణయ్య తన గత రాజకీయ అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ఆయన పూర్తిగా కోలుకొని మునుపటిలా సాధారణ జీవితం గడపాలని ఆకాంక్షిస్తూ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# రుద్రవరంలో వైభవంగా వాసవి జయంతి వేడుకలు




రుద్రవరం. పల్లె వెలుగు :

మండల కేంద్రం రుద్రవరంలో ఆదివారం వాసవి జయంతి వేడుకలను ఆర్యవైశ్యులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రామడుగు శేష ఫణి శర్మ, జగన్ శర్మల ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకం, 108 వెండి పుష్పాలతో ప్రత్యేక అర్చన కార్యక్రమాలు జరిగాయి. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వంకదార శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు నల్లగట్ల వెంకటేశ్వర్లు కోశాధికారి నల్లగట్ల వెంకట సత్యనారాయణ, కార్యదర్శి పాలూరి సుబ్రమణ్యం, మరియు ఇతర కమిటీ సభ్యుల పర్యవేక్షణలో జరిగిన ఈ పూజా కార్యక్రమాల్లో పెరుమాళ్ళ నరసింహయ్య, వెంకట సురేంద్ర కుటుంబ సభ్యులు పూజా దాతలుగా వ్యవహరించారు. సాయంత్రం యువజన సంఘం ఆధ్వర్యంలో అమ్మవారి పల్లకి గ్రామోత్సవం కన్నులపండువగా సాగగా, రాత్రి మహా మంగళహారతి అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ చేపట్టారు. ఈ వేడుకల్లో మండలంలోని ఆర్యవైశ్యులు మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

# వాషింగ్టన్ విందులో కాల్పులతో కలకలం

- దాడిని ఖండించిన భారత ప్రధాని

వాషింగ్టన్ డీసీ, ఏప్రిల్ 26 పల్లె వెలుగు :



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హాజరైన కార్యక్రమం వద్ద జరిగిన కాల్పుల ఘటనపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ ప్రజాస్వామ్యంలో హింసకు స్థానం లేదని స్పష్టం చేశారు. వాషింగ్టన్ డీసీలోని హిల్టన్ హోటల్‌లో వైట్ హౌస్ కరస్పాండెంట్స్ అసోసియేషన్ వార్షిక విందు సందర్భంగా ఈ ఘటన చోటుచేసుకుంది. కార్యక్రమానికి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రథమ మహిళ మెలానియా ట్రంప్, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. కార్యక్రమం జరుగుతున్న సమయంలో హోటల్ సమీపంలో కాల్పుల శబ్దాలు వినిపించడంతో తీవ్ర కలకలం రేగింది. వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ట్రంప్ దంపతులు, ఇతర ప్రముఖులను సురక్షిత ప్రాంతానికి తరలించారు.

## ఉచితాలు -అభివృద్ధికి ఆటంకాలు




ఈ నెలలో ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో పోటీలో ఉన్న ప్రధాన పార్టీలన్నీ తమ ఎన్నికల మేనిఫెస్టోలను విడుదల చేశాయి. పోటాపోటీగా పలు వాగ్దానాలు చేశాయి. ఫించన్ల పెంపు,...ఈ నెలలో ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో పోటీలో ఉన్న ప్రధాన పార్టీలన్నీ తమ ఎన్నికల మేనిఫెస్టోలను విడుదల చేశాయి. పోటాపోటీగా పలు వాగ్దానాలు చేశాయి. ఫించన్ల పెంపు, బంగారం నగదు పంపిణీ, మహిళలతో పాటు మగవారికి కూడా ఉచిత బస్సు ప్రయాణాలు, వడ్డీ లేని రుణాలు, ఉచిత గ్యాస్ సిలెండర్లు, పట్టుచీరలు, ఫ్రిజ్‌లు, ఫ్యాన్లు, ట్యాబ్‌లు... ఒకటేమిటి జననం నుంచి మరణం దాకా అన్నీ మేమే అందిస్తామంటూ వరాల వర్షం కురిపించాయి. ప్రజలు ఎవరి వాగ్దానాలను నమ్మి అధికారం కట్టబెడతారో వచ్చే నెల నాలుగు వరకు వేచి చూడాలి. గెలుపే లక్ష్యంగా ప్రకటించే అసంబద్ధమైన, ఆచరణ సాధ్యంకాని హామీలు రాష్ట్రాల ఆర్థికాభివృద్ధికి గుదిబండలుగా మారుతున్నాయి. ఈ వాస్తవాన్ని రాజకీయ పార్టీలు పట్టించుకోకపోవడం గర్హనీయం. "హేతుబద్ధత లేని వాగ్దానాలు ఎన్నికల రంగంలో ఉండాల్సిన సమానావకాశాలను దెబ్బతీస్తున్నాయి. అన్నీ ఉచితంగా ఇచ్చుకుంటూ పోతే ప్రజలు ఎందుకు పనిచేస్తారు? ఎన్నాళ్లీ ఉచిత పథకాల అమలు? ఇదేనా మనం చేసే జాతి నిర్మాణం? రాష్ట్ర ప్రభుత్వాలన్నీ దాదాపుగా రెవెన్యూ లోటులోనే ఉన్నాయి. నెలవారీ ఆదాయంతో ఉద్యోగుల జీతాలు, ఉచిత పథకాల అమలు అన్న రెండు పనులు తప్పితే, మూడో పని చేసే స్థితిలో ప్రభుత్వాలు లేవు. ఉద్యోగావకాశాలు కల్పించి ఆత్మగౌరవంతో బతికే పరిస్థితి కల్పించడం ప్రభుత్వ బాధ్యత కాదా?" అంటూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఈ మధ్య రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించడం గమనార్హం. ఉచితాలపై మానవ సహజ గుణాన్ని, బలహీనతను ఆసరాగా తీసుకుని ఓట్లు దండుకునేందుకు అన్ని రాజకీయ పార్టీలు కానుకల రాజకీయమే చేస్తున్నాయి. అంతేకానీ ఎలాంటి మార్పులు తీసుకొస్తే సమాజంలో నిజమైన పరివర్తన వచ్చి జనం లాభం పొందగలరు అన్న ఆలోచన చేయడం లేదు. ప్రజల అభివృద్ధికి బాటలు వేయడం అంటే వారి జీవితాలను వారే తీర్చిదిద్దుకోగలిగే మార్గాలను నిర్మించడం అన్న స్పృహ పార్టీలకు కొరవడింది. అధికారంలోకి రావడానికి జనం ఓట్లే మార్గం కనుక, ఆ ఓట్లను సర్కారీ సొమ్ముతో కొనుగోలు చేయడానికి పూనుకునే పెడపోకడలు శృతి మించుతున్నాయి. ప్రజలలోని ఆలోచనాశక్తిని, పనిచేసే తత్వాన్ని, ప్రశ్నించే లక్షణాన్ని చంపేయకూడదు. నిజానికి ప్రజలు కోరుకుంటున్నది కొంతకాలం భ్రమల్లో ముంచెత్తి, తరువాత చేదు నిజాలను చవిచూపించే తాత్కాలిక వరాలను, జనాకర్షక పథకాలను కాదు. తమ సమస్యలను చిత్తశుద్ధితో, నిజాయితీతో, శాశ్వతంగా పరిష్కరించేవారు కావాలని వారు ఆకాంక్షిస్తున్నారు. రాజకీయ పక్షాలు ఓటర్లకు రాయితీలు, వివిధ రకాల సహాయాలు, పథకాలను ప్రకటించడంలో తప్పులేదు. అయితే అందుకు ఒక విధానం, ఒక నిర్దిష్టత ఉండాలి. సంక్షేమంతో ఎటువంటి సంబంధం లేకుండా హామీలివ్వడం అంటే మాత్రం అది కచ్చితంగా ఓటర్లకు లంచమివ్వడమే. చట్టబద్ధమైన ఎన్నికల హామీకి, చట్టబద్ధమైన ప్రలోభానికి ఉన్న విభజన రేఖను దాటడమే. పేదరికంలో ఉన్నవారిని ఆదుకోవడానికి తక్షణ సహాయంగా రాయితీలు, ఊతాలు ఇవ్వవచ్చు. ఉదాహరణకు ఉపాధి లేక ఆకలిబాధతో ఉన్నవారికి సబ్సిడీ బియ్యాన్ని అందించవచ్చు. అలాగే ఇళ్లులేని వారికి ఇళ్ళు కట్టివ్వడం, ఒడుదుడుకులను ఎదుర్కొంటున్న రైతాంగానికి ఉచిత విద్యుత్ వంటివి ఇవ్వొచ్చు. ఒక విధానం, ఒక నిర్దిష్టత ఉండాలి. సంక్షేమంతో ఎటువంటి సంబంధం లేకుండా హామీలివ్వడం అంటే మాత్రం అది కచ్చితంగా ఓటర్లకు లంచమివ్వడమే. చట్టబద్ధమైన ఎన్నికల హామీకి, చట్టబద్ధమైన ప్రలోభానికి ఉన్న విభజన రేఖను దాటడమే. పేదరికంలో ఉన్నవారిని ఆదుకోవడానికి తక్షణ సహాయంగా రాయితీలు, ఊతాలు ఇవ్వవచ్చు. ఉదాహరణకు ఉపాధి లేక ఆకలిబాధతో ఉన్నవారికి సబ్సిడీ బియ్యాన్ని అందించవచ్చు. అలాగే ఇళ్లులేని వారికి ఇళ్ళు కట్టివ్వడం, ఒడుదుడుకులను ఎదుర్కొంటున్న రైతాంగానికి ఉచిత విద్యుత్ వంటివి ఇవ్వొచ్చు.సాధ్యం కాని, ప్రజాప్రయోజన ప్రాతిపదిక ఏ కోశానా లేని హామీలనిచ్చి, వాటికి ప్రభుత్వ ధనాన్ని వెచ్చిస్తామని చెప్పడం రాజ్యాంగ విరుద్ధం. రాజ్యాంగం పట్ల పూర్తి విశ్వాసంతో, నిబద్ధతతో వ్యవహరిస్తామని ప్రమాణం చేసి, ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం రిజిస్టర్ అయిన రాజకీయ పార్టీలు రాజ్యాంగ విరుద్ధ హామీలనిస్తే వాటి గుర్తింపు రద్దుచేయాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానిదే. ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకునే లక్ష్యంతో చేసే ఎన్నికల హామీలపై కఠిన చర్యలు చేపట్టాలి. అప్పుడే రాజకీయ పార్టీలు కొంత జాగరూకత పాటిస్తాయి. అధికార క్రీడలో మైమరచిపోతున్న పార్టీలు, రాజకీయ నాయకులు ఒక్కసారి కళ్ళు తెరిచి, నిజమైన సమస్యల మీద దృష్టిని సారించాలి. విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాలు, మంచి పాలన ఇవే మన బిడ్డలకు సగర్వంగా మనమివ్వగల వారసత్వమని పాలకులు గ్రహించాలి. రాష్ట్రంలో ఉన్న సహజ వనరులను సద్వినియోగం చేసుకోవడం, కుటీర పరిశ్రమలను, స్థానిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం, అభివృద్ధిని వికేంద్రీకరించడం, స్థానిక ప్రభుత్వాలను బలోపేతం చేయడం లాంటివి చిత్తశుద్ధితో చేపట్టాలి. అభివృద్ధిని పక్కనపెట్టి సంక్షేమం పైనే దృష్టి పెడితే రాష్ట్రం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోతుందని గ్రహించాలి. ప్రజలు కూడా తమను దోచుకునే రాజకీయం స్థానే స్వేచ్ఛగా, సగర్వంగా, జవజీవాలతో బతకడానికి వీలు కల్పించే వాతావరణం ఏర్పరచే పార్టీలకే అధికారం ఇవ్వాలి. మౌలిక సదుపాయాలు, మంచి పాలన ఇవే మన బిడ్డలకు సగర్వంగా మనమివ్వగల వారసత్వమని పాలకులు గ్రహించాలి. లాంటివి చిత్తశుద్ధితో చేపట్టాలి. అభివృద్ధిని పక్కనపెట్టి సంక్షేమం పైనే దృష్టి పెడితే రాష్ట్రం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోతుందని గ్రహించాలి.రాష్ట్రంలో ఉన్న సహజ వనరులను సద్వినియోగం చేసుకోవడం, కుటీర పరిశ్రమలను, స్థానిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం, లాంటివి చిత్తశుద్ధితో చేపట్టాలి. అభివృద్ధిని పక్కనపెట్టి సంక్షేమం పైనే దృష్టి పెడితే రాష్ట్రం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోతుందని గ్రహించాలి.అభివృద్ధిని వికేంద్రీకరించడం, స్థానిక ప్రభుత్వాలను బలోపేతం చేయడం లాంటివి చిత్తశుద్ధితో చేపట్టాలి.ఆలోచన, ముందుచూపు, నిజాయితీ ఉన్న లీడర్లనే ఎన్నుకోవాలి. "ఉత్పాదకతను పెంచేలా ఖర్చులు ఉండాలనేదే తమ సర్కారు నిర్ణయించుకున్న గీటురాయి అని, అందుకే బడ్జెట్‌లో ప్రజాకర్షక పథకాల జోలికి వెళ్లలేదని, ఉద్యోగావకాశాలకు, సుస్థిరాభివృద్ధికి ఊతమిచ్చేలా మౌలిక సదుపాయాలకు రికార్డు స్థాయిలో కేటాయింపులు చేశామని" ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇదే బాటలో నడిస్తేనే దేశం సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని రాష్ట్ర ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు గ్రహించాలి.

## నేను బరాబర్ మళ్లీ అధికారంలోకి వస్తా

ఏప్రిల్ 26 (పల్లె వెలుగు )

'కేసీఆర్‌ను మళ్లీ అధికారంలోకి రానిచ్చేదిలే! ఆయన మళ్లీ అధికారంలోకి వస్తే నా పేరు మార్చుకుంటా!' ఇది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన తాజా ప్రతిజ్ఞ. 'ఎంత మంది కోరుకున్నా నేను చచ్చేదే లేదు. కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చి గోసపడుతున్నామని ప్రజలు తెలుసుకున్నారు. నేను బరాబర్ మళ్లీ అధికారంలోకి వస్తా!' ఇది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విసిరిన ప్రతి సవాల్. పెదవి విరుపు మొదలైందా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలే మళ్లీ తనను అధికారంలోకి తెస్తాయని కేసీఆర్ బలంగా నమ్ముతున్నారు. అది ఆయన ఇష్టం. అయితే, సొంత బిడ్డ కవిత ఇప్పుడు ఆయనకు పంటి కింద రాయిలా మారారు. సొంతంగా రాజకీయ పార్టీ ఏర్పాటు చేసుకున్న కవిత కేసీఆర్‌ను ఎండగట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో జగన్ రెడ్డితో విభేదించిన ఆయన సోదరి షర్మిల 2024 ఎన్నికల్లో ఆయనకు ఎంతో కొంత నష్టం చేశారు. రాజకీయంగా షర్మిల నిలదొక్కుకోలేక పోతున్నా సోదరుడు జగన్ రెడ్డి నైజాన్ని ప్రజలకు వివరించడంలో మాత్రం ఆమె సక్సెస్ అయ్యారు. పెన్షనర్లతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం కూడా బాగుపడదు. 2004కు పూర్వం ఉమ్మడి రాష్ట్రంలో, చంద్రబాబు ప్రభుత్వంలో తమకు రావాల్సిన పెన్షన్‌లో కోత విధించారన్న కసితో పెన్షనర్లు ప్రభుత్వ వ్యతిరేక ప్రచారం చేశారు. కేసీఆర్ హయాంలోనూ ఇదే జరిగింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికీ పదవీ విరమణ చేసిన ఉద్యోగులు శాపనార్థాలు పెడుతున్నారు. తెలంగాణ ప్రభుత్వమే కాదు– ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఆర్థిక సంక్షోభంలోనే ఉంది. మిగతా రాష్ట్రాలు కూడా ఈ జాబితాలో చేరబోతున్నాయి. ప్రభుత్వాలు అప్పుల ఊబిలో కూరుకుపోవడానికి రాజకీయ పార్టీలే



కారణం కానీ ఉద్యోగులు కాదు కదా? సమస్యలు వికటించే వరకు పట్టించుకోకపోతే ఎలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా కొన్ని పొరపాట్లు చేస్తున్నారు. తన మనసులో ఏముందో, ఎటు ప్రయాణించాలని అనుకుంటున్నారో ముందుగా ఇతరులతో పంచుకోవడం లేదు. సమస్య ముదిరినప్పుడు మాత్రమే తాను ఏమనుకుంటున్నదీ మంత్రులు, అధికారులతో పంచుకుంటున్నారు. సమయ పాలన విషయంలో కూడా ముఖ్యమంత్రిపై ఫిర్యాదులు ఉన్నాయి. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు ఎన్నికల హామీల కారణంగా ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతున్నాయి. మంత్రులు, ప్రజా ప్రతినిధుల జీతాల్లో కోత విధించుకోవాలని హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం తాజాగా నిర్ణయించుకుంది. తెలంగాణ ప్రభుత్వం కూడా పదవీ విరమణ చేసిన ఉద్యోగుల బకాయిల చెల్లింపుల కోసం అదే బాటలో పయనించాలని అనుకుంటోంది. 'కేసీఆర్‌ను మళ్లీ అధికారంలోకి రానిచ్చేదిలే! ఆయన మళ్లీ అధికారంలోకి వస్తే నా పేరు మార్చుకుంటా!' ఇది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన తాజా ప్రతిజ్ఞ. 'ఎంత మంది కోరుకున్నా నేను చచ్చేదే లేదు. కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చి గోసపడుతున్నామని ప్రజలు తెలుసుకున్నారు. నేను బరాబర్ మళ్లీ అధికారంలోకి వస్తా!' ఇది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విసిరిన ప్రతి సవాల్. నేను బరాబర్ మళ్లీ అధికారంలోకి వస్తా!' ఇది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విసిరిన ప్రతి సవాల్. నిజానికి ఈ ఇరువురు నాయకులు ఇటువంటి సవాళ్లకు బదులు కొంచెం ఆత్మపరిశీలన చేసుకుంటే బాగుండేది. తెలంగాణలో ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇటువంటి ప్రతిజ్ఞలు ఉపశమనం కలిగించవు. అధికారం కోల్పోయి రెండున్నర సంవత్సరాలైనా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంతవరకు ఆత్మపరిశీలన చేసుకోవడానికి ఇష్టపడటంలేదు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఫాల్తు హామీలను నమ్మి ప్రజలు మోసపోయి గోసపడుతున్నారని భావిస్తున్న కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు తాను చేసిన తప్పులను గుర్తించి సరిచేసుకోవడానికి సిద్ధపడటం లేదు. ప్రజలే తప్పుచేశారని భావిస్తున్న ఆయనను ఎవరు మార్చాలి? తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన కేసీఆర్ మొదటి టర్మ్‌లో మంచిగానే పరిపాలించారు. పార్టీలో, ప్రభుత్వంలో క్రమశిక్షణ కట్టు తప్పకుండా జాగ్రత్తపడ్డారు. రెండో పర్యాయం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయనలో దొర పోకడలు పొడసూపాయి. వ్యవస్థలు బలహీనపడ్డాయి. అవినీతి పెచ్చరిల్లింది. తనను ప్రశ్నించిన వారందరిపైనా అలిగారు. చివరకు అన్ని వర్గాల వారినీ దూరం చేసుకున్నారు. వాస్తవాలు అంగీకరించడానికి కేసీఆర్ ఇప్పటికీ సిద్ధంగా లేకపోవడం ఆశ్చర్యంగా ఉంది. ఈ విషయంలో ఎవరు ఎంత చెప్పినా ఆయన చెవికి ఎక్కడం లేదు. ప్రజలే తప్పు చేశారని ఇప్పటికీ చెబుతున్న ఆయనకు మళ్లీ చెప్పి కూడా ప్రయోజనం లేదు. సిస్టర్స్ ఎఫెక్ట్... కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలే మళ్లీ తనను అధికారంలోకి తెస్తాయని కేసీఆర్ బలంగా నమ్ముతున్నారు. అది ఆయన ఇష్టం. అయితే, సొంత బిడ్డ కవిత ఇప్పుడు ఆయనకు పంటి కింద రాయిలా మారారు. సొంతంగా రాజకీయ పార్టీ ఏర్పాటు చేసుకున్న కవిత... కేసీఆర్‌ను ఎండగట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## తప్పుడు మనుషులు -తప్పుడు రాతలు

- సాక్షి అబద్ధాలపై మంత్రి అచ్చెన్నాయుడు ఘాటు స్పందన
- వైసిపి పాలన వ్యవసాయానికి చీకటి యుగం
- కూటమి ప్రభుత్వం రైతుకు నిజమైన భరోసా

అమరావతి, బ్యూరో చీఫ్ ఏప్రిల్ 26 పల్లె వెలుగు

సాక్షి పత్రికలో వ్యవసాయం పై ప్రచురితమైన వక్రీకృత కథనాలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా విరుచుకుపడ్డారు. రైతుల కష్టాలను కావాలనే వక్రీకరించి, ఒకటి రెండు ప్రాంతాల్లో ఉన్న సాధారణ పరిస్థితులను మొత్తం రాష్ట్రానికి వర్తింపజేసి సంక్షోభంలా చిత్రీకరించడం పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో చేసిన కుట్రపూరిత ప్రచారమని ఆయన మండిపడ్డారు. "కూరగాయలు రోడ్లపై పారేస్తున్నారు, రైతులు తీవ్ర నష్టాల్లో ఉన్నారు" అంటూ ప్రచారం చేయడం పచ్చి అబద్ధమని, ఇది వైసిపి స్క్రిప్ట్‌ను అమలు చేస్తున్న సాక్షి ప్రయత్నమని ఆయన తేల్చిచెప్పారు. 2019 నుంచి 2024 వరకు వైసిపి ప్రభుత్వం వ్యవసాయ శాఖను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, రైతులకు సరైన మద్దతు ధరలు కల్పించకపోవడం, మార్కెట్‌లో సమయానికి జోక్యం చేసుకోకపోవడం, ఇన్‌పుట్ సబ్సిడీల్లో తీవ్ర ఆలస్యం చేయడం వల్లే అప్పట్లో నిజంగా రైతులు పంటలు రోడ్లపై పారేయాల్సిన దుస్థితి ఏర్పడిందని గుర్తు చేశారు. రైతు సంక్షేమం పేరుతో పెద్దఎత్తున ప్రచారం చేసిన జగన్, రైతు జీవితంలో ఒక్క శాశ్వత మార్పు కూడా తీసుకురాలేకపోయారని, ఇప్పుడు అదే వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి సాక్షి ద్వారా అబద్ధాల ప్రచారం చేయిస్తున్నారని మంత్రి తీవ్రంగా ఆరోపించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రైతుకు లాభదాయకమైన వ్యవసాయం అందించేందుకు మార్కెట్ వ్యవస్థను బలోపేతం చేస్తూ, నిల్వ సదుపాయాలు, రవాణా, ధరల స్థిరీకరణ చర్యలు సమగ్రంగా అమలు చేస్తోందని, ఆ ఫలితాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు. వాస్తవాలను ఎదుర్కొనే ధైర్యం లేని వారు మాత్రమే అబద్ధాల వెనుక దాక్కుంటారని, సాక్షి పత్రిక అబద్ధాల యంత్రంగా మారిందని తీవ్రంగా విమర్శిస్తూ, వెంటనే ఈ తప్పుడు ప్రచారం ఆపకపోతే రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలకు ప్రజలే తగిన సమాధానం ఇస్తారని మంత్రి అచ్చెన్నాయుడు ఘాటుగా హెచ్చరించారు.రాష్ట్రంలో కూరగాయలు, పండ్ల ధరలపై "సాక్షి" పత్రిక అదే పాత, అసత్య సమాచారాన్ని పునరావృతంగా ప్రచురిస్తూ రైతులను, ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తోందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉల్లి, టమోటా, అరటి, బొప్పాయి పంటలు రబీ సీజన్ ముగింపు దశలో ఉండి కోతలు దాదాపు పూర్తయ్యాయని, ఉల్లిపాయలో 3740 హెక్టార్లలో సాగు జరగగా 97 శాతం కోత పూర్తై సుమారు 3500 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉండి ప్రస్తుతం కిలోకు రూ.5.80 ధర ఉండగా, టమోటాలో 12,676 హెక్టార్లలో సాగు జరిగి 8,500 హెక్టార్లలో కోత పూర్తై మిగతా ప్రాంతాల్లో కొనసాగుతూ మొత్తం 54,290 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉండి ప్రస్తుతం కిలోకు రూ.15 నుంచి రూ.21 వరకు ధరలు నమోదవుతున్నాయని తెలిపారు. అన్నమయ్య జిల్లా మదనపల్లి మార్కెట్ కమిటీలో 26-04-2026 నాటికి 276 మెట్రిక్ టన్నుల టమోటా రాగా మంచి నాణ్యతకు రూ.32-36, మధ్యస్థానికి రూ.27-31, సాధారణ నాణ్యతకు రూ.20-26 ధరలు ఉండగా, పుంగనూరు మార్కెట్‌లో 10 కేజీలకు గరిష్ఠంగా రూ.360, కనిష్ఠంగా రూ.214, మోడల్ ధర రూ.287గా ఉండి మొత్తం 390.10 మెట్రిక్ టన్నుల సరుకు వచ్చినట్లు పేర్కొన్నారు. అనంతపురం జిల్లాలో అరటి పండ్లకు ఇప్పటివరకు 85,326 నుంచి 90,210 మెట్రిక్ టన్నుల ఎగుమతులు జరగగా, యుద్ధానికి ముందు టన్నుకు రూ.20,000 నుంచి రూ.23,000 ధరలు ఉండగా ప్రస్తుతం ఫార్మ్ గేట్ వద్ద ూా గ్రేడ్ రూ.8-10/కిలో, దీ గ్రేడ్ రూ.6-8/కిలో, జ గ్రేడ్ రూ.4-5/కిలో ధరలు కొనసాగుతున్నాయని, ఇంకా 93 హెక్టార్లలో కోత మిగిలి ఉండి సుమారు 1,382 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అందుబాటులో ఉందని తెలిపారు. బొప్పాయి పంటలో ఇంకా 48 హెక్టార్లలో కోత మిగిలి ఉండి సుమారు 3,210 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి ఉండగా ప్రస్తుతం 1వ రకం రూ.7-8, 2వ రకం రూ.6-7, 3వ రకం రూ.5-6 కిలో ధరలు కొనసాగుతున్నాయని చెప్పారు. కడప జిల్లాలో అరటి పంటలో ఇంకా 1,170 హెక్టార్లలో కోత మిగిలి ఉండగా బంచ్ కట్టింగ్‌కు టన్నుకు రూ.8,000 నుంచి రూ.11,000, హ్యాండ్స్ కట్టింగ్ & బాక్సింగ్‌కు టన్నుకు రూ.12,000 నుంచి రూ.14,000 వరకు ధరలు లభిస్తున్నాయని తెలిపారు. మొత్తం పరిస్థితిని పరిశీలిస్తే ఎక్కువ పంటలు ముగింపు దశలో ఉండటం వల్ల నాణ్యతలో మార్పులు, సరఫరాలో హెచ్చుతగ్గులు సహజమని, గతంలో తక్కువ నాణ్యత, సీజనల్ ఫ్లక్చుయేషన్స్ సమయంలో నమోదైన ధరలను ఇప్పటికీ ఉన్నట్లుగా చూపించడం పూర్తిగా తప్పుదారి పట్టించే చర్య అని మంత్రి అన్నారు. ముఖ్యంగా టమోటా ధరలు ప్రస్తుతం మంచి స్థాయిలో ఉండి సాగు వ్యయంతో పోలిస్తే రైతులకు లాభదాయకంగానే ఉన్నాయని



స్పష్టం చేస్తూ రైతుల్లో భయాందోళనలు సృష్టించే తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని మంత్రి అచ్చెన్నాయుడు గారు సూచించారు, రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, మార్కెట్ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని పునరుద్ఘాటించారు. కొంతమంది దళారులు కావాలనే తప్పుడు సంకేతాలు సృష్టిస్తూ పలు పత్రికల్లో తమకు అనుకూలమైన వార్తలు రాయించుకుంటున్నారని ప్రభుత్వం దృష్టికి వచ్చిందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం రైతుల వద్ద తక్కువ ధరకు మొక్కజొన్న, జొన్న కొనుగోలు చేసిన దళారులే కొద్ది రోజుల్లో రేటుకే వాటిని అమ్ముకునే పరిస్థితి తలెత్తుతుందని హెచ్చరించారు. 22-04-2026 నాటికి ఉన్న అధికారిక గణాంకాల ప్రకారం కనీస మద్దతు ధరల కంటే మార్కెట్ ధరలు ఎక్కువగా ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. వరి గ్రేడ్-ఎకు మార్కెట్ ధర రూ.2500, వరి కామన్‌కు రూ.2400గా నమోదయ్యాయి. జొన్న (హైబ్రిడ్)కు 1900-1950, జొన్న మాల్దాండి రూ.5500, రూ.5875 (మార్క్‌ఫెడ్), పత్తి రూ.8689-9072, మీడియంకు, రూ.6500-6700గా నమోదయ్యాయి. పసుపుకు రూ.11600-11750,మిర్చికి రూ.13500-22800కామన్),రూ.13500-22500(స్పెషల్),రూ.7500-11800 (తెల్ల)గా ఉన్నాయి. ఉల్లిపాయకు రూ.1300, నిమ్మకాయలు ఎలూరు రూ.7500-11500-16000,తెనాలి రూ.8000-10000-12500,పొదలకూరు రూ.10000-14000-17000గా ఉన్నాయి. కొబ్బరికాయలో కాప్రా రూ.15500-16500, డ్రై కొబ్బరి రూ.28000-30000, గటగటా రూ.23000-25000, వాటర్ కొబ్బరి రూ.15000-17000గా నమోదయ్యాయి. ఈ గణాంకాలన్నింటిని పరిశీలిస్తే రైతులకు మీ్రా కంటే మెరుగైన ధరలు లభిస్తున్నాయని స్పష్టంగా తెలుస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

# ‘జమిలి’ ఎన్నికల బిల్లునూ ఓడించాలి

**ఏప్రిల్ 26 (పల్లె వెలుగు )**

నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ భారతదేశంలోని మరే ఇతర పార్టీ వంటిది కాదు. గతంలోనూ, వర్తమానంలోనూ బీజేపీ వంటి పార్టీ మరొకటి లేదు. బీజేపీ లక్ష్యం సాధ్యమైనంత తరచుగా ఎన్నికలలో... నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ భారతదేశంలోని మరే ఇతర పార్టీ వంటిది కాదు. గతంలోనూ, వర్తమానంలోనూ బీజేపీ వంటి పార్టీ మరొకటి లేదు. బీజేపీ లక్ష్యం సాధ్యమైనంత తరచుగా ఎన్నికలలో విజయం సాధించడం కాదు; ఎన్నికలలో గెలిచి అధికారంలో శాశ్వతంగా ఉండడమే సుమా! ఈ దృష్ట్యా బీజేపీ, చైనా కమ్యూనిస్టు పార్టీ వంటిది. చైనా కమ్యూనిస్టు పార్టీ తన సుదీర్ఘ ప్రస్థానంలో జపనీస్ దురాక్రమణదారులతో హోరాహోరీగా పోరాడింది. 1945లో జపాన్ చిత్తుగా ఓడిపోయిన తరువాత దేశీయ కొమింగ్ టాంగ్‌తో తలపడింది. అంతర్యుద్ధం ప్రజ్వరిల్లింది. చైనా కమ్యూనిస్టు పార్టీ 1949లో అంతిమంగా జయపతాక నెగురవేసింది. తదాది చైనాలో కమ్యూనిస్టు పార్టీయే అధికారంలో కొనసాగుతోంది. మావో 1949లో ఏక పార్టీ పాలనా రాజ్య వ్యవస్థను ప్రకటించాడు. భారత్ 1947లో వలసపాలన నుంచి విముక్తి పొందింది. లౌకికవాద, ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యాంగాన్ని రూపొందించుకోవడానికి ఉపక్రమించింది. భారత రాజ్యాంగం 1950లో అమలులోకి వచ్చింది. ఈ రాజ్యాంగం బహుళ పార్టీ వ్యవస్థను అనుమతించింది. ప్రతి ఐదేళ్ల కొకసారి విధిగా ఎన్నికలు నిర్వహించాలని నిర్దేశించింది. కేంద్రంలోను, రాష్ట్రాలలోను అధికార బదిలీ శాంతియుతంగా జరిగేలా చేసింది. ప్రజాస్వామ్యమే భారత్, చైనాల మధ్య ఉన్న కీలక వ్యత్యాసం. తొలుత జనసంఘ్, పిదప భారతీయ జనసంఘ్, ప్రస్తుత భారతీయ జనతా పార్టీ.. భారత రాజ్యాంగాన్ని విశ్వసించినవే. జనసంఘ్ గానీ, భారతీయ జనతా పార్టీ గానీ ప్రజాస్వామ్య పాదులో మితవాద పార్టీలుగా ఎదిగాయి. మధ్యేవాద వామపక్ష పార్టీగా సుప్రసిద్ధమైన భారత జాతీయ కాంగ్రెస్ నుంచి భిన్నంగా ఉండేందుకు భారతీయ జనతా పార్టీ శతథా ప్రయత్నించింది. శ్యామా ప్రసాద్ ముఖర్జీ, దీన్‌దయాళ్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజపేయి, లాల్‌కృష్ణ ఆడ్వాణీ నాయకత్వంలో ఆ పార్టీ దశాబ్దాల పాటు ఒక ప్రజాస్వామిక పార్టీగా ఉన్నది. అయితే బీజేపీ రాజకీయ గురువు అయిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆరెస్సెస్)కు భారతదేశ రాజకీయ వ్యవస్థ, రాజ్యపాలనా పద్ధతి గురించి భిన్న దృక్పథముండేది. భారతదేశానికి ఒకే భాష, ఒకే సంస్కృతి ఒకే రాజకీయ పార్టీ ఉండాలని, సాధ్యమైనంతవరకు ఒకే మతం ఉండాలని ఆరెస్సెస్ ప్రగాఢంగా విశ్వసిస్తుంది. ప్రధానమంత్రి, భారతీయ జనతా పార్టీ సర్వోన్నత నాయకుడు అయిన నరేంద్రమోదీ, భారత్‌పై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ దక్పథాన్ని పూర్తిగా సమర్థించే సైద్ధాంతికవాది. అయితే ఆరెస్సెస్ లక్ష్యాన్ని ఎన్నికల విజయాల ద్వారా మాత్రమే సాధించడం అసాధ్యమని గుర్తించిన వాస్తవికవాద రాజకీయవేత్త ఆయన. ఆరెస్సెస్ ఆకాంక్షిస్తున్న భారతదేశ నిర్మాణం చాలా జాగ్రత్తగా, వ్యూహాత్మకంగా చేపట్టే చర్యల ద్వారా మాత్రమే జరగగలదని మోదీ గుర్తించారు. ఈ దృక్కోణం నుంచే (2014లో అధికారంలోకి వచ్చిన నాటి నుంచీ) మోదీ ప్రభుత్వం చేపట్టిన రాజ్యాంగ సంబంధిత, శాసన నిర్మాణ, పరిపాలనాపరమైన చర్యలు అన్నిటినీ చూడాలి. పౌరసత్వ (సవరణ) చట్టం, ఉమ్మడి పౌర స్మృతిని అమలులోకి తీసుకువచ్చేందుకు మోదీ సర్కార్ గట్టిగా ప్రయత్నిస్తోంది. జమ్మూకశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని తీసుకువచ్చి అమలుపరిచింది. అధికరణ 7, అధికరణ 162, రాజ్యాంగంలోని పదకొండు, పన్నెండు, పద్నాల్గవ విభాగాలలోని నిబంధనలకు సృజనాత్మక భాష్యాలు చెప్పారు. ఒకే దేశం ఒకే ఎన్నిక (వన్ నేషన్‌వన్ ఎలెక్షన్) బిల్లుకు పార్లమెంటు ఆమోదం సాధించేందుకు మోదీ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నది. ఇవన్నీ బీజేపీ ఘోషిస్తున్న వికసిత్ భారత్‌ను సాధించేందుకు ఉద్దేశించినవే. 201424 సంవత్సరాల మధ్య నరేంద్ర మోదీ ప్రాబల్య ప్రాభవాలు బాగా పెరిగాయి. అజేయుడు అనే కీర్తి హారతులూ అందుకున్నారు. ఈ కారణంగానే 2024 లోక్‌సభ ఎన్నికలలో దేశ ప్రజలు భారతీయ జనతా పార్టీకి 400కు పైగా సీట్లు ఇస్తారని నరేంద్ర మోదీ గట్టిగా విశ్వసించారు. అయితే భారత ప్రజలు మరోలా ఆలోచించారు. 400కు పైగా సీట్లు కాదు కదా, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన సాధారణ మెజారిటీ కూడా ఆయనకు దక్కకుండా చేశారు. కేవలం 240 సీట్లు మాత్రమే ఇచ్చారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు







ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలపై విధిగా ఆధారపడక తప్పలేదు. 2024 నుంచి ఆయన చేస్తున్న ప్రయత్నాలన్నీ 2029 లోగా.. పోయిన బలాన్ని పునరుద్ధరించుకోవడానికి ఉద్దేశించినవే. రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు2026 పార్లమెంటు ఆమోదం పొందడంలో మోదీ ప్రభుత్వం విజయం సాధించి ఉంటే ఏమయ్యేదో ఊహించడం కష్టమేమీ కాదు. చట్ట సభలలో మహిళల ప్రాతినిధ్యం పెంపొందించే పేరిట డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన)ను అనుమతించి ఉండేవారు. ఎన్నికలలో బీజేపీ విజయావకాశాలకు తోడ్పడే విధంగా నియోజకవర్గాల సరిహద్దులను మార్చివేసి ఉండేవారు. ఈ చర్యలు దేశ పాలనలో దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యాన్ని గణనీయంగా తగ్గించివేసి ఉండేవి. మరీ ముఖ్యంగా, 2029లో ‘ఒకే దేశంఒకే ఎన్నిక’ భావనను అమలుపరిచేందుకు ఉద్దేశించిన బిల్లుతో సహా ఇతర రాజ్యాంగ సవరణ బిల్లులు అన్నిటికీ పార్లమెంటు ఆమోదం పొందడంలో మోదీ సర్కార్ సఫలమయి ఉండేది. 2024 సార్వత్రక ఎన్నికల వరకు ఎన్నికలలో విజయం సాధించేందుకు అవసరమైన శక్తియుక్తులు అన్నీ తనకు ఉన్నాయని బీజేపీ భావించేది. తొమ్మిది హిందీ భాషా రాష్ట్రాలలోను, గుజరాత్‌లోను మహా పటిష్ఠమైన పార్టీ సంస్థాగత యంత్రాంగం; హిందీ భాషకు మంచి ప్రాచుర్యమున్న మహారాష్ట్ర, పంజాబ్, జమ్మూ ప్రాంతంలోని పలు జిల్లాల్లో చెప్పుకోదగిన ప్రజాబలం; కొదవ లేని ఆర్థిక వనరులు; విధేయ గవర్నర్లు; ఆదేశాలను భయభక్తులతో పాటించే ప్రభుత్వ అధికారులు, దర్యాప్తు సంస్థల అనుకూలత; ఎటువంటి మినహాయింపులు లేని మీడియా మద్దతు; భారత ఎన్నికల సంఘం వ్యూహాత్మక మద్దతు, ప్రభుత్వానికి అనుకూలంగా సంయమనంతో వ్యవహరిస్తున్న న్యాయవ్యవస్థ... ఇంతకంటే ఒక అధికార పార్టీకి కావల్సినదేముంటుంది? బీజేపీకి సమకూరిన ఈ సంపూర్ణ శక్తిసామర్థ్యాలకు అవరోధాలుగా ఉన్నవి దక్షిణాది రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్. ‘ఒకే దేశం ఒకే ఎన్నిక’ బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభిస్తే ప్రతిపక్ష కూటమిలో చీలికలు వచ్చే అవకాశమున్నదని నేను భావిస్తున్నాను. కాంగ్రెస్‌తో పాటు ప్రాంతీయ పార్టీలు, ఒకే ఒక్క రాష్ట్రానికి పరిమితమైన పార్టీలు ప్రతిపక్ష కూటమిలో ఉన్నాయి. ఈ పార్టీలలో చాలా వాటికి పరస్పర విభేదాలు ఉన్నాయి. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలోను, స్థానిక స్వపరిపాలనా సంస్థల ఎన్నికలలోను అవి ఒక దానిపై ఒకటి పోటీ చేస్తుంటాయి. అదే సమయంలో, 2024లో మాదిరిగానే వచ్చే లోక్‌సభ ఎన్నికలలో కూడా అవి ఒక కూటమిగా సంఘటితమయ్యే అవకాశమున్నది. లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలకు (అంతిమంగా స్థానిక స్వపరిపాలనా సంస్థలకు) ఏకకాలంలో ఎన్నికలు జరిగిన పక్షంలో ప్రాంతీయ పార్టీలు ఏకమై ఒక కూటమిగా ఏర్పడి పోటీ చేయడం సాధ్యం కాకపోవచ్చు. అలా సంఘటితమై పోటీ చేస్తేనే లోక్‌సభ ఎన్నికలలో బీజేపీని ఓడించేందుకు వాటికొక అవకాశం లభిస్తుంది. అయితే ఏకకాలంలో ఎన్నికల నిర్వహణతో అటువంటి సదవకాశం ప్రాంతీయ పార్టీలకు ఉండదు. కనుకనే ఒకే దేశం ఒకే ఎన్నిక బిల్లు పార్లమెంటు ఆమోదం పొందేందుకు బీజేపీ అమిత ప్రాధాన్యమిస్తోంది. ఆరెస్సెస్ ఆకాంక్షిస్తున్న భారతదేశ నిర్మాణానికి ఆ చట్టం ఇతోధికంగా తోడ్పడగలదని బీజేపీ విశ్వసిస్తోంది. ప్రతిపక్షాలకు 2024 లోక్‌సభ ఎన్నికల పాఠమేమిటి? అనేక పార్టీలు ‘ఇండియా’ కూటమిగా సంఘటితమైనా భారతీయ జనతా పార్టీని ఓడించలేకపోయాయి. 240 సీట్లతో లోక్‌సభలో ఏకైక పెద్ద పక్షంగా బీజేపీ ఆవిర్భవించింది. భాగస్వామ్య పక్షాల పరస్పర సర్దుబాట్ల ద్వారా ఇండియా కూటమి తననుతాను విస్తరించుకోవచ్చు. అయితే భాగస్వామ్యపక్షాలు గత లోక్‌సభ ఎన్నికల పాఠాన్ని నేర్చుకోవడంలోను, పరస్పరం ఇచ్చి పుచ్చుకోవడంలో విఫలమైన చిన్న పార్టీలు ఉనికిని కోల్పోవచ్చు. లోక్‌సభలో ఏకైక పెద్ద పక్షంగా బీజేపీ ఆవిర్భవించింది. భాగస్వామ్య పక్షాల పరస్పర సర్దుబాట్ల ద్వారా ఇండియా కూటమి తననుతాను విస్తరించుకోవచ్చు. అయితే భాగస్వామ్యపక్షాలు గత లోక్‌సభ ఎన్నికల పాఠాన్ని నేర్చుకోవడంలోను, పరస్పరం ఇచ్చి పుచ్చుకోవడంలో విఫలమైన చిన్న పార్టీలు ఉనికిని అంతిమంగా లోక్‌సభ ఎన్నికలలో రెండు బృహత్ కూటములు ప్రభవించి కేంద్రంలో అధికారాన్ని బీజేపీ సంపూర్ణంగా స్వాయత్తం చేసుకోవడాన్ని నిరోధించి, ప్రత్యామ్నాయ రాజకీయ అవకాశాలను సృష్టిస్తాయి. తద్వారా లౌకికవాద, ప్రజాస్వామిక, గణతంత్రవాద భారత రాజ్యాంగం సుస్థిరంగా కొనసాగేందుకు దోహదం చేకూరుతుంది.

నరేంద్ర మోదీ గట్టిగా విశ్వసించారు. అయితే భారత ప్రజలు మరోలా ఆలోచించారు. 400కు పైగా సీట్లు కాదు కదా, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన సాధారణ మెజారిటీ కూడా ఆయనకు దక్కకుండా చేశారు. కేవలం 240 సీట్లు మాత్రమే ఇచ్చారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలపై విధిగా ఆధారపడక తప్పలేదు. 2024 నుంచి ఆయన చేస్తున్న ప్రయత్నాలన్నీ 2029 లోగా.. పోయిన బలాన్ని పునరుద్ధరించుకోవడానికి ఉద్దేశించినవే. రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు2026 పార్లమెంటు ఆమోదం పొందడంలో మోదీ ప్రభుత్వం విజయం సాధించి ఉంటే ఏమయ్యేదో ఊహించడం కష్టమేమీ కాదు. చట్ట సభలలో మహిళల ప్రాతినిధ్యం పెంపొందించే పేరిట డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన)ను అనుమతించి ఉండేవారు. ఎన్నికలలో బీజేపీ విజయావకాశాలకు తోడ్పడే విధంగా నియోజకవర్గాల సరిహద్దులను మార్చివేసి ఉండేవారు. ఈ చర్యలు దేశ పాలనలో దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యాన్ని గణనీయంగా తగ్గించివేసి ఉండేవి. మరీ ముఖ్యంగా, 2029లో ‘ఒకే దేశంఒకే ఎన్నిక’ భావనను అమలుపరిచేందుకు ఉద్దేశించిన బిల్లుతో సహా ఇతర రాజ్యాంగ సవరణ బిల్లులు అన్నిటికీ పార్లమెంటు ఆమోదం పొందడంలో మోదీ సర్కార్ సఫలమయి ఉండేది. 2024 సార్వత్రక ఎన్నికల వరకు ఎన్నికలలో విజయం సాధించేందుకు అవసరమైన శక్తియుక్తులు అన్నీ తనకు ఉన్నాయని బీజేపీ భావించేది. తొమ్మిది హిందీ భాషా రాష్ట్రాలలోను, గుజరాత్‌లోను మహా పటిష్ఠమైన పార్టీ సంస్థాగత యంత్రాంగం; హిందీ భాషకు మంచి ప్రాచుర్యమున్న మహారాష్ట్ర, పంజాబ్, జమ్మూ ప్రాంతంలోని పలు జిల్లాల్లో చెప్పుకోదగిన ప్రజాబలం; కొదవ లేని ఆర్థిక వనరులు; విధేయ గవర్నర్లు; ఆదేశాలను భయభక్తులతో పాటించే ప్రభుత్వ అధికారులు, దర్యాప్తు సంస్థల అనుకూలత; ఎటువంటి మినహాయింపులు లేని మీడియా మద్దతు; భారత ఎన్నికల సంఘం వ్యూహాత్మక మద్దతు, ప్రభుత్వానికి అనుకూలంగా సంయమనంతో వ్యవహరిస్తున్న న్యాయవ్యవస్థ... ఇంతకంటే ఒక అధికార పార్టీకి కావల్సినదేముంటుంది? బీజేపీకి సమకూరిన ఈ సంపూర్ణ శక్తిసామర్థ్యాలకు అవరోధాలుగా ఉన్నవి దక్షిణాది రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్. ‘ఒకే దేశం ఒకే ఎన్నిక’ బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభిస్తే ప్రతిపక్ష కూటమిలో చీలికలు వచ్చే అవకాశమున్నదని నేను భావిస్తున్నాను. కాంగ్రెస్‌తో పాటు ప్రాంతీయ పార్టీలు, ఒకే ఒక్క రాష్ట్రానికి పరిమితమైన పార్టీలు ప్రతిపక్ష కూటమిలో ఉన్నాయి. ఈ పార్టీలలో చాలా వాటికి పరస్పర విభేదాలు ఉన్నాయి. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలోను, స్థానిక స్వపరిపాలనా సంస్థల ఎన్నికలలోను అవి ఒక దానిపై ఒకటి పోటీ చేస్తుంటాయి. అదే సమయంలో, 2024లో మాదిరిగానే వచ్చే లోక్‌సభ ఎన్నికలలో కూడా అవి ఒక కూటమిగా సంఘటితమయ్యే అవకాశమున్నది. లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలకు (అంతిమంగా స్థానిక స్వపరిపాలనా సంస్థలకు) ఏకకాలంలో ఎన్నికలు జరిగిన పక్షంలో ప్రాంతీయ పార్టీలు ఏకమై ఒక కూటమిగా ఏర్పడి పోటీ చేయడం సాధ్యం కాకపోవచ్చు. అలా సంఘటితమై పోటీ చేస్తేనే లోక్‌సభ ఎన్నికలలో బీజేపీని ఓడించేందుకు వాటికొక అవకాశం లభిస్తుంది. అయితే ఏకకాలంలో ఎన్నికల నిర్వహణతో అటువంటి సదవకాశం ప్రాంతీయ పార్టీలకు ఉండదు. కనుకనే ఒకే దేశం ఒకే ఎన్నిక బిల్లు పార్లమెంటు ఆమోదం పొందేందుకు బీజేపీ అమిత ప్రాధాన్యమిస్తోంది. ఆరెస్సెస్ ఆకాంక్షిస్తున్న భారతదేశ నిర్మాణానికి ఆ చట్టం ఇతోధికంగా తోడ్పడగలదని బీజేపీ విశ్వసిస్తోంది. ప్రతిపక్షాలకు 2024 లోక్‌సభ ఎన్నికల పాఠమేమిటి? అనేక పార్టీలు ‘ఇండియా’ కూటమిగా సంఘటితమైనా భారతీయ జనతా పార్టీని ఓడించలేకపోయాయి. 240 సీట్లతో లోక్‌సభలో ఏకైక పెద్ద పక్షంగా బీజేపీ ఆవిర్భవించింది. భాగస్వామ్య పక్షాల పరస్పర సర్దుబాట్ల ద్వారా ఇండియా కూటమి తననుతాను విస్తరించుకోవచ్చు. అయితే భాగస్వామ్యపక్షాలు గత లోక్‌సభ ఎన్నికల పాఠాన్ని నేర్చుకోవడంలోను, పరస్పరం ఇచ్చి పుచ్చుకోవడంలో విఫలమైన చిన్న పార్టీలు ఉనికిని కోల్పోవచ్చు. అంతిమంగా లోక్‌సభ ఎన్నికలలో రెండు బృహత్ కూటములు సంపూర్ణంగా స్వాయత్తం చేసుకోవడాన్ని నిరోధించి, ప్రత్యామ్నాయ రాజకీయ అవకాశాలను సృష్టిస్తాయి. తద్వారా లౌకికవాద, ప్రజాస్వామిక, గణతంత్రవాద భారత రాజ్యాంగం సుస్థిరంగా కొనసాగేందుకు దోహదం చేకూరుతుంది.

## ఘనంగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన







**రుద్రవరం. పల్లె వెలుగు :**

మండల కేంద్రం రుద్రవరంలోని భాస్కర నందీశ్వర ఆలయంలో వెలసిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 14 వఆరాధన ఉత్సవాలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఏదుల బ్రహ్మానందరెడ్డి కుటుంబ సభ్యులు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామికి అభిషేకం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరాధన ఉత్సవాలకు హాజరైన భక్తులకు ఉదయం అల్పాహారము, మధ్యాహ్నం భోజన వసతి కల్పించారు.

## బొల్లవరంలో సమస్యలను పరిష్కరించండి



**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలం బొల్లవరం గ్రామంలోని మైనార్టీ కాలనీ కొత్త మసీదు వద్ద తాగునీటి పైపులైను పగిలి నీరు వృధాగా పోతుందని స్థానికులు తెలిపారు. ఇళ్లకు తాగునీరు సరిగ్గా అందడం లేదని వాపోతున్నారు. మసీదు పక్కనే వ్యర్థాలు వేయడంతో పాటు వాటిని అక్కడే కాలుస్తుండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు.గ్రామంలో పలు డ్రైనేజీ కాలువలు దుర్గంధం వెదజల్లుతున్నాయని, అధికారులు స్పందించకపోవడంతో పలు విమర్శలకు తావిస్తోంది. మండల అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి గ్రామోత్సవశీ కొలిమి గుండ్లలో పోటీలు

**కొలిమి గుండ్ల విలేకరి (పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్ మహేష్ :-**



*శ్రీ లక్ష్మీ నరసింహస్వామి (ప్రసన్న)*

కొలిమిగుండ్ల గ్రామంలో లక్ష్మీ నరసింహస్వామి తిరునాళ్ల సందర్భంగా పులివెందుల తెలుగుదేశం మండల అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సాంప్రదాయ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతిగా ₹25,116, ద్వితీయ బహుమతిగా ₹15,116, తృతీయ బహుమతిగా ₹10,116 నగదు బహుమతులు,ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమం ఏప్రిల్ 27, 2026 సాయంత్రం 7 గంటలకు ప్రారంభమై, ఏప్రిల్ 28న ముగియనుంది. పాల్గొనదలిచిన వారికి ఎంట్రీ ఫీజు ₹500 కాగా, క్రికెట్ బాల్ ఫీజు ₹200గా నిర్ణయించారు. గ్రామ ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. సంప్రదించవలసిన వారు: నాగ్ 7569737548 రమేష్ 9440040694 కమిటీ యాజమాన్యం పేర్కొన్నారు.

# ఆశ నిరాశల నడుమ ఇరాన్ అమెరికా చర్చలు



ఏప్రిల్ 26 (పల్లె వెలుగు )

అమెరికాఇరాన్ మధ్య కాల్పుల విరామం ఈ రోజు తో ముగియనున్నది. మరుసటి రోజు నుంచి అరేబియా సముద్ర జలాలలో ఉత్పన్నమయ్యే పరిణామాలు ఒక్క పశ్చిమాసియాపైనే కాకుండా... అమెరికాఇరాన్ మధ్య కాల్పుల విరామం ముగియనున్నది. మరుసటి రోజు (గురువారం) నుంచి అరేబియా సముద్ర జలాలలో ఉత్పన్నమయ్యే పరిణామాలు ఒక్క పశ్చిమాసియాపైనే కాకుండా సమస్త దేశాలపై ప్రభావం చూపుతాయనడంలో సందేహం లేదు.ఆశ నిరాశల నడుమ ఇరాన్అమెరికా చర్చలు అమెరికాఇరాన్ మధ్య కాల్పుల విరామం ఏప్రిల్ తో ముగియనున్నది. నుంచి అరేబియా సముద్ర జలాలలో ఉత్పన్నమయ్యే పరిణామాలు ఒక్క పశ్చిమాసియాపైనే కాకుండా... ఆశ నిరాశల నడుమ ఇరాన్అమెరికా చర్చలు అమెరికాఇరాన్ మధ్య కాల్పుల విరామం తో ముగియనున్నది. మరుసటి రోజు (గురువారం) నుంచి అరేబియా సముద్ర జలాలలో ఉత్పన్నమయ్యే పరిణామాలు ఒక్క పశ్చిమాసియాపైనే కాకుండా సమస్త దేశాలపై ప్రభావం చూపుతాయనడంలో సందేహం లేదు. ఈ ఏడాది ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్‌లు సంయుక్తంగా యుద్ధానికి దిగిన దరిమిలా నెలకొన్న సంక్షోభ పరిస్థితులలో ఇరాన్, అమెరికా మధ్య శాంతి చర్చలు జరగడమే విశేషం కాగా ఆ చర్చలు రెండోసారి జరిగేందుకూ అవకాశం ఉండడం ఒక ఆశాజనకమైన విషయం. అయితే ఇస్లామాబాద్‌లో జరిగే ఈ రెండో విడత చర్చలకు వెళ్లే ఉద్దేశం తమకు లేదని ఈ వ్యాసం రాస్తున్న సమయంలో కూడా ఇరాన్ అంటున్నది. అయినప్పటికీ, చైనా నుంచి వస్తున్న తమ నౌక నౌకదాన్ని దిగ్బంధం చేసిన అమెరికాపై ఇరాన్ ఎలాంటి ప్రతీకార చర్యలకు పాల్పడలేదు. ఆ దిగ్బంధం సందర్భంగా మరో చమురు నౌక కూడా అరేబియా సముద్రంలో అమెరికన్ యుద్ధ నౌకలను దాటి ఇరాన్ ప్రాదేశిక జలాలలోకి సురక్షితంగా చేరుకోవడాన్ని పరిశీలిస్తే, శాంతి చర్చలకు ఆస్కారముందనే భావన కలుగుతోంది. అమెరికా సైతం తాము శాంతి చర్చలకు సంసిద్ధమని ప్రకటించింది. అయితే ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు వ్యతిరేకంగా చేస్తున్న హెచ్చరికలు, బెదిరింపులు, కవ్వింపు వ్యాఖ్యలు శాంతి చర్చల పట్ల అమెరికా చిత్తశుద్ధిని శంకిస్తున్నాయి. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నాయకత్వంలో అమెరికా ప్రతినిధి బృందం ఇస్లామాబాద్‌కు బయలుదేరిందని ఒకసారి, బయలుదేరనున్నదని మరోసారి చెప్పడం ద్వారా ట్రంప్ మహాశయుడు చిత్ర విచిత్రంగా వ్యవహరిస్తున్నారు. దౌత్య మర్యాదలకు అనుగుణంగా ఇరాన్ వ్యవహరిస్తుండగా, పరస్పర పొంతన లేని ట్రంప్ ప్రకటనల కారణాన అంతర్జాతీయ సమాజంలో అమెరికా నవ్వులపాలవుతోంది. ట్రంప్ ఒక మతిస్థిమితం లేని వ్యక్తి అని నికరాగ్వా అధ్యక్షుడు ఓర్టేగా పరిహసించాడు. ఇస్లామాబాద్‌లో రెండోసారి శాంతి చర్చలు సఫలమైనా, విఫలమైనా దాని ప్రభావం సమస్త ప్రపంచంపై పడుతుంది. ఎత్తుకు పై ఎత్తులతో జరిగే ఈ రకమైన సంగ్రామాలలో విజేతలు, పరాజితులు ఎవరనేది స్పష్టంగా చెప్పడం అంత సులువు కాదు. అయితే ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త యుద్ధం పర్యవసానంగా ప్రపంచ సైనిక, రాజకీయ వ్యూహాలలో, మరీ ముఖ్యంగా ఇంధన, ఆర్థిక రంగాలలో పెనుమార్పులు అనివార్యమని ఇప్పటికే స్పష్టమయింది. ఈ యుద్ధం వలన పశ్చిమాసియా నుంచి చమురు ఎగుమతులకు సముద్ర మార్గాలలో ఎదురవుతోన్న అంతరాయం మూలంగా అంతర్జాతీయ విపణి మున్నెన్నడూ లేని రీతిలో ప్రతికూల ప్రభావానికి లోనవుతోంది. ప్రస్తుత పశ్చిమాసియా యుద్ధం చమురు చరిత్రలోనే అతి పెద్ద సంక్షోభం అని ప్రపంచ ఇంధన సంస్థ వ్యాఖ్యానించిందంటే పరిస్థితిని ఊహించుకోవచ్చు. చమురు ధరల పెరుగుదలతో అమెరికాతో సహా సమస్త దేశాలలో ద్రవ్యోల్బణం పెరిగిపోతోంది. ఏ దేశమూ ఈ విపత్కర పరిస్థితిని భరించగల స్థితిలో లేదు. ఈ యుద్ధంతో అమెరికా అగ్రరాజ్య ఆధిపత్యం బీటలు వారుతోంది. మధ్యప్రాచ్య దేశాలలో అమెరికా యుద్ధాలకు అండగా నిలుస్తూ వచ్చిన నాటో దేశాలు.. ఇరాన్ విషయంలో అమెరికాకు మద్దతు ఇచ్చేందుకు నిక్కచ్చిగా నిరాకరిస్తున్నాయి. చిరకాల మిత్ర దేశాల ఈ వైఖరిపై అధ్యక్షుడు ట్రంప్ బహిరంగంగా తన అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆయన నిస్సహాయత మారుతోన్న సమీకరణలకు సంకేతం. అమెరికా ఆత్మీయ దేశం ఇజ్రాయెల్ సైతం తన సంప్రదాయక మిత్ర (యూరోపియన్) రాజ్యాల మద్దతును క్రమేణా కోల్పోతోంది. ఇరాన్ యుద్ధంతో బంగ్లాదేశ్ నుంచి బ్రెజిల్ దాకా అన్ని దేశాలు పెట్రోల్, డీజిల్, ఎరువులు మొదలు ఔషధ ఉత్పాదక రసాయనాల వరకు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఇది గల్ఫ్, అరబ్బు దేశాల ప్రాముఖ్యాన్ని చాటి చెబుతోంది. ఇస్లామాబాద్‌లో మళ్లీ శాంతి చర్చలు జరుగుతాయా లేదా, జరిగినా ఫలప్రదమవుతాయా లేదా అనేది అటుంచితే చర్చలకు వేదిక కావడం ద్వారా పాకిస్థాన్ అన్ని విధాలా తన పలుకుబడిని పెంచుకున్నది. ట్రంప్ అస్మదీయుల వ్యాపార కార్యకలాపాలకు చేయూతనివ్వడం ద్వారానే శాంతి చర్చలకు పాకిస్థాన్ వేదిక అయిందన్నది ఎవరూ కొట్టివేయలేని వాస్తవం. అరబ్బు ప్రపంచంలో మసకబారిన తన ప్రతిష్ఠను పునరుద్ధరించుకోవడానికి ఈ శాంతి చర్చలు పాకిస్థాన్‌కు ఒక చక్కటి అవకాశం కల్పించాయి.ఇస్లామాబాద్‌లో మళ్లీ శాంతి చర్చలు జరుగుతాయా లేదా, జరిగినా ఫలప్రదమవుతాయా లేదా అనేది అటుంచితే చర్చలకు వేదిక కావడం ద్వారా పాకిస్థాన్ అన్ని విధాలా తన పలుకుబడిని పెంచుకున్నది. ట్రంప్ అస్మదీయుల వ్యాపార కార్యకలాపాలకు చేయూతనివ్వడం ద్వారానే శాంతి చర్చలకు పాకిస్థాన్ వేదిక అయిందన్నది ఎవరూ కొట్టివేయలేని వాస్తవం. ప్రతిష్ఠను పునరుద్ధరించుకోవడానికి ఈ శాంతి చర్చలు పాకిస్థాన్‌కు ఒక చక్కటి అవకాశం కల్పించాయి. చైనా మద్దతు, కీలక అరబ్ దేశాల, అమెరికా అండదండలతో పాటు ఇరాన్ తనను విశ్వసించడం కూడా పాకిస్థాన్‌కు బాగా కలిసివచ్చింది. ఏమైనా ఇరాన్ సంక్షోభం పాకిస్థాన్ ఉన్నతికి దోహదపడిందనేది భారత్‌కు ఒక చేదు నిజమే.

# ఆత్మవిశ్వాసంతో తప్పటడుగులు–దక్షిణాదికి ముందుంది ముప్పు

ఏప్రిల్ 26 (పల్లె వెలుగు )

క్షవరం అయితే గానీ వివరం తెలియదు అని అంటారు. ఈ విషయంలో ఏ ఒక్క రాజకీయ పార్టీ మినహాయింపు కాదు. వరుస విజయాల రుచి మరిగిన పార్టీలు మితిమీరిన ఆత్మవిశ్వాసంతో తప్పటడుగులు...సుదీర్ఘ కాలం పాలించిన కాంగ్రెస్ పార్టీకి ఎదురైన పరాభవాలు ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీకి కూడా అనుభవంలోకి వస్తున్నాయా? కేంద్ర పెద్దలు మితిమీరిన విశ్వాసంతో వ్యవహరించడం వల్ల గతంలో అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించిన మహిళా రిజర్వేషన్ బిల్లు కూడా శు క్రవారంనాడు లోక్‌సభలో వీగిపోయింది. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా ఏదో ఒక మ్యాజిక్ చేయకపోతారా అని ఎన్డీయే ఎంపీలు ఆశపడ్డారు. అంతకు మించి వారికి ఏమీ తెలియదు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లుల విషయంలో అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటుచేసి ప్రభుత్వ పెద్దలు తమ నిబద్ధతను వివరించి ఉండాల్సింది. అన్ని రాష్ట్రాలలో 50 శాతం సీట్లు పెరుగుతాయని చెప్పి ఆ మేరకు బిల్లులో మార్పులు చేసి ఉండవలసింది. అన్నీ సాధించుకోగలిగిన మోదీ–షా ద్వయం ఇప్పుడెందుకు వైఫల్యం చెందారు? అని ప్రశ్నించుకుంటే, మితిమీరిన ఆత్మవిశ్వాసమే కారణం అన్న సమాధానం లభిస్తుంది. క్షవరం అయితే గానీ వివరం తెలియదు అని అంటారు. ఈ విషయంలో ఏ ఒక్క రాజకీయ పార్టీ మినహాయింపు కాదు. వరుస విజయాల రుచి మరిగిన పార్టీలు మితిమీరిన ఆత్మవిశ్వాసంతో తప్పటడుగులు వేస్తుంటాయి. దేశాన్ని సుదీర్ఘ కాలం పాలించిన కాంగ్రెస్ పార్టీకి ఎదురైన పరాభవాలు ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీకి కూడా అనుభవంలోకి వస్తున్నాయా? రాజ్యాంగ సవరణ బిల్లుల ఆమోదానికి పార్లమెంటులో తగిన బలం లేకపోయినా డీలిమిటేషన్ బిల్లుతో మహిళా రిజర్వేషన్ బిల్లును జోడించిన ఎన్డీయే ప్రభుత్వానికి శుక్రవారంనాడు లోక్‌సభలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడంతో పాటు లోక్‌సభ, శాసనసభ సీట్లను 50 శాతం వరకు పెంచి 2029లో జమిలి ఎన్నికలకు శ్రీకారం చుట్టాలని ప్రధాని మోదీ తలపోశారు. తన హయాంలోనే ఇవన్నీ జరుగుతాయని ప్రధానమంత్రి వివిధ సందర్భాలలో అనధికారికంగా చెప్పుకొచ్చారు. ఎన్నికల్లో వరుస విజయాలతో జోరు మీదున్న బీజేపీ, ఈ విషయంలోనూ విజయం సాధిస్తుందని రాజకీయ విశ్లేషకులూ భావించారు. అయితే ఎక్కడో లెక్కలు తప్పాయి. ఆరంభంలోనే కేంద్ర ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. ఉద్దేశాలు మంచివే అయినా వాటి సాధనకు ప్రతిపక్షాల సహకారం అవసరం అని గుర్తించి ఉంటే బీజేపీకి ఈ పరిస్థితి ఎదురై ఉండేది కాదేమో! కేంద్ర పెద్దలు మితిమీరిన విశ్వాసంతో వ్యవహరించడం వల్ల గతంలో అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించిన మహిళా రిజర్వేషన్ బిల్లు కూడా శుక్రవారంనాడు లోక్‌సభలో వీగిపోయింది. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా ఏదో ఒక మ్యాజిక్ చేయకపోతారా అని ఎన్డీయే ఎంపీలు ఆశపడ్డారు. అంతకు మించి వారికి ఏమీ తెలియదు. ప్రధాని మోదీ శక్తియుక్తులపై వారికి ఉన్న ధీమా వల్ల రాజ్యాంగ సవరణ బిల్లులకు అవసరమైన మద్దతును ఎలా సమకూర్చుకోబోతున్నారు? అని ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు కూడా ప్రశ్నించలేదు. పేరుకు ఎన్డీయే కూటమి అయినా అక్కడ సమష్టి నిర్ణయాలకు తావు లేదు. విషయం ఏదైనా ప్రధాని మోదీ అనుకున్నదే జరుగుతోంది. దేశ రాజకీయాల్లోనే ఆయన ఇప్పుడు తిరుగులేని శక్తిగా ఉన్నందున స్వపక్షం గానీ, మిత్రపక్షాలు గానీ ప్రశ్నించే సాహసం చేయడంలేదు. డీలిమిటేషన్ బిల్లులో అన్ని రాష్ట్రాలలో 50 శాతం సీట్లు పెరుగుతాయని పేర్కొనలేదు. జనాభా ప్రాతిపదికన అని మాత్రమే బిల్లులో ప్రస్తావించారు. దీంతో దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని ప్రచారం జరిగింది. కేంద్ర ప్రభుత్వంలో కీలక భాగస్వామి అని అందరూ భావిస్తున్న తెలుగుదేశం పార్టీకి కూడా సదరు బిల్లులో ఏముందో తెలియని పరిస్థితి. ఈ నేపథ్యంలోనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర మంత్రులకు ఫోన్లు చేసి అన్ని రాష్ట్రాలలో 50 శాతం సీట్లు పెంచబోతున్న విషయం తెలుసుకున్నారు. నిజానికి 50 శాతం సీట్లు పెంచడం వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగదు. ఈ కారణంగా నిరసనలు సద్దుమణిగాయి. అయితే సభలో అవసరమైన మెజారిటీ లేనప్పుడు ఏకాభిప్రాయ సాధన ద్వారా బిల్లులకు ఆమోదం పొందడం ఆనవాయితీగా వస్తోంది. డీలిమిటేషన్‌కు రాజ్యాంగ సవరణ అవసరం అయినప్పుడు దానిపై అన్ని రాజకీయ పార్టీలనూ సంప్రదించి ఉండవలసింది. మహిళా రిజర్వేషన్ బిల్లును దానికి జోడించడం ద్వారా



మద్దతు ఇవ్వక తప్పని పరిస్థితి ఇండియా కూటమికి కల్పించవచ్చునని కేంద్ర పెద్దలు తలపోసి ఉంటారు. ఈ కారణంగానే ఏకపక్షంగా వ్యవహరించారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లుల విషయంలో అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటుచేసి ప్రభుత్వ పెద్దలు తమ నిబద్ధతను వివరించి ఉండాల్సింది. అన్ని రాష్ట్రాలలో 50 శాతం సీట్లు పెరుగుతాయని చెప్పి ఆ మేరకు బిల్లులో మార్పులు చేసి ఉండవలసింది. కారణం తెలియదు గానీ, ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమావేశం కూడా జరగలేదు. భారతీయ జనతా పార్టీ ఎంపీలకు కూడా ఏం జరగబోతున్నదో తెలియలేదు. అంతా మోదీషాలు చూసుకుంటారని వారు భావించారు. రాజ్యాంగ సవరణ బిల్లులను ఏకాభిప్రాయంతో ఆమోదింపజేసుకోవాలి. లేని పక్షంలో సభలో మూడింట రెండు వంతుల మెజారిటీ సమకూర్చుకోవాలి. ఈ రెండూ జరగకపోవడం వల్ల మహిళా రిజర్వేషన్ బిల్లుతో పాటు డీలిమిటేషన్ బిల్లు కూడా వీగిపోయింది. ఇది కేంద్ర ప్రభుత్వానికి తొలి ఓటమి. ఇంకా చెప్పాలంటే ఇదొక అపశకునం. ఈ టర్మ్‌లోనే చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడంతో పాటు డీలిమిటేషన్ చేసి 2029లో జమిలి ఎన్నికలకు శ్రీకారం చుట్టాలన్న ప్రధాని మోదీ సంకల్పం ఇప్పుడు ప్రశ్నార్థకం అయింది. ఈ పరిణామం ప్రతిపక్షాల విజయమా? అధికార కూటమి అపజయమా? అన్నది పక్కనపెడితే ప్రధాని మోదీ తలపోసిన మూడు అంశాలు వాంఛనీయమే. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలన్న ప్రయత్నాలు ఎప్పటి నుంచో జరుగుతున్నాయి. డీలిమిటేషన్ కోసం కూడా రాజకీయ పార్టీలు ఎదురుచూస్తున్నాయి. సీట్ల సంఖ్య పెరగాలని కోరుకుంటున్నాయి. జమిలి ఎన్నికలు కూడా దేశానికి అవసరమే. ఇందులో ప్రధాని మోదీకి రాజకీయ స్వార్థం ఉందా? అంటే ఉండవచ్చు. ఏ రాజకీయ పార్టీ అయినా స్వీయ రాజకీయ ప్రయోజనాలను వద్దనుకోదు కదా? అయితే ఇప్పటివరకు అనుకున్నవి అన్నీ సాధించుకోగలిగిన మోదీషా ద్వయం ఇప్పుడెందుకు వైఫల్యం చెందారు? అని ప్రశ్నించుకుంటే, మితిమీరిన ఆత్మవిశ్వాసమే కారణం అన్న సమాధానం లభిస్తుంది. రాజకీయంగా ఇప్పటివరకు వారి పాచికలన్నీ పారాయి. రాజ్యసభలో తగిన సంఖ్యా బలం లేకపోయినా అనేక బిల్లులకు ఆమోదం పొందగలిగారు. ఇప్పుడు రాజ్యాంగ సవరణ బిల్లుల విషయంలోనే అనూహ్యంగా ఎదురుదెబ్బ తగిలింది. స్వపక్షంలోనే కాకుండా భాగస్వామ్య పక్షాలలో కూడా వారిరువురి ప్రతిష్ఠకు ఇదొక మచ్చగా నిలుస్తుంది. ఇంతకూ ఈ పరిస్థితి ఎందుకు ఎదురైంది అని ప్రశ్నించుకుంటే, జాతీయ స్థాయిలో కూడా ఏకపక్ష నిర్ణయాలకు దారులు వేయడమే కారణం అని తెలుస్తోంది. రాజకీయ పార్టీలలో వ్యక్తి ఆరాధన పెరిగిపోతున్నది. వ్యక్తి ఆరాధన కారణంగానే కాంగ్రెస్ పార్టీకి ప్రస్తుత దుస్థితి దాపురించింది. సమష్టి నిర్ణయాలకు తావు లేకుండా, భిన్నాభిప్రాయాలను ప్రోత్సహించకుండా ఆ కుటుంబం అనుకున్నదే ఫైనల్ అన్నట్టుగా పార్టీ నడిచింది. ఫలితంగా కాంగ్రెస్ బలహీనపడుతూ వచ్చింది. భారతీయ జనతా పార్టీలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉండేది. సమష్టి నాయకత్వం ఉండేది. పార్టీని సరైన మార్గంలో నడిపించడం కోసం ఆరెస్సెస్ వంటి సంస్థలు ఉండనే ఉన్నాయి. అయితే నరేంద్ర మోదీ, అమిత్ షా ప్రాబల్యం పెరగడం మొదలయ్యాక బీజేపీలో కూడా పరిస్థితులు మారిపోయాయి. కాంగ్రెస్ బాటలోనే వ్యక్తి ఆరాధన మొదలైంది. పార్టీని మించి ప్రధాని మోదీ ఎదిగిపోయారు. ఆయన అనుకున్నదే పార్టీ నిర్ణయంగా చెలామణి అవుతూ వస్తోంది. నంబర్ వన్, నంబర్ టూ తర్వాత ఆ పార్టీలో ఎవరికీ ప్రాధాన్యం లేదన్న అభిప్రాయం సర్వత్రా వ్యాపించింది. ఇందుకు అనుగుణంగా పార్టీపరంగానూ, ప్రభుత్వపరంగానూ నిర్ణయాలన్నీ వారిద్దరి కనుసన్నల్లోనే జరుగుతూ వచ్చాయి. పార్టీ వ్యవస్థ, ప్రభుత్వ వ్యవస్థ కూడా ఇందుకు అలవాటు పడిపోయాయి. ఏ ఎన్నిక జరిగినా పార్టీని గెలిపించే బాధ్యతను వారిరువురే చేపట్టారు. ఫలితంగా సొంతంగా ఆలోచించడం అనే ప్రక్రియకు బీజేపీ నాయకులు స్వస్తి చెప్పారు. మంచైనా చెడైనా ప్రధాని మోదీయే చూసుకుంటారులే అనే అభిప్రాయానికి వచ్చారు. ఈ కారణంగానే డీలిమిటేషన్ వంటి రాజ్యాంగ సవరణ బిల్లుకు అవసరమైన మద్దతు ఎలా సమకూర్చుకోబోతున్నారని స్వపక్షంవారు గానీ, మిత్రపక్షాలు గానీ ప్రశ్నించలేదు. ప్రధాని మోదీ చెబుతున్నారు కనుక డీలిమిటేషన్ జరిగితే చట్టసభల్లో సీట్లు పెరుగుతాయని, మహిళలకు రిజర్వేషన్లు వస్తాయని, 2029లో జమిలి ఎన్నికలు జరుగుతాయని అందరూ నమ్మేశారు. ప్రతిపక్షాల సహకారం లేకుండా ఇదెలా సాధ్యం? అన్న సందేహం ఒక్కరికి కూడా రాలేదు. ప్రధాని మోదీ అనుకుంటే చేసి తీరుతారు అన్న భరోసా ఏర్పడటంతో జమిలి ఎన్నికలకు కూడా రాజకీయ పార్టీలు సిద్ధపడిపోయాయి. ఈ నేపథ్యంలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోవడం ఎన్డీయేకు షాకింగ్ పరిణామం. తొలి అవమానం సమష్టి నాయకత్వం లేకపోయినా సమష్టి నిర్ణయాలన్నా ఉండాలి. అలా జరగనప్పుడు ఫలితాలు ఇలాగే ఉంటాయి. ఇప్పుడు ఈ పరిస్థితిని మోదీషాలు ఎలా అధిగమిస్తారో చూడాలి. చట్టసభలలో తగిన సంఖ్యా బలం లేని సందర్భాలలో గతంలో ప్రభుత్వాలు ప్రతిపక్షాల సహకారం తీసుకొనేవి. తమ లక్ష్యాలను వివరించి నచ్చజెప్పేవి. కేంద్ర ప్రభుత్వానికి తాజా పరిణామం ఒకరకంగా అవమానమే. ప్రధాని మోదీ భావిస్తున్నట్టు మహిళా రిజర్వేషన్ బిల్లుతో పాటు డీలిమిటేషన్, జమిలి ఎన్నికలకు రంగం సిద్ధం కావాలంటే ప్రతిపక్షాల సహకారం తీసుకోవలసిందే. డీలిమిటేషన్ ఇప్పుడు జరగని పక్షంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్నట్టుగా 2026 జనాభా ప్రాతిపదికనే తర్వాత డీలిమిటేషన్ జరుగుతుంది. అదే జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు పార్లమెంటులో ప్రాతినిధ్యం తగ్గిపోతుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్, ఒడిశా రాష్ట్రాలు 35 సీట్ల వరకు కోల్పోయే ప్రమాదం ఉంది. అదే సమయంలో ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, బిహార్ రాష్ట్రాల సీట్లు అధికంగా పెరుగుతాయి. ఇలా జరిగితే డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకించిన దక్షిణాది రాష్ట్రాల ఎంపీలు తమ గొయ్యి తామే తీసుకున్నట్టు అవుతుంది. ప్రస్తుత బిల్లు ఆమోదం పొందివుంటే ఈ నష్టం తప్పి ఉండేది. ఉత్తరాదిన సీట్లు అదనంగా పెరగడం భారతీయ జనతా పార్టీకి లాభం అన్నది విస్మరించకూడదు. అన్ని రాష్ట్రాలలో ఒకే తీరుగా 50 శాతం సీట్లు పెరిగితే ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగదు. దక్షిణాది రాష్ట్రాలకు చెందిన పార్టీలు ఇప్పటికైనా చొరవ తీసుకొని 50 శాతం సీట్లు అదనంగా పొందడానికి అవసరమైన మద్దతును కేంద్రానికి ఇవ్వడం మంచిది. భారతీయ జనతా పార్టీ కూడా ప్రస్తుత ధోరణికి స్వస్తి చెప్పి ప్రతిపక్షాలకు, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి నచ్చజెప్పే ప్రయత్నం చేయాలి. ఏకాభిప్రాయ సాధనకు ప్రయత్నించడం ద్వారా రాజ్యాంగ సవరణ బిల్లులకు ఆమోదం పొందడానికి కృషి చేయాలి. పార్లమెంటు పరిష్కరించవలసిన ఈ సమస్యకు వీధుల్లో ఆందోళన చేయడం వల్ల పరిష్కారం లభించదు. ప్రతిపక్షాలను ప్రజల ముందు దోషులుగా నిలబెట్టడం వల్ల సమస్య ఏ మాత్రం పరిష్కారం కాదు. ఎన్టీఆర్ నుంచి కేసీఆర్ దాకా.. ఏ పార్టీలో అయినా ఏక వ్యక్తి ఆధిపత్యం వల్ల అనర్థాలే అనుభవంలోకి వస్తాయి. తెలుగునాట ప్రధాన రాజకీయ పార్టీలు కూడా ఇందుకు మినహాయింపు కాదు. ప్రాంతీయ పార్టీల ఆవిర్భావం తర్వాత రాజకీయాలలో వ్యక్తి ఆరాధన పెరిగింది. తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేసిన ఎన్టీఆర్‌ను పార్టీ శ్రేణులు కర్త, కర్మ, క్రియగా భావించేవారు. ఆయన కూడా నాతో పుట్టిన పార్టీ నాతోనే పోతుంది అనేవారు. అనేక సందర్భాలలో ఆయన ఏకపక్ష నిర్ణయాలు తీసుకొనేవారు. అవన్నీ పార్టీకి నష్టం చేశాయి. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కొంతకాలం పాటు ఐఏఎస్ అధికారి యూబీ రాఘవేంద్రరావు ముఖ్య కార్యదర్శిగా పనిచేశారు. ఆయన ఉన్నంతవరకు ఎన్టీఆర్ తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా చాకచక్యంగా నిలువరించేవారు. దురదృష్టవశాత్తు విజయవాడలో మార్నింగ్ వాక్‌కు వెళ్లిన ఆయన రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆ తర్వాత ఎన్టీఆర్‌కు తగిన సలహాలు సూచనలు ఇవ్వగలిగిన అధికారి లభించలేదు. ఈ నేపథ్యంలోనే మంత్రి మండలి సమావేశం వివరాలు లీక్ చేస్తున్నారని చెప్పి 31 మంది మంత్రులను ఎన్టీఆర్ ఒక్క కలం పోటుతో తొలగించారు. ఆ తర్వాత రెండు మూడు వారాల పాటు క్యాబినెట్ లేకుండా ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని నడిపారు. దీనిపై ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడింది. ఎన్టీఆర్ నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు నిర్ధారణకు వచ్చారు. ఫలితంగా 1989 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఓడించారు. సమష్టి ఆలోచనలకు తావు లేనందున ఎన్టీఆర్ అంతటివాడు కూడా ఫలితం అనుభవించక తప్పలేదు. ఆ తర్వాత 19992004 మధ్య చంద్రబాబు కూడా ఏకపక్షంగా వ్యవహరించారు. విద్యుత్ సంస్కరణలు అని చెప్పి విద్యుత్ చార్జీలను అడ్డగోలుగా పెంచేశారు. ప్రజా వ్యతిరేకతను గుర్తించి పెంచిన చార్జీలను కొంత మేరకు తగ్గించినా 2004 ఎన్నికల్లో చంద్రబాబు ఓడిపోవడానికి అదే ప్రధాన కారణమని కూడా చెప్పవచ్చు.

# ఐటీ రంగంలో 'మేధా' శిఖరాలపై భారత్

ఏప్రిల్ 26 (పల్లె వెలుగు )

ఐటీ రంగంలో భారతీయ ప్రతిభ సాధిస్తోన్న పురోగతి అద్భుతమైనది. భారత్‌కు ఉన్న 'విశ్వగురు' అన్న ప్రఖ్యాతిని అది సార్థకం చేస్తోంది. ఆ సాంకేతికత అధునాతన వికాసంలో యువ భారతీయుల విజయాల ఆలంబనతో దేశ ప్రతిష్ఠను మరింతగా ఇనుమడింపచేసేందుకు... ఐటీ రంగంలో భారతీయ ప్రతిభ సాధిస్తోన్న పురోగతి అద్భుతమైనది. భారత్‌కు ఉన్న 'విశ్వగురు' అన్న ప్రఖ్యాతిని అది సార్థకం చేస్తోంది. ఆ సాంకేతికత అధునాతన వికాసంలో యువ భారతీయుల విజయాల ఆలంబనతో దేశ ప్రతిష్ఠను మరింతగా ఇనుమడింపచేసేందుకు భారతీయ దౌత్యవేత్తలు అపూర్వ కృషి చేస్తున్నారు. నవ నవీన సాంకేతికత కృత్రిమ మేధ (ఏఐ) బహుముఖీన ప్రభావంపై ఇటీవల న్యూఢిల్లీలో నిర్వహించిన అయిదు రోజుల అంతర్జాతీయ సదస్సు ఆ కృషిలో భాగమే. అమెరికా, యూరోపియన్ దేశాలను ఎంతగా ఆకర్షించిందో, అరబ్ దేశాలను, లాటిన్ అమెరికాను, ఆఫ్రికా దేశాలనూ అంతగా ఆకర్షించిన విశిష్ట సదస్సు అది. కొన్ని కారణాలతో మనతో ఎడమొహం పెడమొహంగా ఉంటున్న కెనడాతో పాటు, ఐటీ, ఏఐలలో చాలా ముందంజలో ఉన్న దేశాలు కూడా భారత్ ఆహ్వానాన్ని మన్నించి న్యూఢిల్లీ సదస్సులో పాల్గొన్నాయి. అధునాతన సాంకేతికతల అభివృద్ధిలో భారత సామర్థ్యంపై ప్రపంచ దేశాలకు పరిపూర్ణ విశ్వాసం ఉన్నదనడానికి 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్2026' ఒక తిరుగులేని తార్కాణం. ఇటువంటి సదస్సులలో గల్ఫ్ దేశాల రాచకుటుంబీకులు పాల్గొనడం చాలా అరుదు. గల్ఫ్‌లో అత్యధిక డేటా సెంటర్లు నిర్వహిస్తూ, వాటి సామర్థ్యాన్ని మరింతగా పెంపొందించడానికి ప్రయత్నిస్తోన్న యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ పక్షాన అబుదాబి యువరాజు షేక్ ఖాలీద్ ఈ న్యూఢిల్లీ సదస్సులో పాల్గొన్నారు. సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ యూఏఈ యువరాజుకు స్వాగతం పలుకగా, ప్రధాని మోదీ ఆయన గౌరవార్థం విందు ఇచ్చారు. సౌదీ అరేబియా ఉన్నతాధికార వర్గాలు కూడా ఈ సదస్సులో పాల్గొన్నాయి. ఈ ఏఐ సదస్సును విజయవంతం చేసేందుకు భారత విదేశాంగ శాఖ అధికారులు రేయింబవళ్ళు కష్టపడ్డారు. కొన్ని విషయాలకు సంబంధించి, ఆహ్వానితులు అడిగిన సమాచారం ఇవ్వడానికి నిజాయితీగా శ్రమించారు. ఆ సందర్భంలో తెలుగు రాష్ట్రాల అధికార వర్గాలను కూడా భారత దౌత్యవేత్తలు సంప్రదించిన విషయం కొందరికి మాత్రమే తెలుసు. అగ్ర రాజ్యాలు, యూరోపియన్ యూనియన్, ఐక్యరాజ్యసమితి, ప్రపంచ బ్యాంకులతో పాటు గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్ మొదలైన టెక్ దిగ్గజాలు పాల్గొన్న ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌తో భారత్ యశోచంద్రికలు మరింతగా విరాజిల్లాయి. బ్రిటన్, దక్షిణ కొరియా, ఫ్రాన్స్‌లు మాత్రమే ఇప్పటివరకు అంతర్జాతీయ ఏఐ సదస్సులు నిర్వహించాయి. ఆ మూడు దేశాల్లో సదస్సుల కంటే న్యూఢిల్లీ సదస్సే బాగా విజయవంతమయింది. రానున్న కాలంలో కృత్రిమ మేధస్సు రంగానికి దిశానిర్దేశం చేసే స్థాయిలో ఈ సదస్సు జరిగిందనడంలో అతిశయోక్తి లేదు. పారిస్ సదస్సులో అనేక అంశాలపై ఏకాభిప్రాయం కుదరకపోవడంతో అమెరికా, బ్రిటన్‌లు పారిస్ డిక్లరేషన్‌లో భాగస్వాములు అయ్యేందుకు నిరాకరించాయి. అయితే న్యూఢిల్లీ డిక్లరేషన్‌పై ఎటువంటి అభ్యంతరాలు లేకుండా ఆ రెండు దేశాలు సైతం సంతకం చేశాయి. సదస్సులో భాగంగా జరిగిన 500 గోష్ఠులలో అమెరికా, ఫ్రాన్స్, చైనా, బ్రిటన్ సహా 88 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. భవిష్యత్తులో కీలక భూమిక వహించనున్న కృత్రిమ మేధస్సు రంగం కేవలం కొందరి చేతులలో కేంద్రీకృతం కాకుండా ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాలని, తప్పుడు సమాచార వ్యాప్తి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని న్యూఢిల్లీ డిక్లరేషన్ కోరింది. ఈ నవీన సాంకేతికతను ప్రపంచ దేశాల ఆర్థికాభివృద్ధికి ఒక చోదక శక్తిగా మార్చాలని భారత్ పిలుపునిచ్చింది. తద్వారా భారత్ తన నాయకత్వపు దార్శనికతను స్ఫూర్తిదాయకంగా వెల్లడించింది. బహు భాషలు విలసిల్లుతోన్న భారత్‌లో ప్రతి భారతీయుడూ ఏఐని తన మాతృభాషలో వినియోగించుకునేందుకు వీలుగా 'సర్వం' పేర ఆవిష్కృతమైన భారతీయ భాషల విధానం (ఎల్.ఎల్.ఎం, ఎస్.ఎల్.ఎం) ప్రపంచానికి ఒక దిక్సూచిగా నిలిచింది. 'కృత్రిమ మేధస్సు రూపకల్పన, అభివృద్ధి భారత్‌లో జరిగినా వాటి ఫలాలు, ప్రయోజనాలు సమస్త దేశాలకు చెందుతాయని' ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. ఆయన గంభీరవాణి ఇంట కంటే బయటే ఎక్కువగా ప్రతిధ్వనించింది. కనుకనే దేశంలోకి భారీ పెట్టుబడులు వెల్లువెత్తాయి అనేది ఇక్కడ గమనార్హం. కృత్రిమ మేధస్సు పనితీరు, దాని




విధి విధానాలు ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా బాలారిష్టాల దశలో ఉన్నాయి. ఇందుకు భారత్ మినహాయింపు కాదు. కృత్రిమ మేధస్సు, డేటా సెంటర్లకు అవసరమైన నీటి లభ్యత, స్థల సేకరణ, ఇతర మౌలిక ఆవశ్యకతలపై ఆశాజనక చర్చ జరగలేదు. అదే విధంగా ఏఐతో కొత్త ఉద్యోగాల సృష్టి, ఉన్న ఉద్యోగాలకు ముప్పు వాటిల్లే అవకాశాలను కూడా సదస్సు విస్మరించింది. కృత్రిమ మేధస్సును ప్రోత్సహించడంలో భాగంగా పలు ప్రైవేటు సంస్థలు కూడా న్యూఢిల్లీ సదస్సులో పాల్గొన్నాయి. వాటిలో ఒక ప్రైవేట్ విశ్వవిద్యాలయం కూడా ఉన్నది. చైనాలో రూపొందిన ఒక మర కుక్కను తమ స్వంత ఆవిష్కరణగా ఆ ప్రైవేట్ విశ్వవిద్యాలయం ప్రకటించుకుని అభాసుపాలైంది. సదరు ప్రైవేటు విశ్వవిద్యాలయ మహిళా ప్రతినిధి తమ తప్పును కప్పిపుచ్చుకునేందుకు చేసిన వాదనలతో అసలు వంచన రచ్చకెక్కింది. ఇది ముమ్మాటికీ దగా అనడంలో సందేహమేమీ లేదు. విషయం తెలిసిన వెంటనే అధికారులు ఆ మరకుక్కను ప్రాంగణం నుంచి తొలగించి తమ బాధ్యతను నిర్వర్తించారు, అయితే అప్పటికే దానిపై ఎంతో రభస జరిగిపోయింది. ప్రాంగణం వద్ద కాంగ్రెస్ కార్యకర్తల అర్ధనగ్న ప్రదర్శన భారత్ పేరు ప్రతిష్ఠలకు మచ్చగా మిగిలిపోయింది. ఏదేమైనా, అంతర్జాతీయంగా భారత్ కీర్తిని ఇనుమడింపజేసిన 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్2026'ను దేశీయంగా రచ్చకీడ్చడం జాతి ప్రయోజనాలకు అనుగుణంగా రూపొందుతున్న విదేశాంగ విధానానికి విఘాతం కలిగించడమే. న్యూఢిల్లీ సదస్సే బాగా విజయవంతమయింది. రానున్న కాలంలో కృత్రిమ మేధస్సు రంగానికి దిశానిర్దేశం చేసే స్థాయిలో ఈ సదస్సు జరిగిందనడంలో అతిశయోక్తి లేదు. పారిస్ సదస్సులో అనేక అంశాలపై ఏకాభిప్రాయం కుదరకపోవడంతో అమెరికా, బ్రిటన్‌లు పారిస్ డిక్లరేషన్‌లో భాగస్వాములు అయ్యేందుకు నిరాకరించాయి. అయితే న్యూఢిల్లీ డిక్లరేషన్‌పై ఎటువంటి అభ్యంతరాలు లేకుండా ఆ రెండు దేశాలు సైతం సంతకం చేశాయి. సదస్సులో భాగంగా జరిగిన 500 గోష్ఠులలో అమెరికా, ఫ్రాన్స్, చైనా, బ్రిటన్ సహా 88 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. భవిష్యత్తులో కీలక భూమిక వహించనున్న కృత్రిమ మేధస్సు రంగం కేవలం కొందరి చేతులలో కేంద్రీకృతం కాకుండా ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాలని, తప్పుడు సమాచార వ్యాప్తి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని న్యూఢిల్లీ డిక్లరేషన్ కోరింది. ఈ నవీన సాంకేతికతను ప్రపంచ దేశాల ఆర్థికాభివృద్ధికి ఒక చోదక శక్తిగా మార్చాలని భారత్ పిలుపునిచ్చింది. తద్వారా భారత్ తన నాయకత్వపు దార్శనికతను స్ఫూర్తిదాయకంగా వెల్లడించింది. బహు భాషలు విలసిల్లుతోన్న భారత్‌లో ప్రతి భారతీయుడూ ఏఐని తన మాతృభాషలో వినియోగించుకునేందుకు వీలుగా 'సర్వం' పేర ఆవిష్కృతమైన భారతీయ భాషల విధానం (ఎల్.ఎల్.ఎం, ఎస్.ఎల్.ఎం) ప్రపంచానికి ఒక దిక్సూచిగా నిలిచింది. 'కృత్రిమ మేధస్సు రూపకల్పన, అభివృద్ధి భారత్‌లో జరిగినా వాటి ఫలాలు, ప్రయోజనాలు సమస్త దేశాలకు చెందుతాయని' ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. ఆయన గంభీరవాణి ఇంట కంటే బయటే ఎక్కువగా ప్రతిధ్వనించింది. కనుకనే దేశంలోకి భారీ పెట్టుబడులు వెల్లువెత్తాయి అనేది ఇక్కడ గమనార్హం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. ఆయన గంభీరవాణి ఇంట కంటే బయటే ఎక్కువగా ప్రతిధ్వనించింది. కృత్రిమ మేధస్సు పనితీరు, దాని విధి విధానాలు ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా బాలారిష్టాల దశలో ఉన్నాయి. ఇందుకు భారత్ మినహాయింపు కాదు.రూపకల్పన, అభివృద్ధి భారత్‌లో జరిగినా వాటి ఫలాలు, ప్రయోజనాలు సమస్త దేశాలకు చెందుతాయని' ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. ఆయన గంభీరవాణి ఇంట కంటే బయటే ఎక్కువగా ప్రతిధ్వనించింది. కనుకనే దేశంలోకి భారీ పెట్టుబడులు వెల్లువెత్తాయి అనేది ఇక్కడ గమనార్హం. కృత్రిమ మేధస్సు పనితీరు, దాని విధి విధానాలు ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా బాలారిష్టాల దశలో ఉన్నాయి. ఇందుకు భారత్ మినహాయింపు కాదు. కృత్రిమ మేధస్సు, డేటా సెంటర్లకు అవసరమైన నీటి లభ్యత, స్థల సేకరణ, ఇతర మౌలిక ఆవశ్యకతలపై ఆశాజనక చర్చ జరగలేదు. అదే విధంగా ఏఐతో

కొత్త ఉద్యోగాల సృష్టి, ఉన్న ఉద్యోగాలకు ముప్పు వాటిల్లే అవకాశాలను కూడా సదస్సు విస్మరించింది. కృత్రిమ మేధస్సును ప్రోత్సహించడంలో భాగంగా పలు ప్రైవేటు సంస్థలు కూడా న్యూఢిల్లీ సదస్సులో పాల్గొన్నాయి. వాటిలో ఒక ప్రైవేట్ విశ్వవిద్యాలయం కూడా ఉన్నది. చైనాలో రూపొందిన ఒక మర కుక్కను తమ స్వంత ఆవిష్కరణగా ఆ ప్రైవేట్ విశ్వవిద్యాలయం ప్రకటించుకుని అభాసుపాలైంది. సదరు ప్రైవేటు విశ్వవిద్యాలయ మహిళా ప్రతినిధి తమ తప్పును కప్పిపుచ్చుకునేందుకు చేసిన వాదనలతో అసలు వంచన రచ్చకెక్కింది. ఇది ముమ్మాటికీ దగా అనడంలో సందేహమేమీ లేదు. విషయం తెలిసిన వెంటనే అధికారులు ఆ మరకుక్కను ప్రాంగణం నుంచి తొలగించి తమ బాధ్యతను నిర్వర్తించారు, అయితే అప్పటికే దానిపై ఎంతో రభస జరిగిపోయింది. ప్రాంగణం వద్ద కాంగ్రెస్ కార్యకర్తల అర్ధనగ్న ప్రదర్శన భారత్ పేరు ప్రతిష్ఠలకు మచ్చగా మిగిలిపోయింది. ఏదేమైనా, అంతర్జాతీయంగా భారత్ కీర్తిని ఇనుమడింపజేసిన 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్2026'ను దేశీయంగా రచ్చకీడ్చడం జాతి ప్రయోజనాలకు అనుగుణంగా రూపొందుతున్న విదేశాంగ విధానానికి విఘాతం కలిగించడమే. న్యూఢిల్లీ సదస్సే బాగా విజయవంతమయింది. రానున్న కాలంలో కృత్రిమ మేధస్సు రంగానికి దిశానిర్దేశం చేసే స్థాయిలో ఈ సదస్సు జరిగిందనడంలో అతిశయోక్తి లేదు. పారిస్ సదస్సులో అనేక అంశాలపై ఏకాభిప్రాయం కుదరకపోవడంతో అమెరికా, బ్రిటన్‌లు పారిస్ డిక్లరేషన్‌లో భాగస్వాములు అయ్యేందుకు నిరాకరించాయి. అయితే న్యూఢిల్లీ డిక్లరేషన్‌పై ఎటువంటి అభ్యంతరాలు లేకుండా ఆ రెండు దేశాలు సైతం సంతకం చేశాయి. సదస్సులో భాగంగా జరిగిన 500 గోష్ఠులలో అమెరికా, ఫ్రాన్స్, చైనా, బ్రిటన్ సహా 88 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. భవిష్యత్తులో కీలక భూమిక వహించనున్న కృత్రిమ మేధస్సు రంగం కేవలం కొందరి చేతులలో కేంద్రీకృతం కాకుండా ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాలని, తప్పుడు సమాచార వ్యాప్తి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని న్యూఢిల్లీ డిక్లరేషన్ కోరింది. ఈ నవీన సాంకేతికతను ప్రపంచ దేశాల ఆర్థికాభివృద్ధికి ఒక చోదక శక్తిగా మార్చాలని భారత్ పిలుపునిచ్చింది. తద్వారా భారత్ తన నాయకత్వపు దార్శనికతను స్ఫూర్తిదాయకంగా వెల్లడించింది. బహు భాషలు విలసిల్లుతోన్న భారత్‌లో ప్రతి భారతీయుడూ ఏఐని తన మాతృభాషలో వినియోగించుకునేందుకు వీలుగా 'సర్వం' పేర ఆవిష్కృతమైన భారతీయ భాషల విధానం (ఎల్.ఎల్.ఎం, ఎస్.ఎల్.ఎం) ప్రపంచానికి ఒక దిక్సూచిగా నిలిచింది. 'కృత్రిమ మేధస్సు రూపకల్పన, అభివృద్ధి భారత్‌లో జరిగినా వాటి ఫలాలు, ప్రయోజనాలు సమస్త దేశాలకు చెందుతాయని' ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. ఆయన గంభీరవాణి ఇంట కంటే బయటే ఎక్కువగా ప్రతిధ్వనించింది. కనుకనే దేశంలోకి భారీ పెట్టుబడులు వెల్లువెత్తాయి అనేది ఇక్కడ గమనార్హం. కృత్రిమ మేధస్సు పనితీరు, దాని విధి విధానాలు ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా బాలారిష్టాల దశలో ఉన్నాయి. ఇందుకు భారత్ మినహాయింపు కాదు. కృత్రిమ మేధస్సు, డేటా సెంటర్లకు అవసరమైన నీటి లభ్యత, స్థల సేకరణ, ఇతర మౌలిక ఆవశ్యకతలపై ఆశాజనక చర్చ జరగలేదు. అదే విధంగా ఏఐతో కొత్త ఉద్యోగాల సృష్టి, ఉన్న ఉద్యోగాలకు ముప్పు వాటిల్లే అవకాశాలను కూడా సదస్సు విస్మరించింది. కృత్రిమ మేధస్సును ప్రోత్సహించడంలో భాగంగా పలు ప్రైవేటు సంస్థలు కూడా న్యూఢిల్లీ సదస్సులో పాల్గొన్నాయి. వాటిలో ఒక ప్రైవేట్ విశ్వవిద్యాలయం కూడా ఉన్నది. చైనాలో రూపొందిన ఒక మర కుక్కను తమ స్వంత ఆవిష్కరణగా ఆ ప్రైవేట్ విశ్వవిద్యాలయం ప్రకటించుకుని అభాసుపాలైంది. సదరు ప్రైవేటు విశ్వవిద్యాలయ మహిళా ప్రతినిధి తమ తప్పును కప్పిపుచ్చుకునేందుకు చేసిన వాదనలతో అసలు వంచన రచ్చకెక్కింది. ఇది ముమ్మాటికీ దగా అనడంలో సందేహమేమీ లేదు. విషయం తెలిసిన వెంటనే అధికారులు ఆ మరకుక్కను ప్రాంగణం నుంచి తొలగించి తమ బాధ్యతను నిర్వర్తించారు, అయితే అప్పటికే దానిపై ఎంతో రభస జరిగిపోయింది. ప్రాంగణం వద్ద కాంగ్రెస్ కార్యకర్తల అర్ధనగ్న ప్రదర్శన భారత్ పేరు ప్రతిష్ఠలకు మచ్చగా మిగిలిపోయింది. ఏదేమైనా, అంతర్జాతీయంగా భారత్ కీర్తిని ఇనుమడింపజేసిన 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్2026'ను దేశీయంగా రచ్చకీడ్చడం జాతి ప్రయోజనాలకు అనుగుణంగా రూపొందుతున్న విదేశాంగ విధానానికి విఘాతం కలిగించడమే.

# పతనమవుతున్న డాలర్ వైభవం

ఏప్రిల్ 26 (పల్లె వెలుగు )




అమెరికాపై ప్రపంచ దేశాలు క్రమేణా విశ్వాసాన్ని కోల్పోతున్నాయి. సుంకాలు, ఆంక్షలతో సకల దేశాలను బెదిరించడం మొదలుపెట్టిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై యుద్ధానికి వెళ్లి...అమెరికాపై ప్రపంచ దేశాలు క్రమేణా విశ్వాసాన్ని కోల్పోతున్నాయి. సుంకాలు, ఆంక్షలతో సకల దేశాలను బెదిరించడం మొదలుపెట్టిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై యుద్ధానికి వెళ్లి అనూహ్య ఉపద్రవాలను కొనితెచ్చుకుంటున్నాడు. స్వదేశంలోను, విశాల ప్రపంచంలోను పరిహాసాల పాలవుతున్నాడు. ఆయన విధానాలు అమెరికా, అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలను దెబ్బతీస్తున్నాయి. సైనిక సామర్థ్యాలకు తోడుగా దౌత్యనీతి, రాజకీయ విధానాలు యుద్ధ జయాపజయాలను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేస్తాయి. రాజకీయ పర్యవసానాలను కాకుండా అంతర్జాతీయ విపణిని దృష్టిలో పెట్టుకుని ట్రంప్ చేస్తున్న ప్రకటనలు న్యూయార్క్ షేర్ బజార్‌కు తాత్కాలిక ఉపశమనం మాత్రమే కలిగిస్తున్నాయి. భారీగా వాటిల్లుతున్న దీర్ఘకాలిక నష్టాన్ని నివారించలేకపోతున్నాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అమెరికా పెత్తనానికి సంకేతం డాలర్. ఈ కరెన్సీ ప్రాభవ ప్రాబల్యాలు చమురు క్రయవిక్రయాలపై ఆధారపడి ఉన్నాయనడం సత్యదూరం కాదు. 1973లో అరబ్బుఇజ్రాయెల్ యుద్ధం అనంతరం చమురు ధరలు మిన్నంటాయి. నాటి అమెరికా విదేశాంగ మంత్రి మరుసటి సంవత్సరం హెన్రీ కిసింజర్ చొరవతో 1974లో సౌదీ అరేబియా అమెరికా మధ్య ఒక ఒప్పందం కుదిరింది. దాని ప్రకారం అంతర్జాతీయంగా చమురు విక్రయాలన్నీ అమెరికన్ డాలర్లలో నిర్వహించాలి. అప్పటి నుంచీ ప్రపంచవ్యాప్త వాణిజ్య లావాదేవీలలో డాలర్ ప్రాముఖ్యం ప్రథమ ప్రాధాన్యం నుంచి ఏకైక అంతర్జాతీయ మారకంగా పరిణమించింది. చివరకు తెలుగునాట గ్రామీణ బ్యాంకుల నుంచి విదేశాలలో అంతర్జాతీయ బ్యాంకుల దాకా స్విఫ్ట్ కోడ్ విధానం, ప్రపంచ బ్యాంకు కార్యకలాపాలు సమస్తం అమెరికా కనుసైగల్లో జరుగుతున్నాయి. అంతర్జాతీయ వాణిజ్యంలో చమురు సింహభాగం ఆక్రమించడం, అది అమెరికన్ కరెన్సీతో అనుసంధానమై ఉండడంతో ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు అన్నీ కూడా న్యూయార్క్‌లోని అమెరికా కేంద్ర బ్యాంకు (ఫెడరల్ రిజర్వ్)లో తమ తమ దేశాల బంగారం నిల్వలను భద్రపరచుకున్నాయి. అంతర్జాతీయ లావాదేవీలలో సత్వర చెల్లింపులకు తోడుగా తమ కరెన్సీలో ఒడుదుడుకులు తలెత్తిన సందర్భాలలో ఈ బంగారం నిల్వలను ఆయా దేశాలు వాడుకుంటాయి. ఇటీవలి కాలంలో అంతర్జాతీయ వాణిజ్య లావాదేవీలపై అమెరికా రాజకీయ మేఘాలు కమ్ముకుంటున్నాయి. చమురు దేశాల సంపాదనతో బలోపేతమైన అమెరికా డాలర్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తిరుగులేని పెత్తనం చలాయిస్తోంది. చమురు ఉత్పత్తిలో అగ్రగాములు అయిన ఇరాక్, రష్యాలు తమ సంపదను అమెరికా కేంద్ర బ్యాంకులో భద్రపరచుకోగా అమెరికా ఆ ఆస్తులను కబళించడంతో ప్రపంచం విస్తుపోయింది. ట్రంప్ రెండో రాకడతో ప్రపంచ ఆర్థిక, రాజకీయ సమీకరణాలు వేగంగా మారిపోతున్నాయి. ఈ దృష్ట్యా డాలర్‌పై విశ్వాసంతో ముందుకెళితే మున్ముందు పెనుముప్పు వాటిల్లవచ్చని గ్రహించిన అనేక దేశాలు తమ బంగారం నిల్వలను అమెరికా కేంద్ర బ్యాంకు నుంచి ఉపసంహరించుకుంటున్నాయి. భారత్ గత ఆర్థిక సంవత్సరంలో 100 టన్నుల బంగారాన్ని వెనక్కు తీసుకున్నది. ఇరాన్ యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్న ఫ్రాన్స్, జర్మనీ, చైనా సైతం అమెరికా నుంచి తమ బంగారం నిల్వలను వెనక్కి తీసుకుంటున్నాయి. బంగారాన్ని స్వదేశాలకు తీసుకువెళ్లడంతో పాటు ప్రత్యామ్నాయ మారకంపై కొన్ని దేశాలు దృష్టి సారించాయి. ఈ విషయంలో చైనా చురుగ్గా ఉన్నది. ఇరాన్‌తో పాటు వెనెజువెలా అమెరికా డాలర్లలో కాకుండా చైనా కరెన్సీ యువాన్లలో తమ చమురు వాణిజ్యాన్ని నిర్వహించాయి. ఈ రెండు దేశాల చమురును ప్రధానంగా దిగుమతి చేసుకునే దేశం చైనా. రష్యా సైతం అదే బాటను అనుసరిస్తూ డాలర్ పెత్తనానికి ఎదురు తిరుగుతోంది. ఈ రెండు దేశాలే కాకుండా కొన్ని ఇతర దేశాలు సైతం డాలర్ యేతర కరెన్సీలో అంతర్జాతీయ చెల్లింపులకు ఆసక్తి చూపుతున్నాయి. భారత్ సహా బ్రిక్ దేశాలు సి.ఐ.పి.ఎస్.తో పాటు ఎస్.పి.ఎఫ్.ఎస్ విధానంలో అంతర్జాతీయ చెల్లింపులకు శ్రీకారం చుట్టాయి. మున్ముందు పెనుముప్పు వాటిల్లవచ్చని గ్రహించిన అనేక దేశాలు తమ బంగారం నిల్వలను అమెరికా కేంద్ర బ్యాంకు నుంచి ఉపసంహరించుకుంటున్నాయి. భారత్ గత ఆర్థిక సంవత్సరంలో 100 టన్నుల బంగారాన్ని వెనక్కు తీసుకున్నది. ఇరాన్ యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్న ఫ్రాన్స్, జర్మనీ, చైనా సైతం అమెరికా నుంచి తమ బంగారం నిల్వలను వెనక్కి తీసుకుంటున్నాయి. బంగారాన్ని స్వదేశాలకు తీసుకువెళ్లడంతో పాటు ప్రత్యామ్నాయ మారకంపై కొన్ని దేశాలు దృష్టి సారించాయి. ఈ విషయంలో చైనా చురుగ్గా ఉన్నది. ఇరాన్‌తో పాటు వెనెజువెలా అమెరికా డాలర్లలో కాకుండా చైనా కరెన్సీ యువాన్లలో తమ చమురు వాణిజ్యాన్ని నిర్వహించాయి. ఈ రెండు దేశాల చమురును ప్రధానంగా దిగుమతి చేసుకునే దేశం చైనా. రష్యా సైతం అదే బాటను అనుసరిస్తూ డాలర్ పెత్తనానికి ఎదురు తిరుగుతోంది. ఈ రెండు దేశాలే కాకుండా కొన్ని ఇతర దేశాలు సైతం డాలర్ యేతర కరెన్సీలో అంతర్జాతీయ చెల్లింపులకు ఆసక్తి చూపుతున్నాయి. అమెరికన్ డాలర్‌లో కాకుండా ఇతర కరెన్సీలలో విదేశీ చెల్లింపులు చేసే దేశాలను అదనపు సుంకాలతో దండిస్తామని అమెరికా అధ్యక్షుడు పలుమార్లు హెచ్చరించడం ఇక్కడ గమనార్హం. రష్యా సైతం అదే బాటను అనుసరిస్తూ డాలర్ పెత్తనానికి ఎదురు తిరుగుతోంది. ఈ రెండు దేశాలే కాకుండా కొన్ని ఇతర దేశాలు సైతం డాలర్ యేతర కరెన్సీలో అంతర్జాతీయ చెల్లింపులకు ఆసక్తి చూపుతున్నాయి. అమెరికన్ డాలర్‌లో కాకుండా ఇతర కరెన్సీలలో విదేశీ చెల్లింపులు చేసే దేశాలను అదనపు సుంకాలతో దండిస్తామని అమెరికా అధ్యక్షుడు పలుమార్లు హెచ్చరించడం ఇక్కడ గమనార్హం. ఈ పరిస్థితులలో అమెరికా కేంద్ర బ్యాంకులో తమ బంగారం నిల్వలను తగ్గించుకోవడానికి చర్యలు తీసుకుంటున్నాయి. ప్రస్తుతం హోర్ముజ్ జలసంధి దిగ్బంధంలో చైనా కరెన్సీలో తమకు చెల్లింపులు జరిపిన వారి నౌకలను మాత్రమే ఇరాన్ అనుమతిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఇరాన్‌తో అనాలోచితంగా ఆరంభించిన యుద్ధంతో అమెరికా నష్టపోతుండగా రష్యా, చైనాలు మౌనంగా ఉంటూ గరిష్ఠ ఆర్థిక ప్రయోజనాలు పొందుతున్నాయి. పరస్పర పొంతన లేకుండా ట్రంప్ చేస్తున్న ప్రకటనలతో ఆయన వ్యక్తిగత ప్రతిష్ఠ పలుచన అవడమే కాకుండా అమెరికా ఆర్థిక వ్యవస్థ సైతం కుదేలు అవుతోంది.

## అమెరికా మిత్రులను ఆకర్షిస్తున్న రష్యా



రష్యా ఉక్రెయిన్ యుద్ధం ఆ ఇరు దేశాలకు లేదా ఒక నిర్దిష్ట భౌగోళిక ప్రాంతానికి మాత్రమే పరిమితం కాలేదు. రష్యా దురాక్రమణ ప్రపంచంలో అనేక కీలక రాజకీయ, సైనిక, ఆర్థిక, దౌత్య సమీకరణలకు...రష్యా ఉక్రెయిన్ యుద్ధం ఆ ఇరు దేశాలకు లేదా ఒక నిర్దిష్ట భౌగోళిక ప్రాంతానికి మాత్రమే పరిమితం కాలేదు. రష్యా దురాక్రమణ ప్రపంచంలో అనేక కీలక రాజకీయ, సైనిక, ఆర్థిక, దౌత్య సమీకరణలకు దారితీస్తోంది. ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ, భద్రతా మండలిలో రష్యాపై జరిగిన ఓటింగ్‌లోని వ్యత్యాసం, ఆయా దేశాలు ద్వైపాక్షికంగా అనుసరిస్తున్న దౌత్యనీతి మారుతున్న సమీకరణలకు దర్పణం పడుతోంది. ఒక దేశం మరో దేశంపై చేసిన దండయాత్రను ఖండించడానికి బదులుగా తమ దేశానికి సంభవించే లాభనష్టాల అంచనాలతో వివిధ దేశాలు ముందుకు వెళ్తున్నాయి. అమెరికా, యూరోపియన్ యూనియన్‌లు ఇప్పటికే రష్యాపై పలు ఆంక్షలు విధించాయి. అయితే ఆ ఆంక్షల నుంచి రష్యా చమురు, గ్యాస్ ఎగుమతులకు మినహాయింపు ఇవ్వడం ఆ దేశాల ద్వంద్వ నీతిని తెలియజేస్తుంది. చమురు సరఫరా ద్వారా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా కీలక పాత్రపోషిస్తున్న గల్ఫ్ దేశాలు ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తున్నాయి. తమపై విధిస్తున్న ఆంక్షల కారణాన పెరిగే ఇంధన ధరలపై ఐరోపా దేశాల ప్రభుత్వాలు తమ ప్రజలకు సంజాయిషీ చెప్పుకోడానికి సంసిద్ధం కావాలంటూ రష్యా హెచ్చరించింది. ఈ హెచ్చరికతో అంతర్జాతీయంగా చమురు ధరలు పెరిగిపోయాయి. రష్యా కారణాన సరాఫరాలో అంతరాయం ఏర్పడి ఐరోపాలో సంక్షోభం తలెత్తకుండా గల్ఫ్ దేశాలు ఆదుకునేలా అమెరికా చేస్తున్న ప్రయత్నాలకు సానుకూల స్పందన లభించడం లేదు. చమురు ఉత్పాదక గల్ఫ్ రాజ్యాలన్నీ కూడ తమ రక్షణావసరాల కొరకు మొదటి నుంచీ అమెరికాపై ఆధారపడివున్నాయి. అయితే గత ఆరేళ్ళుగా ప్రపంచ చమురు నిక్షేపాలపై పట్టుకొరకు గల్ఫ్ దేశాలు, రష్యా సంఘటిమతమయ్యాయి. సౌదీ అరేబియా ఆధిపత్యంలో ఉన్న ఒపెక్ (పెట్రోలియం ఎగుమతి దేశాల సమాఖ్య) తనతో రష్యాను కలుపుకుని ఒపెక్ ప్లస్ గా మారిన తర్వాత ప్రపంచవ్యాప్తంగా పెట్రోలియం ధరల పై అవి పూర్తి పట్టును సాధించాయి. సున్నీ గల్ఫ్ దేశాలకు, షియా ఇరాన్‌కు ఏ మాత్రం పడదు. దీనికి తోడుగా ఐరోపాకు తమ చమురు, ఇంధనాన్ని చౌకగా రవాణా చేసేందుకు ఈ దాయాది దేశాలు చేస్తున్న ప్రయత్నాలలో సిరియా, లిబియాల పాత్ర అత్యంత కీలకమైనది. మధ్యధరా సముద్రం మీదుగా నల్ల సముద్రం ద్వారా ఐరోపాకు చేరుకోవడం సులభం. సిరియా, లిబియాలలో జరుగుతున్న పోరాటం ఇందులో భాగమే. ఈ రెండు దేశాలలో కూడ రష్యా సైనిక స్థావరాలు ఉన్నాయి. తనకు అండగా నిలుస్తున్న రష్యాకు అనుకూలంగా సిరియా ఓటు వేసింది. ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభలో సిరియా, ఇరిట్రియాతో సహా కేవలం అయిదు దేశాలు మాత్రమే రష్యాకు అనుకూలంగా ఓటు వేశాయి. ఈ రెండు దేశాలకు అమెరికా మిత్ర దేశాలైన అరబ్ రాజ్యాలతో వివాదాలు ఉన్నాయి. ఇరాక్ ఓటింగుకు దూరంగా ఉంది. ఇరాన్, యునైటెడ్ అరబ్ ఏమిరేట్స్, అల్జీరియా, మొరాకో కూడ భారత్ తరహా తటస్థ విధానంలో భాగంగా ఓటింగులో పాల్గొనలేదు. భారత్‌తో పాటు చైనా, పాకిస్థాన్‌లు కూడా రష్యాకు పరోక్ష మద్దతుగా ఓటింగ్‌లో పాల్గొనలేదనేది ఇక్కడ గమనార్హం. ఈ దేశాలేవీ కూడా రష్యాను ఖండించలేదు. ప్రస్తుతం ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి అధ్యక్ష స్థానంలో ఉన్న యునైటెడ్ అరబ్ ఏమిరేట్స్ కూడ రష్యా వైపు మొగ్గుచూపుతోంది. ఇతర గల్ఫ్ దేశాలు కూడా ఇదే వైఖరిని అవలంబిస్తున్నాయి. అటు ఇరాన్‌ను ఇటు గల్ఫ్ దేశాలను, ఒక వైపు చైనా, పాకిస్థాన్‌లను మరో వైపు భారతదేశాన్ని ఇలా పరస్పర వైరుధ్యం కల్గిన దేశాలను ఎలాంటి ఆర్భాటం, ప్రచారం లేకుండా రష్యా తన పక్షాన నిలుపుకోవడం దాని నిగూఢ దౌత్యనీతికి నిదర్శనం. మాస్కో దౌత్య ప్రజ్ఞను మెచ్చుకోక తప్పదు. ఇక భారత్ విషయానికి వస్తే, ప్రతిపక్షాల అరోపణలు ఏమైనా సరే, దేశ ప్రయోజనాల దృష్ట్యా నరేంద్ర మోదీ అవలంబిస్తున్న వైఖరి పూర్తిగా సమర్థనీయమైనది. అరబ్బు ప్రపంచంలోని ఇతర పెద్ద దేశాలైన ఈజిప్టు, ఇరాక్, ట్యూనిసియా, లెబనాన్, యమన్ దేశాలలో రష్యా, ఉక్రెయిన్‌ల గోధుమ పిండితో తయారయ్యే రొట్టెలు ప్రధాన ఆహారం. ధనిక గల్ఫ్ దేశాలతో పాటు యమన్, ట్యూనిసియా మొదలగు పేద అరబ్బు దేశాలలో కూడా ప్రజలందరికీ అవసరమైన రొట్టె పిండిని ప్రభుత్వాలే రాయితీపై సరఫరా చేస్తాయి. గతంలో రొట్టె పిండి రాయితీ తగ్గింపు అనంతరం ట్యూనిసియాలో పెల్లుబికిన ప్రజాగ్రహావేశాలు అరబ్బు ప్రపంచానికి సోకి దాన్ని కుదిపివేశాయి. అమెరికాకు విశ్వసనీయ మిత్రులుగా ఉన్న కొందరు దేశాధినేతలు అధికారాన్ని కోల్పోగా మిగిలిన వారు అప్రమత్తమయ్యారు. తమకు గిట్టని ఇరాన్‌కు అన్నింటా బాసటగా నిలిచే రష్యాను అమెరికా సంప్రదాయక మిత్ర రాజ్యాలైన గల్ఫ్ దేశాలు ఎందుకు సమర్థిస్తున్నాయి? మాస్కో దౌత్య ప్రజ్ఞను మెచ్చుకోక తప్పదు.గతంలో రొట్టె పిండి రాయితీ తగ్గింపు అనంతరం ట్యూనిసియాలో పెల్లుబికిన ప్రజాగ్రహావేశాలు అరబ్బు ప్రపంచానికి సోకి దాన్ని కుదిపివేశాయి. అమెరికాకు విశ్వసనీయ మిత్రులుగా ఉన్న కొందరు దేశాధినేతలు అధికారాన్ని కోల్పోగా మిగిలిన వారు అప్రమత్తమయ్యారు. తమకు గిట్టని ఇరాన్‌కు అన్నింటా బాసటగా నిలిచే రష్యాను అమెరికా సంప్రదాయక మిత్ర రాజ్యాలైన గల్ఫ్ దేశాలు ఎందుకు సమర్థిస్తున్నాయి? మాస్కో దౌత్య ప్రజ్ఞను మెచ్చుకోక తప్పదు. ఇక భారత్ విషయానికి వస్తే, ప్రతిపక్షాల అరోపణలు ఏమైనా సరే, దేశ ప్రయోజనాల దృష్ట్యా నరేంద్ర మోదీ అవలంబిస్తున్న వైఖరి పూర్తిగా సమర్థనీయమైనది. అరబ్బు ప్రపంచంలోని ఇతర పెద్ద దేశాలైన ఈజిప్టు, ఇరాక్, ట్యూనిసియా, లెబనాన్, యమన్ దేశాలలో రష్యా, ఉక్రెయిన్‌ల గోధుమ పిండితో తయారయ్యే రొట్టెలు ప్రధాన ఆహారం. ధనిక గల్ఫ్ దేశాలతో పాటు యమన్, ట్యూనిసియా మొదలగు పేద అరబ్బు దేశాలలో కూడా ప్రజలందరికీ అవసరమైన రొట్టె పిండిని ప్రభుత్వాలే రాయితీపై సరఫరా చేస్తాయి. గతంలో రొట్టె పిండి రాయితీ తగ్గింపు అనంతరం ట్యూనిసియాలో పెల్లుబికిన ప్రజాగ్రహావేశాలు అరబ్బు ప్రపంచానికి సోకి దాన్ని కుదిపివేశాయి. మార్కెట్ ప్రయోజనాల కంటే ఎక్కువగా అమెరికా విశ్వసనీయతను కోల్పోవడమే అని చెప్పక తప్పదు. ఇది నిష్ఠుర సత్యం. లిబియా మొదలు అఫ్ఘానిస్తాన్ వరకు అమెరికా తమను మోసం చేసిందని అరబ్బులు భావిస్తున్నారు. అలా అరబ్బులు అనుభవపూర్వకంగా దూరమవుతున్న అమెరికాకు భారత్ ఎంత వరకు దగ్గరవుతుందనేది వేచి చూడాలి.దేశాలు ఎందుకు సమర్థిస్తున్నాయి? మాస్కో దౌత్య ప్రజ్ఞను మెచ్చుకోక తప్పదు.గతంలో రొట్టె పిండి రాయితీ తగ్గింపు అనంతరం ట్యూనిసియాలో పెల్లుబికిన ప్రజాగ్రహావేశాలు అరబ్బు ప్రపంచానికి సోకి దాన్ని కుదిపివేశాయి.

# నరేంద్రుని పాలనా శైలి మారేనా

ఏప్రిల్ 26 (పల్లె వెలుగు )

నరేంద్ర మోదీ పాలనా శైలిలో ప్రతీకాత్మక సంయమనం చోటుచేసుకోవాలని నేను ఆశిస్తున్నాను; పార్లమెంటులో చర్చలకు మరింత సమయాన్ని కేటాయించి అవి సమగ్రంగా జరిగేందుకు అవకాశమివ్వాలని కోరుతున్నాను. ప్రతిపక్షాల ప్రభుత్వాలు అధికారంలో.. నరేంద్ర మోదీ పాలనా శైలిలో ప్రతీకాత్మక సంయమనం చోటుచేసుకోవాలని నేను ఆశిస్తున్నాను; పార్లమెంటులో చర్చలకు మరింత సమయాన్ని కేటాయించి అవి సమగ్రంగా జరిగేందుకు అవకాశమివ్వాలని కోరుతున్నాను. ప్రతిపక్షాల ప్రభుత్వాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో గవర్నర్ల విధుల నిర్వహణ రాజ్యాంగబద్ధంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. ప్రధాని మోదీతో సహ సీనియర్ మంత్రులు మన తోటి భారతీయ పౌరులు అయిన ముస్లింలను అనుక్షణం తెగనాడే అలవాటుకు స్వస్తి చెప్పి తీరాలి. సరిగ్గా ఏడాది క్రితం (జూలై 1, 2023) ఇదే కాలమ్‌లో భారత ప్రజాస్వామ్య నవీకరణ గురించి నా భావాలు, ఆలోచనలు, ఆకాంక్షల గురించి తెలియజేస్తూ తదుపరి (2024) సార్వత్రక ఎన్నికల విషయమై ఒక ఆశను వెల్లడించాను. 'ఏ ఒక్క పార్టీ లోక్‌సభలో మెజారిటీ సీట్లు పొంద కూడదు. ఏకైక పెద్ద పక్షంగా ఆవిర్భవించిన పార్టీకి సైతం కనీస మెజారిటీ (272) కంటే తక్కువ సీట్లు రావాలి' నా యీ చిన్న ఆశ గురించి ఒకటి రెండు ఆసక్తికరమైన విషయాలను తెలియజేసేందుకు కుతూహలపడుతున్నాను. మన ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వాభావికంగా నిరంకుశవాది. ప్రజాస్వామ్య వ్యవస్థలో పాలకులకు ఇటువంటి ప్రవృత్తి ఉండడం ఎంతమాత్రం తగదు. సార్వత్రక ఎన్నికలలో వరుసగా రెండుసార్లు గణనీయమైన మెజారిటీతో గెలుపొందడంతో ఆయనలో నియంతృత్వ ధోరణులు మరింతగా పెరిగాయి. 18వ లోక్‌సభలో ఏ పార్టీకి కనీస మెజారిటీ ఉండకూడదన్న ఆశ నెరవేరడమనేది జూలై 2023లోను, ఆ తరువాత అనేక నెలల తరబడి కూడా అసాధ్యంగా కనిపించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో 'ఫారిన్ ఎఫైర్స్' అన్న జర్నల్‌లో ప్రధాని మోదీ విధానాలను తీవ్రంగా విమర్శిస్తూ రాసిన ఒక వ్యాసంలో 'మోదీని, ఆయన పార్టీ బీజేపీని అధికారం నుంచి దించివేసేందుకు ఇండియా కూటమి చాలా చాలా కష్టపడవలసి ఉన్నది. మహా అయితే పార్లమెంటులో వారి మెజారిటీని దెబ్బతీయడం మాత్రమే ప్రతిపక్ష కూటమి చేయగలుగుతుంది' అని వ్యాఖ్యానించాను. అదే నెలలో ఒక మిత్రుడు నాకు రాసిన ఒక లేఖలో 'బీజేపీని ప్రతిపక్షం దెబ్బతీయడమేకాదు, పార్లమెంటులో ఆ పార్టీ మెజారిటీని కూలదోస్తుంది' అని పేర్కొన్నాడు. జర్నలిస్టు అనీల్ మహేశ్వరి ఆ మిత్రుడు. ఉత్తర భారతావని రాజకీయాల గురించి బాగా లోతైన అవగాహన ఉన్న పాత్రికేయుడు. హిందీ రాష్ట్రాలలో దశాబ్దాలుగా పాత్రికేయుడుగా పనిచేసిన అనుభవంతో వర్తమాన భారత చరిత్రపై ఆయన పలు పుస్తకాలు రాశారు. 'ది పవర్ ఆఫ్ ది బ్యాలెట్' అన్న సుప్రసిద్ధ గ్రంథానికి ఆయన సహ రచయిత. 'మీ భయాలు నిరాధారమైనవి. వామపక్షాలు, ఉదారవాదులు సైతం వాస్తవ పరిస్థితులను గుర్తించడంలో విఫలమవుతున్నారు. రాబోయే సార్వత్రక ఎన్నికలలో బీజేపీకి ఇంచుమించు 230 సీట్లు మత్రమే రావచ్చు' అని కూడా ఆయన పేర్కొన్నారు. మార్చి 18న నాకు పంపిన ఒక ఈమెయిల్‌లో మహేశ్వరి ఇలా పేర్కొన్నారు: 'బీజేపీకి 230 సీట్లు మాత్రమే రాగలవని మరో మారు చెప్పుతున్నాను. ఉత్తరప్రదేశ్‌లోని 80 సీట్లలో ఆ పార్టీకి 30 మాత్రమే దక్కుతాయి. ఓటర్లలో ఆ పార్టీ పట్ల తీవ్ర అసంతృప్తి ఉన్నది రాహుల్‌గాంధీ నాయకత్వ దక్షత పట్ల నాకు సందేహాలు ఉన్నప్పటికీ బీజేపీయేతర పార్టీ నాయకులలో ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటున్న ఏకైక నేత ఆయనేనని చెప్పి తీరాలి'. సార్వత్రక ఎన్నికల ప్రక్రియ ప్రారంభమవడానికి నెల రోజులు ముందే అనీల్ మహేశ్వరి ఈ విషయాలను పేర్కొన్నారు. రెండు దశల పోలింగ్ పూర్తయిన తరువాత, బీజేపీ మంచి మెజారిటీతో మళ్లీ అధికారానికి వస్తుందని వివిధ ఒపీనియన్ పోల్స్‌లో వెల్లడయిన విషయం పట్ల పలువురు వ్యాఖ్యాతలు సంశయాన్ని వ్యక్తం చేశారు. పోల్‌స్టర్స్ పూర్తిగా పొరపడ్డారని కూడా కొంతమంది స్పష్టంగా అభిప్రాయడ్డారు. దేశ వ్యాప్తంగా ప్రచలితంగా ఉన్న ఒక అభిప్రాయానికి విరుద్ధమైన అభిప్రాయాన్ని ఘంటాపథంగా వ్యక్తం చేసిన నిశిత పరిశీలకుడు అనీల్ మహేశ్వరి. బీజేపీకి మెజారిటీ రాదని ముందే గ్రహించిన ప్రతిభావంతుడు. ఆయన దూర దృష్టి బహుదా అభినందనీయమైనది. 19892014 సంవత్సరాల మధ్య పార్లమెంటులో ఏ ఒక్క పార్టీకి మెజారిటీ లేదు. ఆ కాలంలో ఏడుగురు



ప్రధానమంత్రులు అధికారంలో ఉన్నారు. వారిలో నలుగురు వి.పి.సింగ్, చంద్రశేఖర్, దేవేగౌడ, ఐ.కె.గుజ్రాల్ ఒక్కొక్కరు రెండు సంవత్సరాల కంటే తక్కువ కాలమే అధికారంలో ఉన్నారు. అదే కాలంలో కనీసం ముగ్గురు ప్రధానమంత్రులు పీవీ నరసింహారావు, అటల్ బిహారీ వాజపేయి, మన్మోహన్ సింగ్ కనీసం ఒక పర్యాయమైనా ఐదేళ్ల పాటు పూర్తిగా అధికారంలో ఉన్నారు. ఇప్పుడు మూడో పర్యాయం ప్రధానమంత్రిగా ఉన్న నరేంద్ర మోదీ ఈ విశిష్ట జాబితలో చోటు సాధించుకున్నారు లోక్‌సభలో తన పార్టీకి మెజారిటీ లేక పోయినప్పటికీ ఆయన ప్రధానమంత్రిగా ఉన్నారు. మోదీకి ముందు ప్రధానమంత్రిగా ఉన్నవారు ఆలనానుభవాలు, స్వభావ రీత్యా ఇతర పార్టీలతో సమన్వయ సహకారాలతో సమర్థ పాలననందించగలిగారు. వారికి పూర్తిగా భిన్నమైన పాలకుడు నరేంద్ర మోదీ. పీవీ నరసింహారావు ప్రధానమంత్రి కాక పూర్వం ఇందిర, రాజీవ్ ప్రభుత్వాలలో కీలక మంత్రిత్వ శాఖలు నిర్వహించారు. వాజపేయి ప్రధానమంత్రి కాకపూర్వం మొరార్జీ ప్రభుత్వంలో విదేశాంగ మంత్రిగా ఉన్నారు. మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రికాకపూర్వం నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థికమంత్రిగా పనిచేశారు. అనేక సంవత్సరాల పాటు ఆరెస్సెస్ ప్రచారక్‌గా, బీజేపీ కార్యకర్తగా నరంద్ర మోదీ ఇతరులతో కలిసి, లేదా వారి నాయకత్వంలో పని చేసిన మాట నిజమే అయితే ఎన్నికల రాకీయాలలోకి ప్రవేశించిన నాటి నుంచీ ఆయన స్వతంత్రంగా ఉన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో మంత్రిగా గానీ, చివరకు ఎంపీ లేదా ఎమ్మెల్యేగా గానీ ఎన్నడూ ఆయన లేరు. 2001 నుంచి మోదీ ఒకే ఒక్క ధ్యేయంతో పనిచేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కావడం లేదా దేశ ప్రధాన మంత్రి కావడమే ఆయన లక్ష్యంగా ఉన్నది. మరింత స్పష్టంగా చెప్పాలంటే 23 సంవత్సరాల పాటు బిగ్‌బాస్, టాప్‌బాస్ లేదా సుప్రీంబాస్‌గా మాత్రమే ఆయనకు జీవితం తెలుసు. ముఖ్యమంత్రిగాను, ప్రధానమంత్రిగాను నరేంద్ర మోదీ అవధులు లేని స్వీయ వ్యక్తి పూజను ప్రోత్సహించారు, పెంపొందించారు. తొలుత గుజరాత్‌ను, ఆ తరువాత దేశాన్ని మహా సంపద్వంతంగా తీర్చిదిద్దిన పాలకుడుగా, నాయకుడుగా తనను తాను దేశ ప్రజలకు, విశాల ప్రపంచానికి నిస్సంకోచంగా చాటుకున్నారు. ఇలా అధికారానికి వ్యక్తిత్వారోపణను మరింత ముమ్మరం చేసేందుకు గాంధీనగర్‌లోను, న్యూఢిల్లీలోను, తనకు ఎటువంటి మినహాయింపులు లేని విధేయత చూపాలని కేబినెట్ సహచరులను పురిగొల్పారు. మోదీ ఆశించిన విధంగానే వారూ ఆయన అధికారాన్ని సంపూర్ణంగా అంగీకరించారు. విధేయులు అయ్యారు. ముఖ్యమంత్రిగాను, ప్రధానమంత్రిగాను తన ప్రభుత్వం ఎప్పుడు ఎక్కడ ఏ కొత్త ప్రాజెక్టును ప్రారంభించినా, దాని నిర్మాణాన్ని ముగించినా ఆ ఘనతను పూర్తిగా తనకే ఆపాదించుకోవడం ఆయనకు పరిపాటి అయింది. తన నేతృత్వంలో బీజేపీ వరుసగా మూడోసారి కూడా ఘన విజయం సాధిస్తుందని, తాను మరోసారి తప్పక ప్రధానమంత్రిని అవుతానని మోదీ విశ్వసించారు. అందుకే మూడోసారి ప్రధానమంత్రి పదవినధిష్ఠించిన వెన్వెంటనే తొలి 100 రోజుల్లో అమలుపరిచే ఒక ఎజెండాను ప్రజలకు నివేదించనున్నట్టు మోదీ ప్రకటించారు. తన 100 రోజుల ఎజెండాలో 50 నుంచి 70 లక్ష్యాలను మోదీ నిర్దేశించుకోనున్నారని మే 10న ఒక జాతీయ దినపత్రిక వెల్లడించింది. మోదీ తన తొలి 100 రోజుల్లో అమలుపరచదలిచిన ఎజెండా విషయమై అధికారులతో సమావేశమవనున్నారని జూన్ 2న మరో జాతీయ దినపత్రిక పేర్కొంది. గమనించారా? అధికారులతో సమావేశమవడానికి మాత్రమే మోదీ నిర్ణయించుకున్నారు! సరే, అనుకున్నవన్నీ జరగవు కదా. సార్వత్రక ఎన్నికల అనంతరం మోదీ మూడో ప్రభుత్వం వస్తుందని ఆయనతో పాటు చాలా మంది భావించారు. అయితే అనూహ్యంగా మోదీ మూడో ప్రభుత్వానికి బదులుగా ఎన్డీఏ రెండో ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఈ దిగ్భ్రాంతికర పరిణామం ఒక ప్రశ్నను లేవనెత్తుతుంది! స్వాభావికంగా నిరంకుశుడు అయిన నాయకుడు ఒక ప్రజాస్వామ్య పాలకుడుగా పరిణమిస్తారా? చివరకు ఎంపీ లేదా ఎమ్మెల్యేగా గానీ ఎన్నడూ ఆయన లేరు. 2001 నుంచి మోదీ ఒకే ఒక్క ధ్యేయంతో పనిచేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కావడం లేదా దేశ ప్రధాన మంత్రి కావడమే ఆయన లక్ష్యంగా ఉన్నది. మరింత స్పష్టంగా చెప్పాలంటే 23 సంవత్సరాల పాటు బిగ్‌బాస్, టాప్‌బాస్ లేదా సుప్రీంబాస్‌గా మాత్రమే ఆయనకు జీవితం తెలుసు. ముఖ్యమంత్రిగాను, ప్రధానమంత్రిగాను నరేంద్ర మోదీ అవధులు లేని స్వీయ వ్యక్తి పూజను ప్రోత్సహించారు, పెంపొందించారు. తొలుత గుజరాత్‌ను, ఆ తరువాత దేశాన్ని మహా సంపద్వంతంగా తీర్చిదిద్దిన పాలకుడుగా, నాయకుడుగా తనను తాను దేశ ప్రజలకు, విశాల ప్రపంచానికి నిస్సంకోచంగా చాటుకున్నారు. ఇలా అధికారానికి వ్యక్తిత్వారోపణను మరింత ముమ్మరం చేసేందుకు గాంధీనగర్‌లోను, న్యూఢిల్లీలోను, తనకు ఎటువంటి మినహాయింపులు లేని విధేయత చూపాలని కేబినెట్ సహచరులను పురిగొల్పారు. మోదీ ఆశించిన విధంగానే వారూ ఆయన అధికారాన్ని సంపూర్ణంగా అంగీకరించారు. విధేయులు అయ్యారు. ముఖ్యమంత్రిగాను, ప్రధానమంత్రిగాను తన ప్రభుత్వం ఎప్పుడు ఎక్కడ ఏ కొత్త ప్రాజెక్టును ప్రారంభించినా, దాని నిర్మాణాన్ని ముగించినా ఆ ఘనతను పూర్తిగా తనకే ఆపాదించుకోవడం ఆయనకు పరిపాటి అయింది. తన నేతృత్వంలో బీజేపీ వరుసగా మూడోసారి కూడా ఘన విజయం సాధిస్తుందని, తాను మరోసారి తప్పక ప్రధానమంత్రిని అవుతానని మోదీ విశ్వసించారు. అందుకే మూడోసారి ప్రధానమంత్రి పదవినధిష్ఠించిన వెన్వెంటనే తొలి 100 రోజుల్లో అమలుపరిచే ఒక ఎజెండాను ప్రజలకు నివేదించనున్నట్టు మోదీ ప్రకటించారు. తన 100 రోజుల ఎజెండాలో 50 నుంచి 70 లక్ష్యాలను మోదీ నిర్దేశించుకోనున్నారని మే 10న ఒక జాతీయ దినపత్రిక వెల్లడించింది. మోదీ తన తొలి 100 రోజుల్లో అమలుపరచదలిచిన ఎజెండా విషయమై అధికారులతో సమావేశమవనున్నారని జూన్ 2న మరో జాతీయ దినపత్రిక పేర్కొంది. గమనించారా? అధికారులతో సమావేశమవడానికి మాత్రమే మోదీ నిర్ణయించుకున్నారు! సరే, అనుకున్నవన్నీ జరగవు కదా. సార్వత్రక ఎన్నికల అనంతరం మోదీ మూడో ప్రభుత్వం వస్తుందని ఆయనతో పాటు చాలా మంది భావించారు. అయితే అనూహ్యంగా మోదీ మూడో ప్రభుత్వానికి బదులుగా ఎన్డీఏ రెండో ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఈ దిగ్భ్రాంతికర పరిణామం ఒక ప్రశ్నను లేవనెత్తుతుంది! స్వాభావికంగా నిరంకుశుడు అయిన నాయకుడు ఒక ప్రజాస్వామ్య పాలకుడుగా ఈ పుణ్యభూమిలో తాను భగవంతుడి ప్రతినిధినని ఇటీవలే చెప్పుకున్న వ్యక్తి తననుతాను మానవ మాత్రుడుగా పరిగణించుకుంటారా? తానూ తప్పులు చేస్తానని అంగీకరిస్తారా? పాలనా వ్యవహారాలలో ఇతరుల సలహాలు తీసుకునేందుకు ఆయన సిద్ధంగా ఉన్నారు. సలహాలు ఇచ్చిన వారి గురించి ఒక మంచి మాట చెప్పే సుగుణం ఆయనకు ఉన్నదా? పార్లమెంటులో సంఖ్యాబలం లేని ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న ప్రధాని మోదీ, తన కేబినెట్ సహచరులకు మరింత అధికారాన్ని ఇచ్చేందుకు అంగీకరిస్తారా? తన ఎంపీలపై అనుచిత పెత్తనం చెలాయించడాన్ని మానుకుంటారా? ప్రతిపక్షాన్ని సమాదరించి పాలనలో దాని సహాయాన్ని తీసుకోవడానికి సిద్ధమవుతారా? తన పార్టీ పాలనలో లేని రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను గౌరవిస్తారా? జాగ్రత్తగా ఆలోచించిన తరువాత మాత్రమే సమాధానాన్ని ఇవ్వాల్సిన ప్రశ్నలివి. ఆ సమాధానాలు వెల్లడయేందుకు తప్పక కొన్నినెలలు లేదా సంవత్సరాలు పడుతుంది. అందుకు ఆశాభావంతో వేచి వుందాం. ఈ లోగా నరేంద్ర మోదీ పాలనా శైలిలో ప్రతీకాత్మక సంయమనం చోటుచేసుకోవాలని నేను ఆశిస్తున్నాను; పార్లమెంటులో చర్చలకు మరింత సమయాన్ని కేటాయించి అవి సమగ్రంగా జరిగేందుకు అవకాశమివ్వాలని కోరుతున్నాను. ప్రతిపక్షాల ప్రభుత్వాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో గవర్నర్ల విధుల నిర్వహణ రాజ్యాంగబద్ధంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. ఆ రాజ్యాంగ అధికారులు అసహ్యకరమైన పద్ధతుల్లో వ్యవహరించకుండా కేంద్రం వారిని కట్టడి చేసి తీరాలి. ప్రధాని మోదీతో సహ సీనియర్ మంత్రులు మన తోటి భారతీయ పౌరులు అయిన ముస్లింలను అనుక్షణం తెగనాడే అలవాటుకు స్వస్తి చెప్పి తీరాలి. పాలనా రీతుల్లో గణనీయమైన మార్పు వస్తుందో లేదో వేచి చూడవలసి ఉంది. ప్రధాని మోదీ స్వాభావికంగా సమస్త అధికారాలను తన చేతుల్లోకి తీసుకునేందుకు ఇష్టపడతారు. ఆధిపత్య చెలాయింపే ఆయన సహజ ప్రవృత్తి. రెండు దశాబ్దాల పాటు అడ్డూ అదుపు లేని విధంగా అధికారాన్ని చెలాయించిన కారణంగా ఆయనలో అప్రజాస్వామిక ధోరణులు మరింతగా దృఢపడ్డాయి.

# పౌర సమాజ భీతిలో పాలక శ్రేణులు

ఏప్రిల్ 26 (పల్లె వెలుగు )




కర్ణాటక శాసనసభా ఎన్నికలలో పోటీ చేస్తున్న వివిధ రాజకీయపక్షాలకు ఒక మానిఫెస్టోను ఆ రాష్ట్రంలోని స్వచ్ఛంద సంస్థలు సమష్టిగా రూపొందించాయి. కర్ణాటక శాసనసభా ఎన్నికలలో పోటీ చేస్తున్న వివిధ రాజకీయపక్షాలకు ఒక మానిఫెస్టోను ఆ రాష్ట్రంలోని స్వచ్ఛంద సంస్థలు సమష్టిగా రూపొందించాయి. ఈ 'పౌర సమాజ వేదిక' (సివిల్ సొసైటీ ఫోరం)లో దళితుల, మహిళల, మురికివాడ వాసుల హక్కుల కోసం పని చేస్తున్న బృందాలు; విద్య, ఆరోగ్య భద్రత, పారిశుద్ధ్యం రంగాలలో కృషి చేస్తున్న సంఘాలు, 73, 74వ రాజ్యాంగ సవరణలను పూర్తిగా అమలుపరచడం ద్వారా రాజకీయ వికేంద్రీకరణను విస్తృతపరచాలని కోరుతున్న బృందాలు భాగస్వాములుగా ఉన్నాయి. అవి ఉమ్మడిగా రూపొందించిన ఇరవై పేజీల మానిఫెస్టో (కన్నడ, ఆంగ్ల భాషల్లో అది ప్రజలకు అందుబాటులో ఉన్నది) ఆయా సంఘాల, బృందాల విభిన్న ప్రాధాన్యాలను ప్రతిబింబిస్తున్న సమస్యలతో పాటు రాష్ట్ర ప్రజలకు ఎదురవుతోన్న అనేకానేక సవాళ్లను పేర్కొన్నది. ఈ సమస్యలు, సవాళ్లను తమ సొంత మానిఫెస్టోలలో తప్పక ప్రస్తావించాలని అన్ని రాజకీయ పక్షాలకూ సివిల్ సొసైటీ ఫోరమ్ విజ్ఞప్తి చేసింది. శాసనసభకు ఎన్నికైన ప్రతి ఒక్కరూ ఆ సమస్యల పరిష్కారానికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవాలని కూడా కోరింది.మానిఫెస్టోను విడుదల చేసిన కొద్ది రోజుల అనంతరం సివిల్ సొసైటీ ఫోరం ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసింది. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులను ఆ సమావేశానికి ఆహ్వానించారు. నేను కూడా ఆ సమావేశానికి హాజరయ్యాను. తొలుత పాలన, ఆరోగ్య భద్రత, విద్య, వ్యవసాయం, సామాజిక న్యాయం మొదలైన రంగాలలో కృషి చేస్తున్నవారు సమస్యలను వివరించి, వాటి పరిష్కారానికి ప్రతిపాదనలు చేశారు. ఆ తరువాత రాజకీయ పార్టీల ప్రతినిధులు వాటికి ప్రతిస్పందించడంతోపాటు సభికులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. చర్చలు ఓర్పుగా, అవగాహనతో నిర్మాణాత్మకంగా జరిగాయి. అయితే ఈ ప్రయోజనకర సమావేశంలో కర్ణాటకలోని మూడు ప్రధాన రాజకీయపక్షాలలో రెండు పార్టీల ప్రతినిధులు ఎవరూ పాల్గొనలేదు. ఆ రెండు పార్టీలు జనతాదళ్ (సెక్యులర్), భారతీయ జనతా పార్టీ. మూడో ప్రధాన రాజకీయ పక్షమైన కాంగ్రెస్‌తో పాటు, కర్ణాటకలో తన ఉనికిని చాటుకునేందుకు ఆరాటపడుతున్న ఆమ్ ఆద్మీ పార్టీ, సిపిఎం కూడా తమ ప్రతినిధులను పంపాయి. సమావేశ నిర్వాహకులు తమ ప్రతినిధిని పంపాలని జనతాదళ్ (ఎస్), బీజేపీలకు పదే పదే విజ్ఞప్తి చేశారు. అయినా ప్రయోజనం లేకపోయింది. ఎందుకు అలా జరిగింది? జనతాదళ్ (ఎస్) విషయంలో దాని నాయకత్వ ఉదాసీనత అని నేను భావిస్తున్నాను. అసలు పౌర సమాజం గురించి ఆ పార్టీకి పట్టనే పట్టదు. మరి బీజేపీ విషయమేమిటి? తమతో ఎటువంటి నిమిత్తం లేకుండా స్వతంత్రంగా పని చేసే పౌర సమాజ సంఘాలను ఆ పార్టీ పూర్తిగా అయిష్ట పడుతుంది. పౌర సమాజం పట్ల బీజేపీ వ్యతిరేకత మూలాలు పాక్షికంగా రాష్ట్రీయ స్వయం సేవక్ భావజాలంలోనే ఉన్నాయి. ఆ భావజాలం నిర్దేశాలతో పౌరసమాజ సంస్థలు ఏకీభవించడం లేదు. భారత ప్రజల సామాజిక సాంస్కృతిక రంగాలపై ఆరెస్సెస్ తన పూర్తి నియంత్రణను సాధించేందుకు ఆరెస్సెస్ ఆరాటపడుతోంది. రైతులు, మహిళలు ఆదివాసీలు, విద్యార్థులు, ఇరుగు పొరుగు సంక్షేమ సంఘాలు... ఇలా ఎక్కడ పని చేసినా తనకు పోటీ ఉండకూడదదని ఆ సంస్థ ఆశిస్తుంది. పౌర సమాజం పట్ల బీజేపీ అయిష్టతకు మరో కారణం కూడా ఉన్నది. అది ప్రస్తుత ప్రధానమంత్రి వ్యక్తిత్వం. స్వతహాగా నిరంకుశ వాది అయిన మోదీ అధికారంలో ఉన్నప్పుడు పాలనా వ్యవహారాలను పూర్తిగా తన నియంత్రణలోకి తీసుకోవడానికి ప్రయత్నిస్తారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆ రాష్ట్రంలోని పౌర సమాజ బృందాల పట్ల చాలా కఠినంగా వ్యవహరించారు. అసలు ఆరెస్సెస్ గుజరాత్ విభాగాన్ని తన అధికారానికి బీజేపీ అయిష్టతకు మరో కారణం కూడా ఉన్నది. అది ప్రస్తుత ప్రధానమంత్రి వ్యక్తిత్వం. స్వతహాగా నిరంకుశ వాది అయిన మోదీ అధికారంలో ఉన్నప్పుడు పాలనా వ్యవహారాలను పూర్తిగా తన నియంత్రణలోకి తీసుకోవడానికి ఒక ఆటంకంగా మోదీ పరిగణించారని కూడా అంటారు. ప్రధానమంత్రి పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాతనే ఆరెస్సెస్‌తో ఆయన సంబంధాలు మెరుగుపడ్డాయి. ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ తొమ్మిదేళ్ల పాలనలో ఆయన ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థల పట్ల చాలా నిర్దయగా, సంపూర్ణ వైర భావంతో వ్యవహరించింది. ఏ రాజకీయ పార్టీ, మత సంస్థతోనూ ఎటువంటి సంబంధం లేకుండా విద్య, ఆరోగ్య భద్రత, విధాన పరిశోధన, సాంఘిక సంక్షేమ రంగాలలో పనిచేస్తున్న బృందాలను ఆదాయ పన్ను శాఖ దాడులు, 'విదేశీ విరాళాల క్రమబద్ధీకరణ చట్టం' (ఎఫ్‌సిఆర్ఎ) కింద విరాళాల స్వీకరణకు అనుమతి నిరాకరణ మొదలైన చర్యల ద్వారా నానా వేధింపులకు గురి చేసింది. ఆక్స్‌ఫామ్, సెంటర్ ఫర్ పాలసీ రిసెర్చ్ మొదలైన సంస్థలు ఈ విధంగా తీవ్ర కష్టనష్టాలకు లోనయ్యాయి. అదే సమయంలో మోదీ సర్కార్‌కు అనుకూలంగా ఉన్న హిందూత్వ బృందాలు విదేశాల నుంచి నిధులు పొందేందుకు ఎటువంటి ఆటంకాలు లేకుండా పోయాయి! నిష్పాక్షికంగా చెప్పాలంటే 200414 సంవత్సరాల మధ్య కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ కూడా ఎఫ్‌సిఆర్ఎ చట్టాన్ని దుర్వినియోగపరిచింది. ఎన్‌జీఓలను, ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ, మానవ హక్కుల రంగంలో పనిచేస్తున్న సంస్థలను వేధింపులకు గురి చేసింది. అదే సమయంలో గ్రామీణ ఉపాధి హామీ మొదలైన సంక్షేమ విధానాలకు సంబంధించి పౌర సమాజ బృందాల నుంచి సలహాలు, సూచనలు తీసుకున్నది. మరి ఇప్పుడు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మెజారిటీ వాద హిందూత్వ ఎజెండాకు అనుకూలంగా వ్యవహరించని, ప్రధానమంత్రి వ్యక్తిపూజకు సహకరించని పౌర సమాజ బృందాలు, సంఘాలు వేటినీ ఏ మాత్రం విశ్వసించడం లేదు. పౌర సమాజం పట్ల మోదీ ప్రభుత్వ భీతికి కారణమేమిటి? తన పాలన తీరుతెన్నుల స్వతంత్ర, నిశిత పరిశీలనల పట్ల ఉన్న భయ సంకోచాలలో భాగమే ఆ భీతి అని చెప్పక తప్పదు. తత్కారణంగానే ప్రధానమంత్రి తాను అధికారంలోకి వచ్చింది మొదలు ఇంతవరకు ఒక్కసారి కూడా విలేఖర్ల సమావేశంలో పాల్గొనలేదు. ఇప్పటికీ సాపేక్షంగా స్వేచ్ఛాయుతంగా ఉన్న పత్రికారంగ సంస్థలపై ఆయన ప్రభుత్వం పలు విధాల దాడులు చేస్తోంది. గర్హనీయమైన ఉపా చట్టం కింద విద్యార్థి ఉద్యమాల క్రియాశీలురను, పాత్రికేయులను జైళ్లలో నిర్బంధిస్తోంది. బీజేపీ యేతర పార్టీల నేతృత్వంలో ఉన్న వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఇదే విధంగా వ్యవహరిస్తున్నాయన్న సత్యాన్ని కూడా ఒప్పుకుని తీరాలి. తమ పాలన తీరుతెన్నులపై స్వతంత్ర అంచనాలను సహించడం లేదు. అట్టడుగు స్థాయిలో ఉన్న ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న పౌర సమాజ సంఘాలను, ముఖ్యంగా తమ పార్టీ ఛత్రం కింద లేని వాటిని ఏ మాత్రం ప్రోత్సహించడం లేదు. బెంగాలలో సిపిఎం, టిఎమ్‌సి ప్రభుత్వాలు, తమిళనాడులో అన్నా డిఎంకె, డిఎంకె ప్రభుత్వాలు, ఆంధ్రలో వైఆర్ఎస్, తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వాలలో ఏ ఒక్కటీ అందుకు మినహాయింపు కాదు. స్వచ్ఛంద సంఘాలు బీజేపీ యేతర పార్టీల నేతృత్వంలో ఉన్న వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఇదే విధంగా వ్యవహరిస్తున్నాయన్న సత్యాన్ని కూడా ఒప్పుకుని తీరాలి. తమ పాలన తీరుతెన్నులపై స్వతంత్ర అంచనాలను సహించడం లేదు. అట్టడుగు స్థాయిలో ఉన్న ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న పౌర సమాజ సంఘాలను, ముఖ్యంగా తమ పార్టీ ఛత్రం కింద లేని వాటిని ఏ మాత్రం ప్రోత్సహించడం లేదు. బెంగాలలో సిపిఎం, టిఎమ్‌సి ప్రభుత్వాలు, తమిళనాడులో అన్నా డిఎంకె, డిఎంకె ప్రభుత్వాలు, ఆంధ్రలో వైఆర్ఎస్, తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వాలలో ఏ ఒక్కటీ అందుకు మినహాయింపు కాదు. స్వచ్ఛంద సంఘాలుసమాజానికి ప్రశస్త సేవలు అందిస్తున్న కారణంగానే అమెరికన్ ప్రజాస్వామ్యం బహుముఖంగా పురోగమిస్తున్నదని 1830లలో ఫ్రెంచ్ మేధావి అలెక్సి డి టాక్వెల్లి (180559) వాదించారు. ఆ కాలంలో స్వచ్ఛంద సేవా సంఘాల విషయంలో ఐరోపా బాగా వెనుకబడి ఉంది. అయితే 19వ శతాబ్ది ముగిసే నాటికి అక్కడ కూడా అవి పెద్ద సంఖ్యలో ఆవిర్భవించి యూరోపియన్ సమాజాల అభివృద్ధికి విశేషంగా తోడ్పడ్డాయి. విమర్శనాత్మక, నిర్మాణాత్మక అనే రెండు రకాల సంఘాలు వాటిలో ఉన్నాయి. వీటిలో మొదటివి పౌరుల జీవనావసరాలు తీర్చడంలోనూ, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు రక్షణ కల్పించడంలోనూ రాజ్య వ్యవస్థల వైఫల్యాలపై తమ దృష్టిని కేంద్రీకరించగా రెండోవి ఆ వైఫల్యాలను సరిదిద్దేందుకు తామే స్వయంగా పాఠశాలలు, ఆసుపత్రులు మొదలైనవి ఏర్పాటు చేసి సేవలు అందించేవి. ఒక దేశ పౌర సమాజ వికాసం ఆ దేశ రాజకీయ వ్యవస్థ ఆరోగ్యానికి సూచిక అన్న టాక్వెల్లి అభిప్రాయంతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. బహుశా, భారత్‌లో అత్యవసర పరిస్థితి ముగిసిన అనంతర దశాబ్దాలలో ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యం పరిఢవిల్లిందని చెప్పవచ్చు. అప్పట్లో విమర్శనాత్మక, నిర్మాణాత్మక స్వచ్ఛంద సేవా సంఘాలు రెండూ మన రాజకీయ వ్యవస్థ, సమాజాన్ని ప్రయోజనకరంగా ప్రభావితం చేసి సామాన్యుల శ్రేయస్సునకు తోడ్పడ్డాయి. స్వతంత్రంగా పనిచేస్తున్న పౌర సమాజ బృందాలు, సంస్థలకు వ్యతిరేకంగా భారత రాజ్యవ్యవస్థ 2014 నుంచీ తన అధికారాలను మరింత ఎక్కువగా ప్రయోగిస్తున్నది. ప్రధానమంత్రి వ్యక్తిపూజకు సహకరించని పౌర సమాజ బృందాలు, సంఘాలు వేటినీ ఏ మాత్రం విశ్వసించడం లేదు. పౌర సమాజం పట్ల మోదీ ప్రభుత్వ భీతికి కారణమేమిటి? తన పాలన తీరుతెన్నుల స్వతంత్ర, నిశిత పరిశీలనల పట్ల ఉన్న భయ సంకోచాలలో భాగమే ఆ భీతి అని చెప్పక తప్పదు. తత్కారణంగానే ప్రధానమంత్రి తాను అధికారంలోకి వచ్చింది మొదలు ఇంతవరకు ఒక్కసారి కూడా విలేఖర్ల సమావేశంలో పాల్గొనలేదు. ఇప్పటికీ సాపేక్షంగా స్వేచ్ఛాయుతంగా ఉన్న పత్రికారంగ సంస్థలపై ఆయన ప్రభుత్వం పలు విధాల దాడులు చేస్తోంది. గర్హనీయమైన ఉపా చట్టం కింద విద్యార్థి ఉద్యమాల క్రియాశీలురను, పాత్రికేయులను జైళ్లలో నిర్బంధిస్తోంది. బీజేపీ యేతర పార్టీల నేతృత్వంలో ఉన్న వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఇదే విధంగా వ్యవహరిస్తున్నాయన్న సత్యాన్ని కూడా ఒప్పుకుని తీరాలి. తమ పాలన తీరుతెన్నులపై స్వతంత్ర అంచనాలను సహించడం లేదు. అట్టడుగు స్థాయిలో ఉన్న ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న పౌర సమాజ సంఘాలను, ముఖ్యంగా తమ పార్టీ ఛత్రం కింద లేని వాటిని ఏ మాత్రం ప్రోత్సహించడం లేదు. బెంగాలలో సిపిఎం, టిఎమ్‌సి ప్రభుత్వాలు, తమిళనాడులో అన్నా డిఎంకె, డిఎంకె ప్రభుత్వాలు, ఆంధ్రలో వైఆర్ఎస్, తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వాలలో ఏ ఒక్కటీ అందుకు మినహాయింపు కాదు. స్వచ్ఛంద సంఘాలు సమాజానికి ప్రశస్త సేవలు అందిస్తున్న కారణంగానే అమెరికన్ ప్రజాస్వామ్యం బహుముఖంగా పురోగమిస్తున్నదని 1830లలో ఫ్రెంచ్ మేధావి అలెక్సి డి టాక్వెల్లి (180559) వాదించారు. ఆ కాలంలో స్వచ్ఛంద సేవా సంఘాల విషయంలో ఐరోపా బాగా వెనుకబడి ఉంది. అయితే 19వ శతాబ్ది ముగిసే నాటికి అక్కడ కూడా అవి పెద్ద సంఖ్యలో ఆవిర్భవించి యూరోపియన్ సమాజాల అభివృద్ధికి విశేషంగా తోడ్పడ్డాయి. విమర్శనాత్మక, నిర్మాణాత్మక అనే రెండు రకాల సంఘాలు వాటిలో ఉన్నాయి. వీటిలో మొదటివి పౌరుల జీవనావసరాలు తీర్చడంలోనూ, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు రక్షణ కల్పించడంలోనూ రాజ్య వ్యవస్థల వైఫల్యాలపై తమ దృష్టిని కేంద్రీకరించగా రెండోవి ఆ వైఫల్యాలను సరిదిద్దేందుకు తామే స్వయంగా పాఠశాలలు, ఆసుపత్రులు మొదలైనవి ఏర్పాటు చేసి సేవలు అందించేవి. ఒక దేశ పౌర సమాజ వికాసం ఆ దేశ రాజకీయ వ్యవస్థ ఆరోగ్యానికి సూచిక అన్న టాక్వెల్లి అభిప్రాయంతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. బహుశా, భారత్‌లో అత్యవసర పరిస్థితి ముగిసిన అనంతర దశాబ్దాలలో ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యం పరిఢవిల్లిందని చెప్పవచ్చు. అప్పట్లో విమర్శనాత్మక, నిర్మాణాత్మక స్వచ్ఛంద సేవా సంఘాలు రెండూ మన రాజకీయ వ్యవస్థ, సమాజాన్ని ప్రయోజనకరంగా ప్రభావితం చేసి సామాన్యుల శ్రేయస్సునకు తోడ్పడ్డాయి. స్వతంత్రంగా పనిచేస్తున్న పౌర సమాజ బృందాలు, సంస్థలకు వ్యతిరేకంగా భారత రాజ్యవ్యవస్థ 2014 నుంచీ తన అధికారాలను మరింత ఎక్కువగా ప్రయోగిస్తున్నది. గతంలో అధికారంలో ఉన్న ఏ రాజకీయ పార్టీ కూడా పౌర సమాజ సంస్థలు సంపూర్ణ స్వాతంత్ర్యంతో వ్యవహరించడాన్ని ఇష్టపడని మాట నిజమే అయినప్పటికీ నరేంద్ర మోదీ నేతృత్వంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం వాటిని ఉపేక్షించడం, శంకించడం మాత్రమే కాకుండా క్రియాశీలంగా వ్యతిరేకిస్తున్నాయి. ఇటీవల బెంగళూరులో సివిల్ సొసైటీ ఫోరం నిర్వహించిన సమావేశానికి బీజేపీ తన ప్రతినిధిని పంపకపోవడమనేది ఉద్దేశపూర్వక నిర్ణయమనడంలో సందేహం లేదు. తన భావజాల వ్యాప్తికి, తన పాలన నిరంతరాయంగా కొనసాగేందుకు స్వతంత్ర పత్రికారంగం, క్రియాశీల పౌరసమాజం తీవ్ర అవరోధాలుగా ఉన్నాయని బీజేపీ గట్టిగా భావిస్తోంది.

# ప్రతీ ఒక్కరు ఆధ్యాత్మిక వాతావరణంలో గడపాలి

మంచిర్యాల కలెక్టరేట్, ఏప్రిల్ 26




ప్రతీ ఒక్కరు ఆధ్యాత్మిక వాతావరణంలో గడపాలని కలె క్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని విశ్వనాధ ఆలయంలో ఏర్పాటు చేసిన శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాలకు సతీసమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.వాసవీ మాతకు పూజలు చేస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్ దంపతులు –కలెక్టర్ కుమార్ దీపక్ ప్రతీ ఒక్కరు ఆధ్యాత్మిక వాతావరణంలో గడపాలని కలె క్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని విశ్వనాధ ఆలయంలో ఏర్పాటు చేసిన శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాలకు సతీసమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆధ్యాత్మికతతో మనశ్శాంతి, ఆరోగ్యం చేకూరుతుతుందన్నారు. ఉదయం కుంకుమపూజ, సాయంత్రం ఊరేగింపు, పవళింపు సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. కలెక్టర్ దంపతులకు దేవాదాయ శాఖ అధికారి, ఆల య అర్చకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అలాగే సమీకృత కలెక్టరేట్ కార్యా లయంలో ఏర్పాటు చేసిన శ్రీ వాసవి మాత జయంతి వేడుకల్లో అధికారులు వాసవీ మాత జయంతి వే డు కలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి రాజేశ్వర్, జిల్లా అధికారులు దు ర్గా ప్రసాద్, హన్మంతరెడ్డి, సునీల్, ఆర్యవైశ్య ప్రముఖులు రాజేశం, హరీస్, శ్రీనివాస్, శ్రీనివాస్, సత్యనారాయణ, రాజేశం, వంశీకృష్ణ, వాసవీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. జన్నారం: మండలంలో ఆర్యవైశ్యుల కులదైవం వాసవిమాత జయంతి వేడుకలను ఆర్యవైశ్యులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో అభయాంజనేయ సహిత మహాలక్ష్మిదేవాలయంలో ప్రత్యేక పూజ లు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. పొన్కల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్‌లతో పాటు మండల ఆర్య వైశ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు గోపాల క్రిష్ణ, వామన్, రమేశ్‌వీ, జయరామకృష్ణ, సత్తయ్య, నారాయణ పాల్గొన్నారు.

# వివిధ వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి







ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 26

ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని పలుచోట్ల నిర్వహించిన కార్యకర్తల వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఏనుగుబాల గ్రామంలో రామలింగారెడ్డి, పెద్దిరెడ్డి కుమారుడి వివాహం (బాబు ఫంక్షన్ హాల్), ముగతి గ్రామం శ్రీ ఈశ్వర స్వామి దేవాలయంలో స్వర్గీయ నాగేష్ కుమారుడి వివాహం, కోటేకల్ గ్రామంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ చిన్నాన్న కుమారుడి వివాహం, బోడబండ గ్రామంలో సురేష్ చౌదరి అక్క కుమారుడి వివాహం, బనవాసి ఫారం గ్రామంలో టిడిపి కార్యకర్త హనుమన్న కుమారుడి వివాహం, కందనాతి గ్రామంలో ఎన్. సత్తన్న కుమారుడి వివాహం, కడివెళ్ల గ్రామంలో బోయ వెంకటేష్ కుమారుడి వివాహం, బైలుప్పల గ్రామంలో సత్తెన్న కుమారుడి వివాహం, కలుగొట్ల గ్రామంలో స్వర్గీయ పెద్ద ఉరుకుంద గౌడ్ కుమారుడి వివాహం, పెసలదిన్నె గ్రామంలో కురువ ఎంకప్ప కుమారుడి వివాహం, దైవందిన్నె గ్రామంలో కార్యకర్త వివాహం వంటి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎమ్మిగనూరు పట్టణంలోని శక్తి గ్రాండ్‌లో పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి కుమారుడు మరియు పీఏసీఎస్ అధ్యక్షులు కడిమెట్ల వీరుపాక్షి రెడ్డి కుమార్తె నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్, టీడీపీ మండల మరియు పట్టణ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు మరియు గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనగణన 2027కు శ్రీకారంకు కీలక అడుగు

- స్వీయ గణనలో సీఎం రేవంత్ రెడ్డి
- ఆన్‌లైన్ స్వీయ నమోదు ప్రారంభం
- ప్రజల భాగస్వామ్యంతో ఖచ్చితమైన జనాభా లెక్కలు లక్ష్యం
- డిజిటల్ తెలంగాణ దిశగా మరో కీలక అడుగు

**హైదరాబాద్, ఏప్రిల్ 26**



దేశవ్యాప్తంగా చేపట్టనున్న జనగణన2027లో భాగంగా తెలంగాణలో స్వీయ గణన ప్రక్రియను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా సెల్ఫ్ ఎన్యుమరేషన్‌లో పాల్గొని తమ కుటుంబ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి నాంది పలికారు. దీంతో రాష్ట్రంలో ఈ ప్రక్రియకు విస్తృత స్థాయిలో ప్రచారం లభించింది. అధికారిక వెబ్ పోర్టల్ ద్వారా ముఖ్యమంత్రి స్వీయ నమోదు పూర్తి చేసి ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబం తమ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడం ద్వారా సరైన జనాభా లెక్కలు సాధ్యమవుతాయని తెలిపారు. జనగణన విజయవంతం కావడానికి ప్రజల సక్రియ భాగస్వామ్యం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. జనగణనలో భాగంగా తొలిసారిగా ప్రవేశపెట్టిన స్వీయ గణన విధానం ప్రజలకు సులభతరం చేయబడిందని అధికారులు వివరించారు. మొబైల్ నంబర్, ఓటీపీ ధృవీకరణ ఆధారంగా ప్రజలు సురక్షితంగా తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని తెలిపారు. కుటుంబ సభ్యుల వివరాలు, నివాస సమాచారం, సౌకర్యాలు వంటి అంశాలను సమగ్రంగా నమోదు చేసే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా సెన్సస్ అధికారులు స్వీయ గణన ప్రక్రియపై ముఖ్యమంత్రికి సమగ్ర వివరణ అందించారు. డిజిటల్ మ్యాపింగ్ ద్వారా నివాస స్థలాన్ని ఖచ్చితంగా గుర్తించడం ముఖ్యమని సూచించారు. నమోదు అనంతరం ప్రత్యేక ఎస్ఈ ఐడీ జారీ అవుతుందని, తద్వారా డేటా ధృవీకరణ సులభమవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్ భారతి హోళికేరి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, జాయింట్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ ప్రియాంక, సమాచార శాఖ కమిషనర్ సీహెచ్ ప్రియాంక తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కార్యక్రమం అధికారికంగా ప్రారంభమైన సందర్భంగా అధికారులు ప్రజలకు అవసరమైన మార్గదర్శకాలు అందించారు. ప్రతి కుటుంబం తాము నివసిస్తున్న ప్రదేశంలోనే వివరాలను నమోదు చేయాలని, లొకేషన్ మ్యాపింగ్ ఖచ్చితంగా చేయాలని అధికారులు సూచించారు. ఒక మొబైల్ నంబర్‌తో ఒకే కుటుంబం నమోదు చేయాలని, తుది సమర్పణకు ముందు వివరాలను జాగ్రత్తగా పరిశీలించాలని చెప్పారు. స్వీయ గణన చేసినప్పటికీ ఎన్యూమరేటర్ గృహ సందర్శన కొనసాగుతుందని అధికారులు స్పష్టం చేశారు. ఎస్ఈ ఐడీ ఆధారంగా వివరాలు ధృవీకరించి అవసరమైతే సవరణలు చేస్తారని తెలిపారు. ఈ విధానం ద్వారా ఖచ్చితమైన జనాభా డేటా సేకరణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. డిజిటల్ విధానాలను వినియోగిస్తూ పారదర్శక పరిపాలనను బలోపేతం చేసే దిశగా జనగణన2027 ఒక కీలక మైలురాయిగా నిలవనుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికార యంత్రాంగం కోరింది.

# ఆరోగ్యకర జీవనశైలిపై చైతన్య సందేశం

- ఓరల్ క్యాన్సర్ అవేర్‌నెస్ రన్‌లో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు
- సత్వ నాలెడ్జ్ పార్క్‌లో ఉత్సాహభరిత కార్యక్రమం
- నిర్వాహకులకు అభినందనలు తెలిపిన రామచందర్ రావు

**హైదరాబాద్, ఏప్రిల్ 26**



నగరంలోని సత్వ నాలెడ్జ్ పార్క్‌లో నిర్వహించిన ‘ఓరల్ క్యాన్సర్ అవేర్‌నెస్ రన్’ కార్యక్రమంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజల ఉత్సాహం ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరుసగా రెండవ సంవత్సరం ఈ కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనడం సమాజంలో ఆరోగ్యంపై అవగాహన పెరుగుతున్న సంకేతమని తెలిపారు. నోటి క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా ప్రాణాలను రక్షించవచ్చని రామచందర్ రావు పేర్కొన్నారు. సకాలంలో చికిత్స అందించడం అత్యంత ముఖ్యమని అన్నారు. ఆరోగ్యకర జీవనశైలిని అలవరచుకోవడం ద్వారా అనేక వ్యాధులను దూరంగా ఉంచుకోవచ్చని ఆయన సూచించారు. ప్రజల్లో అవగాహన పెంచే ఇలాంటి కార్యక్రమాలు మరింత అవసరమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన గ్లోబల్ ఓరల్ క్యాన్సర్ ట్రస్ట్ నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలిపారు. సమాజం మొత్తాన్ని ఒక లక్ష్యంతో ఏకతాటిపైకి తీసుకురావడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో యువత, ప్రజలు పాల్గొని ఆరోగ్యంపై చైతన్య సందేశాన్ని విస్తరించారు. సమాజంలో ఆరోగ్య సంరక్షణకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు.

# సోమాజి గూడలో ‘మన్ కీ బాత్’ వీక్షణ

- బీజేపీ నేతల సందడి
- ప్రధాని కార్యక్రమానికి కార్యకర్తల ఉత్సాహం
- కేంద్ర మంత్రులు, రాష్ట్ర నేతల సమక్షంలో వీక్షణ
- యువత, పర్యావరణం, సాంకేతికతపై ప్రధాని సందేశం

**హైదరాబాద్, ఏప్రిల్ 26**



నగరంలోని సోమాజిగూడ జయా గార్డెన్స్‌లో ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహించిన 133వ ‘మన్ కీ బాత్’ కార్యక్రమాన్ని బీజేపీ నేతలు, కార్యకర్తలు కలిసి వీక్షించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు కూడా హాజరై కార్యక్రమాన్ని వీక్షించారు. ప్రధాని ప్రసంగంలో స్వచ్ఛ ఇంధనం, నూతన ఆవిష్కరణలలో దేశం సాధిస్తున్న ప్రగతిని ప్రత్యేకంగా ప్రస్తావించారు. యువత సాధిస్తున్న విజయాలను కొనియాడుతూ భవిష్యత్తు భారత్ నిర్మాణంలో వారి పాత్ర కీలకమని తెలిపారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం పెంచుకోవాలని ప్రధాని సూచించారు. డిజిటల్ సాధికారత ద్వారా దేశం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నేతలు మాట్లాడుతూ ప్రధాని సందేశాలు దేశ అభివృద్ధికి మార్గదర్శకమని అభిప్రాయపడ్డారు. కార్యకర్తలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని ఆసక్తిగా వీక్షించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు పరస్పరం అభిప్రాయాలు పంచుకుని పార్టీ బలోపేతంపై చర్చలు జరిపినట్లు సమాచారం. కార్యక్రమం ఉత్సాహంగా ముగిసింది.

# లారీని ఢీకొట్టిన ప్రైవేట్ ట్రావెల్ బస్సు



ఏపీ నుంచి హైదరాబాద్ కు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఆదివారం తెల్లవారుజామున ప్ర మాదవశాత్తు ముందు వెళ్తున్న లారీని ఢీకొట్టి ప్రమాదానికి గురైంది. – తెల్లవారుజామున జాతీయ రహదారిపై ప్రమాదం ఏపీ నుంచి హైదరాబాద్ కు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఆదివారం తెల్లవారుజామున ప్ర మాదవశాత్తు ముందు వెళ్తున్న లారీని ఢీకొట్టి ప్రమాదానికి గురైం ది. ఇటిక్యాల ఎస్ఐ రవినాయక్ క థనం ప్రకారం... ఏపీలోని పీలేరు నుంచి శనివారం రాత్రి 8గంటల కు 36 మంది ప్రయాణికులతో హైదరాబాద్‌కు బయలుదేరింది. ఇటిక్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని మునుగాల గ్రామ శివారులో ఆదివారం తెల్లవారుజామున ముందుగా వెళ్తున్న లారీని డ్రైవర్ అజాగ్రత్త, అతివేగంతో ఢీకొట్టాడు.దీంతో బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికురాలు అంజలికి కుడి కణతపై, శిరీషకు ఎడమకాలి ఎముక విరిగింది. వీరిని చికిత్స నిమిత్తం కర్నూలు ఆసుపత్రికి తరలించారు.మిగతా ప్రయాణికులకు స్వల్పగాయాలు కాగా, ప్రథమ చికిత్సను హైవే అంబులెన్స్ సిబ్బంది అందించి వేరే బస్సులో గమ్యాలు చేరేందుకు పంపినట్లు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ప్రయాణికులంతా నిద్రావస్థ సమయంలో ప్రమాదం జరగడంతో ఘోర ప్రమాదం నుంచి బయటపడినట్లు ప్రయాణికులంతా ఊపిరి పీల్చుకున్నారు. వనపర్తి మండ ల పరిధిలోని కడుకుంట్ల గ్రామం లో ఆదివారం ఆర్టీసీ బస్సు అదు పు తప్పి గుంతలోకి దూసుకుపో వడంతో పెను ప్రమాదం తప్పిం ది. ప్రతీ రోజూ ఐదారు సార్లు ఆ ర్టీసీ బస్సు వనపర్తి నుంచి పెద్ద గూడెం మీదుగా కడుకుంట్ల వెళ్లి తిరిగి వనపర్తి వస్తూ ఉంటుంది.

## ఆర్యవైశ్యులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం : పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

**సూర్యాపేట కలెక్టరేట్ ఏప్రిల్ 26**



ప్రభుత్వ ఆదేశాలతో అధికారికంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు. వాసవి మాతా చేసిన ప్రాణత్యాగాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తెలిపారు. జిల్లా యువజన , క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి వేడుకలను జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పర్యాటక అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా చేయని కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మవారి త్యాగాన్ని గుర్తించి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్యవైశ్యలకు పెద్ద పీట వేస్తున్న ప్రభుత్వం అని ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ఆర్యవైశ్యలకు సముచిత స్థానం కల్పించేందుకు సూర్యాపేట మున్సిపాలిటీ చైర్మన్ గా మోరిశెట్టి నివేదితను నిలబెట్టిందని తెలిపారు. అనుకోకుండా నిర్ణయించిన ఈ కార్యక్రమాన్ని వచ్చే సంవత్సరం పెద్ద ఎత్తున నిర్వహించుకునేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. వాసవి మాతా స్ఫూర్తితో అహింస మార్గంలో ధర్మబద్ధంగా ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి సూచించారు..ఉన్నత స్థానంలో నిలిపేందుకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలి దేశాన్ని, రాష్ట్రాన్ని ఉన్నత స్థానంలో నిలిపేందుకు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు కలిసి కట్టుగా ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ఆర్యవైశ్య సంఘం తరుపున శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలను నిర్వహిస్తుందని, ప్రభుత్వ ఆదేశాలతో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించినట్లు తెలిపారు. సమాజంలో మంచి దిశ, అహింస, ధర్మం వంటి మార్గలను చూపిస్తూ సమాజంలో హక్కులు చూపించే మార్గాన్ని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు చూపించారని, ఆ మార్గాన్ని నమ్మి ఆర్యవైశ్యులు ముందుకు సాగుతున్నరని స్పష్టం చేశారు. వచ్చే తరానికి ఆర్యవైశ్యుల విధానాలను తెలియజేయాల్సిన బాధ్యత అందరి పై ఉందన్నారు. ఆర్యవైశ్యలు క్రమశిక్షణ బద్దంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని, సమాజంలో చైతన్యం, సమానత్వం, హక్కులు, విద్య, వైద్యం అందే విధంగా పాలు పంచుకోవడం అభినందనీయమని అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మీది మాట్లాడుతూ వాసవి అమ్మవారి ముద్దు బిడ్డగా పుట్టడం నా అదృష్టం అని, అమ్మవారు చూపించిన అహింస, ధర్మం, శాంతి మార్గాలలో నడవాలని అమ్మవారి ఆశీస్సులతో సూర్యాపేట జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,ఎఎంసి వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, డీఎంహెచ్వో పెండెం వెంకటరమణ, సంక్షేమ అధికారి కే నరసింహారావు, యువజన సంక్షేమ అధికారి వెంకట్ రెడ్డి, ఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర రావు, కోశాధికారి లక్ష్మీకాంత్, పట్టణ అధ్యక్షుడు మంచాల రంగయ్య, కార్యదర్శి కలకోట లక్ష్మయ్య, బండారు రాజా, తోట శ్యాం ప్రసాద్, బచ్చు పురుషోత్తం, తల్లాడ చందన్, గోపారపు రాజు, శ్రీరంగం రాము, కలకోట అనిత, లకుమారపు పద్మ, తెడ్ల పల్లవి ఆర్యవైశ్య సభ్యులు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ స్క్రీన్ టైమ్ పెరుగుదల

- రోజుకు గంటలు కాదు జీవితమే స్క్రీన్‌లో బంధం
- కంటి నుంచి మెదడు వరకు ఆరోగ్యంపై గంభీర ప్రభావం
- చిన్నారుల భవిష్యత్తుపై డిజిటల్ అలవాట్ల దెబ్బ

**హైదరాబాద్, ఏప్రిల్ 26**



ఆధునిక జీవితంలో డిజిటల్ పరికరాలు అనివార్యంగా మారాయి. స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్, టాబ్లెట్ లేకుండా రోజు గడవడం కష్టంగా మారింది. అయితే ఈ సౌకర్యం మితిమీరిన వినియోగంగా మారి ఇప్పుడు ఆరోగ్యానికి పెద్ద ప్రమాదంగా రూపాంతరం చెందుతోంది. ఉదయం లేవగానే మొబైల్ చూస్తూ ప్రారంభమయ్యే రోజు, రాత్రి నిద్రపోయే వరకు స్క్రీన్‌తోనే ముగుస్తోంది. ఈ అలవాటు మన జీవనశైలిని పూర్తిగా మార్చేస్తోంది. అధిక స్క్రీన్ టైమ్ వల్ల మొదటగా ప్రభావం పడేది కళ్లపైనే. గంటల తరబడి స్క్రీన్ చూడటం వల్ల కంటి నొప్పి, పొడిబారడం, మసక దృష్టి వంటి సమస్యలు పెరుగుతున్నాయి. దీర్ఘకాలంలో కంటి చూపు తగ్గే ప్రమాదం కూడా ఉంది. ముఖ్యంగా రాత్రి సమయంలో మొబైల్ వినియోగం ఎక్కువైతే నిద్ర హార్మోన్‌పై ప్రభావం పడుతూ నిద్రలేమి సమస్య తీవ్రంగా మారుతోంది. సరైన నిద్ర లేకపోవడం వల్ల శరీరం అలసటతో బాధపడుతుంది. మానసిక ఆరోగ్యంపై స్క్రీన్ టైమ్ ప్రభావం మరింత గంభీరంగా మారుతోంది. సోషల్ మీడియా ద్వారా నిరంతరం ఇతరుల జీవితాలతో పోల్చుకోవడం, లైక్స్, కామెంట్స్ కోసం ఆత్రుత పెరగడం యువతలో ఒత్తిడి, ఆందోళనకు దారి తీస్తోంది. ఒంటరితనం పెరుగుతోంది. ఇది డిప్రెషన్ వంటి సమస్యలకు కారణమవుతోంది. పిల్లల విషయంలో పరిస్థితి ఇంకా ఆందోళనకరం. బయట ఆడుకోవాల్సిన వయసులో వారు గేమ్స్, వీడియోలతో కాలక్షేపం చేస్తున్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com